Postel No. MBN/08/2016-2018



పురాతనమైన సమస్తరోగాలకు
ఆయుర్వేద చికిత్స
మూల వ్యాధి, తెల్లమచ్చలు,చర్మవ్యాధులతోపాటు అన్ని రకాల నొప్పులకు సమూలకంగా వైద్యంచేయబడును.
శ్రీ దత్తత్రిలింగేశ్వరామాలయము
నారాయణపేట రోడు,ఊట్కూర్‌మండలం
మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895


# వార్తాతరంగాలు


జాతీయ తెలుగు దిన పత్రిక

website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar సంపుటి :24 సంచిక :114 సంపాదకులు: కోటకొండ ఎల్ల విజయరాజు బుధవారం 13 ఆగస్టు 2025 పేజీలు :12 వెల రూ5 /-


## ఉప ముఖ్యమంత్రి భట్టితో
# యూకే బృందం భేటీ

హైదరాబాద్:రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ, పరిశ్రమలు, కామర్స్ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ తో యూకే ప్రతినిధి బృందం సమావేశమయింది.



తెలంగాణలో రూ. 2500 కోట్ల పెట్టుబడులతో మాల్స్, ఆసుపత్రులు, హొటల్స్ ఏర్పాటుపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో చర్చించింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క భేటి అయిన వారిలో జైల్స్ మెంబ్రే, మార్క్ అప్టన్, కోనాల్ ఫెరెట్, నాగెన్ సనత్కుమార్, సాయి రత్నాకర్ పెంటపాటి, ఫణి గూడివాడ, అభి కొమ్మాని తదితరులు ఉన్నారు..

## పార్లమెంట్ ఆవరణలో
# ఎంపీల నిరసన

న్యూఢిల్లీ:బిహార్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను ఎస్ఐఆర్, వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్, ఆర్జేడీ మంగళవారం కూడా నిరసనను కొనసాగించాయి. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీతో సహా పలువురు ప్రతిపక్ష నేతలు మింతా దేవి, అనే బిహార్ ఓటరు ఫొటోతో ఉన్న టీ షర్టులు ధరించి పార్లమెంటు వెలుపల నిరసన చేపట్టారు. మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, ఇతర ప్రతిపక్ష ఎంపీలు ఈ నిరసనలో పాల్గొన్నారు.




## రిజర్వేషన్లపై
# తర్జనభర్జనలు...

### కిం కర్తవ్యం...

హైదరాబాద్, ఆగస్టు 12:బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం మల్లగుల్లా లు పడుతున్నది. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిన బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది. మరోవైపు ప్రత్యేకంగా తీసుకొచ్చిన ఆర్డినెన్స్ గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉంది. ఇది లాఉండగా రాజ్యాంగ సవరణ చేయాల్సిన కేంద్ర ప్రభుత్వంలోని బీజేపీ బిల్లుపై కొర్రీలు పెడుతుంటే, రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీలు, ప్రభుత్వం కావాలనే జాప్యం చేస్తున్నదని ఆరోపణలు గుప్పిస్తు న్నాయి. దీనికితోడు తమకు చట్టబద్ధమైన రిజర్వేషన్లే కావాలని బీసీలు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర ప్రభుత్వం సందిగ్ధంలో పడింది. అయితే ప్రస్తుతం ప్రభుత్వం ముందు మూడు మార్గా లు ఉన్నాయి. ఒకటి రిజర్వేషన్‌ను అమలు చేస్తూ ప్రత్యేక జీవోను విడుదల చేయడం. రెండోది స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేయడం. మూడోది పార్టీ పరంగా బీసీలకు 42 శాతం సీట్లు కేటాయించడం. ఈ విషయాన్ని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ వెల్లడించారు. దీనికి తోడు సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ నెల 16, 17వ తేదీల్లో పీసీసీ, పీఏసీ సమావేశాలు జరిగే అవకాశం ఉన్నందున బీసీ రిజర్వేషన్ల అంశంపై సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. ప్రస్తుతం



రాష్ట్ర ప్రభుత్వం ముందు మూడు మార్గాలున్నప్పటికీ బీసీ రిజర్వేషన్ అంశాన్ని కొలిక్కి తీసుకొచ్చే మార్గంపై తర్జన భర్జన పడుతున్నట్టు తెలుస్తోంది. బీసీ రిజర్వేషన్ల అంశాన్ని పరిష్కరించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభు త్వం ఇప్పటికే అసెంబ్లీలో బిల్లు పెట్టింది. ప్రత్యేకంగా ఆర్డినెన్స్ రూపొందించింది. అయితే చివరగా రిజర్వేషన్లను అమలు చేస్తూ జీవో విడుదల చేయడమే మిగిలి ఉంది. ఈ క్రమంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తూ జీవో విడుదల చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తుంది. అయితే గత పదేళ్లలో దా దాపు 8 రాష్ట్రాల్లో వివిధ రంగాల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపునకు సంబంధించి నిర్ణయా లు జరిగాయి. కానీ వాటిని కోర్టులు కొట్టివేయడమో లేక స్టే ఇవ్వడమో జరిగింది. అయి తే బీసీ రిజర్వేషన్ అంశాన్ని షెడ్యూల్ 9లో చేర్చితేనే కోర్టుల్లో వేసే సవాళ్లను వంద శాతం ఎదుర్కొని బీసీల రిజర్వేషన్ అంశం నిలుస్తుందని బీసీ మేధావులు చెబుతున్నారు. దీనికి తోడు షెడ్యూల్ 9లో చేర్చినా కోర్టులో సమీక్ష చేయవచ్చనే వాదన కూడా వినపడుతున్నది. రిజర్వేషన్‌కు సంబంధించిన అంశాలు రాజ్యాంగ స్వరూపానికి వ్యతి రేకంగా ఉంటేనే కొట్టేస్తామని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. ఈ క్రమంలో బీసీ రిజర్వేషన్ల అంశంపై న్యాయపరమైన సమీక్షకు ఆస్కా రం లేకుండా, షెడ్యూల్ 9లో పెడితేనే రిజర్వేషన్లకు రక్షణ ఉంటుందని పలువురు వాదిస్తున్నారు. సెప్టెంబర్ 30వ తేదీలోపు రిజర్వేషన్ అంశం తేల్చాలని, లేని పక్షంలో పాత రిజర్వేషన్ల ప్రకారమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వ హించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ప్రస్తుతం పరిస్థితుల్లో హైకోర్టు నిర్దేశించిన గడువులోగా రిజర్వేషన్ల అంశం కొలిక్కి వచ్చేలా కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో ఎన్నికలను వాయిదా వేయడం ఒక మార్గంగా రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది. అయితే ఎన్నికలను వాయిదా వేస్తే గ్రామా ల్లో పరిపాలన మరింత కష్టంగా మారనున్నది. ఇప్పటికే సర్పంచుల పదవీకాలం ము గిసి ఏడాదిన్నర అవుతుంది. గ్రామ పంచాయతీల్లో పాలక మండలి లేక నిధులు మం జూరు జాప్యం జరుగుతుంది. ఈ క్రమంలో గ్రామాల్లో పాలన సజావుగా సాగడం లేదు. ఈ కారణంగా గ్రామాల అభివృద్ధి కుంటుపడుతున్నది. దీంతో వెంటనే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించి గ్రామాలకు నిధులు మంజూరు చేయాలని పెద్దఎత్తున డిమాం డ్లు వెల్లువెత్తుతున్నాయి.

## తెలంగాణ రహదారి
# అభివృద్ధికి నూతన శకం

**- మంత్రి సీతక్క**

**హామ్ ప్రాజెక్టును ఆవిష్కరించిన మంత్రులు**

హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ నాక్ ఆడిటోరియంలో హామ్ ప్రాజెక్టు రహదారులపై కీలక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, డా. ధనసరి అనసూయ సీతక్క హాజరయ్యారు. రోడ్లు-భవనాల కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రామిరెడ్డి, చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, రోడ్లు-భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయ, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి %చీ%. శ్రీధర్, ఈఎన్సీలు, సీఈలు, ఇంజనీర్లు, బ్యాంకర్లు, కాంట్రాక్టర్లు, వర్క్ ఏజెన్సీలు పాల్గొన్నారు. మంత్రులు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించి హామ్ ప్రాజెక్టు విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించారు. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖ ల్లో ఒక్కో శాఖలో 17 ప్యాకేజీల చొప్పున మొదటి విడతలో 13730 కిలోమీటర్ల మేర రహదారులను నిర్మించనున్నారు. ఈ ప్యాకేజీ కు సంబంధించిన సమగ్ర వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. హామ్ విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, తెలంగాణలో రహదారి




అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు హామ్ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించామని తెలిపారు. రోడ్లు-భవనాల శాఖ, పంచాయతీరాజ్ శాఖ సంయుక్తంగా ఈ విధానాన్ని ముందుకు తీసుకెళ్తుందని పేర్కొన్నారు. రహదారులు బాగుంటేనే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని, పరిశ్రమలు, పెట్టుబడులు ఆకర్షితమవుతాయని, అభివృద్ధి ఫలాలు ప్రజలకు సులభంగా చేరుతాయని ఆమె స్పష్టం చేశారు. మారుమూల ప్రాంతాల ప్రజలకు ఆధునిక రహదారి సౌకర్యాలు కల్పించడమే ప్రజా ప్రభుత్వ సంకల్పమని తెలిపారు.

# బండి సంజయ్ కు కేటీఆర్ లీగల్ నోటీసులు

హైదరాబాద్, ఆగస్టు 12:ఫోన్ ట్యాపింగ్ అంశంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు బీఆర్ఎస్ వర్కింగ్ కేటీఆర్ లీగల్ నోటీసులు పంపించారు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ జరిగిందని బండి సంజయ్ ఆరోపించారు. అప్పటి మంత్రి కేటీఆర్ ప్రోద్బలంతో పోలీసులు తన ఫోన్, తన భార్య ఫోన్ ట్యాపింగ్ చేశారని.. కుటుంబ వ్యక్తిగత ఫోన్ సంభాషణలు విన్నారని బండి సంజయ్ తీవ్ర ఆరోపణలు చేశారు. తన కుటుంబసభ్యులతో పాటు బంధువులు, ఇంట్లో పనిచేసే సిబ్బంది ఫోన్లు ట్యాపింగ్ చేసి వివరాలు తెలుసుకుని ఎన్నికల్లో లబ్ధి పొందాలని బీఆర్ఎస్ నేతలు చూశారని బండి సంజయ్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ అధికారులు దర్యాప్తు చేస్తున్న ఫోన్ ట్యాపింగ్ అంశంలో అడ్డగోలుగా ఆరోపణలు చేశారని పేర్కొంటూ బండి సంజయ్ సంజయ్‌కు కేటీఆర్ నోటీసులు ఇచ్చారు. ఎలాంటి ఆధారాలు లేకుండా అవాస్తవాలు ప్రచారం చేశారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 48 గంటల్లో క్షమాపణ చెప్పకపోతే న్యాయపరమైన చర్యలు తీసుకుంటానన్న కేటీఆర్ తాజాగా బండి సంజయ్‌కు లీగల్ నోటీసులు పంపించారు. ప్రస్తుత తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, తన ఫోన్ తో పాటు కుటుంబసభ్యులైన హరీష్ రావు, కల్వకుంట్ల కవితల ఫోన్లు కూడా ట్యాప్ చశారని పేర్కొన్నారు. మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్ ఆదేశాలతో %వా×దీ% మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఫోన్లు ట్యాపింగ్ చేపించారని బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. ఫోన్



ట్యాపింగ్ చేయలేదని కేటీఆర్ ప్రజలకు నిరూపించుకోవాలంటే ఆలయానికి వచ్చి ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. తాను గతంలోనే ఆలయానికి వెళ్లి తడి బట్టలతో ప్రమాణం చేశానని, ఎప్పుడు కావాలన్నా వచ్చి ప్రమాణం చేస్తాని బండి సంజయ్ అన్నారు. ఈ వ్యాఖ్యలు సీరియస్ గా తీసుకున్న కేటీఆర్.. అసత్యాలు ప్రచారం చేసినందుకు 48 గంటల్లో క్షమాపణ చెప్పాలని గడువిచ్చారు. కానీ నిర్ణీత సమయంలోగా బండి సంజయ్ చేసిన ఆరోపణలు వెనక్కి తీసుకోకపోవడం, తనకు క్షమాపణ చెప్పని కారణంగా కేంద్ర మంత్రికి లీగల్ నోటీసులు ఇచ్చారు. కరీంనగర్‌లో ఇటీవల మీడియాతో మాట్లాడిన బండి సంజయ్... నేను ఏం తప్పు చేశాను. మీ చెల్లెలు కవిత కూడా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని చెప్పారు. ఆమెకు మీరు లీగల్ నోటీసులిస్తారా?. కేసీఆర్ చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశారని మాజీ పోలీస్ అధికారి రాధాకిషన్ రావు తన వాంగ్మూలంలో చెప్పడం నిజం కాదా. ఆయనకు కూడా కేటీఆర్ నోటీసులిస్తావా? అసలైన దోషులకు నోటీసులు ఇవ్వాలనుకుంటే తండ్రీకొడుకులు కేసీఆర్, ఆయన కొడుకు జీవితాంతం జైల్లోనే ఉంటారు. వాళ్లు మాట్లాడని బూతుల్లేవు. వాళ్లు చేయని తప్పులు లేవు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేయని అవినీతి లేదు. ఒక రాజకీయ నేతగా నిజాలు మాట్లాడిన తనకు నోటీసులిస్తే.. ఏం చేయాలో, వాటిని ఎదుర్కోవాలో తనకు తెలుసనని బండి సంజయ్ అన్నారు.

# మగ బిడ్డకు నాలుగున్నర లక్షలు,ఆడ బిడ్డకు 3 లక్షల ధర

### సృష్టి కేసు సిట్ కు బదిలీ

**సికింద్రాబాద్:**సికింద్రాబాద్ సృష్టి కేసును సిట్ కు బదిలీ చేశాం. జులై లో బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించాం. మొదటగా 8 మందిని తర్వాత 16 మందిని అరెస్ట్ చేశామని నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ అన్నారు. రెండో కేసులో చనిపోయిన బేబీ నీ చూపించి డబ్బులు వసూలు చేశారు. 10 నుండి 20 లక్షల వరకు డబ్బులు బాధితుల నుండి తీసుకున్నారు. నలుగురు వైద్యులు,మిగిలిన ఏజెంట్లను అరెస్టు చేశామం. విశాఖ లో బేబీ డెలివరీకి ఇచ్చారు. నమ్రత బ్యాంక్ ఖాతాలను నిలుపుదల చేశామని అన్నారు. గైనకాలజీ డాక్టర్ సూరి శ్రీమతి పేరు పై ఉన్న లైసెన్స్ నెంబర్ తో,లెటర్ హెడ్స్ తో అక్రమాలు చేశారు. ఆమె ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశాం. 25 మంది అరెస్ట్ అయిన వారిలో వైద్యులు,ఏజెంట్లు ఉన్నారు. సికింద్రాబాద్ సృష్టి సెంటర్ ను పేషంట్స్ వచ్చే వారికి కన్సల్టెన్సీ కేంద్రంగా ఉపయోగించారు. ఎలాంటి అనుమతులు లేకుండా నడిపిస్తున్నారు. సృష్టికి అనుమతులు రద్దయి చాలా రోజులైందని అన్నారు. ధన శ్రీ సంతోషి ప్రధాన ఏజెంట్ కాగా సబ్ ఏజెంట్లు నియమించుకుని నెట్ వర్క్ ను విస్తరించింది. ఈ కేసులో సరోగెట్ గా, అండ దానం ఇచ్చే వారిగా కొందరు మహిళా ఏజెంట్లు నటించారు. ల్యాబ్




టెక్నీషియన్ల,ఫార్మా వర్కర్లు ఈ కేసులో భాగస్వాములుగా ఉన్నారు. 9 నెలలు పూర్తవుతున్న గర్భవతులను గుర్తించి సరోగసి కోసం వచ్చిన తల్లి తండ్రులకు అప్పగించారు. మగ బిడ్డకు నాలుగున్నర లక్షలు,ఆడ బిడ్డకు 3 లక్షలకు ధర నిర్ధారించారు. ఇలాంటి సెంటర్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి,అనుమతులు ఉన్న వాటికే ప్రజలు సంప్రదించాలని అన్నారు.

## జాతి ప్రయోజనాలను కాపాడుకునేందుకు
# యుద్ధమే శరణ్యం..

**నీళ్లు ఇవ్వకుంటే యుద్ధం తప్పదు**

**ఇండియా కు వార్నింగ్ ఇచ్చిన బిలావల్ భుట్టో**



**ఇస్లామాబాద్ ఆగస్టు 12:** పాకిస్థాన్ అదే పనిగా యుద్ధం వార్నింగ్ ఇస్తోంది. పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ తర్వాత ఇప్పుడు ఆ దేశ రాజకీయ నేత బిలావల్ భుట్టో తాజాగా మళ్లీ హెచ్చరిక చేశారు. ఒకవేళ సింధూ జలాలను ఇండియా నిలిపివేస్తే, అప్పుడు యుద్ధం చేయడం తప్ప పాకిస్థాన్‌కు మరో అవకాశం లేదని భుట్టో పేర్కొన్నారు. ఇండియా ఇప్పటికే తమకు తీవ్రమైన నష్టం చేసిందని, పాకిస్థానీలందరూ ప్రధాని మోదీకి వ్యతిరేకంగా పోరాటం చేయాలని మాజీ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో పిలుపునిచ్చారు. సింధ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వ చర్యలు పాకిస్థాన్‌కు నష్టాన్ని మిగిల్చాయని, ప్రజలందరూ ఐక్యంగా ప్రధాని మోదీకి వ్యతిరేకంగా పోరాటం చేయాలని అన్నారు. పాకిస్థానీ ప్రజలను రెచ్చగొట్టిన భుట్టో.. ఆరు నదులను తీసుకువచ్చేందుకు పాకిస్థానీలు శక్తివంతంగా ఉన్నట్లు చెప్పారు. ఒకవేళ ఇండియా ఇదే వైఖరితో కొనసాగితే, అప్పుడు తమకు దారులు లేవని, జాతి ప్రయోజనాలను కాపాడుకునేందుకు యుద్ధమే శరణ్యం అవుతుందని భుట్టో అన్నారు. మేం ఏమీ యుద్ధం ప్రారంభించడం లేదని, కానీ ఒకవేళ సింధూర్ లాంటి దాడి చేయాలనుకుంటే, పాకిస్థాన్‌లోని ప్రతి ప్రావిన్సుకు చెందిన ప్రజలు పోరాడేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

వార్తాతరంగాలు

బుధవారం 13 ఆగస్టు 2025

# సంపాదకీయం

# మోడీ రాజీపడ్డారా...

మోడీ దౌత్య నీతిపై ప్రతిపక్షాల అవహేళనలు చేస్తున్నారు. ట్రంప్ ను వాటేసుకున్నాడు.. కౌగిలించుకున్నాడు. ఇండియాకు తీసుకొచ్చి సన్మానం చేశాడు. బెస్ట్ ఫ్రెండ్ అని చెప్పుకున్నాడు. మరి ఇవన్నీ ట్రంప్ విషయంలో చేస్తే.. మోడీకి ట్రంప్ నుంచి మంచి శాస్తి జరిగిందని ప్రతిపక్ష నేతల చేస్తున్నారు. వాళ్లు చెప్పిన వరకూ నిజం. ఇది నిజమే..కానీ ట్రంప్ తోనే కాదు.. అమెరికాలోని అన్ని పార్టీల నేతలతోనూ మోడీ ఇలానే ప్రవర్తిస్తారు. బ్రిటన్ ప్రధానితోనూ, కెనడా ప్రధాని, ఆస్ట్రేలియా ప్రధానితోనూ అంతే స్నేహంగా మోడీ మెలుగుతారు.ఒబామాతో, బైడెన్ తోనూ మోడీ స్నేహం ఒకేలా ఉంటుంది. మోడీ దౌత్యనీతిలో ప్రధాన అంశం 'వ్యక్తిగత సంబంధాలు'.. ఇది కొన్ని సార్లు ఉపయోగపడుతాయి.. మరికొన్ని సార్లు ఉపయోగపడవు. ఖతార్ లో భారతీయులకు ఉరిశిక్ష పడితే ఆ దేశాన్ని ఒప్పించి విముక్తి చేసిన ఘనత మోడీ. ఉక్రెయిన్ తో రష్యా యుద్ధంలో ఒకరోజు యుద్ధం ఆపించి భారతీయులను ఆ దేశం నుంచి తీసుకొచ్చిన ఘనత మోడీది. మోడీ వ్యక్తిగత సంబంధాలు ఉపయోగపడ్డాయి. పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఇంటికి ఆయన ఇంటికి పిలవకుండానే వెళ్లాడు. పాక్ దాడి చేస్తే యుద్ధం చేస్తున్నారు. కఠినంగా వ్యవహరిస్తున్నారు. జీ జిన్ పింగ్ భారత్ వచ్చారు. చైనాకు మోడీ వెళ్లారు. కానీ చైనా సైనికులు మనపై దాడి చేస్తే మోడీ రాజీపడలేదు. ట్రంప్ మోడీకి పరోక్షంగా కౌంటర్ ఇచ్చారు. రైతులకే భారత్ తొలి ప్రాధాన్యం ఇస్తుంది. మత్స్యకారులు, పశువు పోషకులు విషయంలో కూడా మేము రాజీపడం. దీనికి నేను వ్యక్తిగతంగా మూల్యం చెల్లించాల్సి రావచ్చు. దానికి సిద్ధంగా ఉన్నానని వ్యాఖ్యలు చేశారు.భారత్ పై కొద్ది రోజులుగా డోనాల్డ్ ట్రంప్ విషం కక్కుతూనే ఉన్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఏకంగా 50% సుంకం విధించేశాడు. ప్రధానంగా రష్యాతో చమురు కొనుగోలుతో పాటు యూఎస్ నుంచి డైరీ ప్రోడక్టు దిగుమతికి నో చెప్పడమే కూడా కారణమని తెలుస్తోంది. 8 కోట్ల మందికి పైగా రైతులు భారత్‌తో పాల ఉత్పత్తులపై ఆధారపడి ఉన్నారు. ఈ నేపథ్యంలో యుఎస్ నుంచి కూడా ఉత్పత్తులను మనం దిగుమతులు చేసుకుంటే భారత రైతులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఒకవేళ యుఎస్ ప్రొడక్ట్స్ వస్తే ఏటా సుమారు లక్షల కోట్ల రూపాయలు దేశ ఆదాయాన్ని కూడా కోల్పోతామని అంచనా వేశారు. ఈ నేపథ్యంలోనే భారత్ నో చెప్పగా ట్రేడ్ డీల్ ఆగిపోయినట్లు కూడా సమాచారం.మెరికా నుంచి ఈ పాల ఉత్పత్తులను దిగుమతులు చేసుకోవడం కూడా మతపరంగా ఒక సున్నితమైన అంశం. మన దేశంలో ఆవుకు గడ్డి ఆహారంగా పెడతారు. కానీ అమెరికా ఆవులకు మాంసం ,మాంస ఉత్పత్తులను ఆహారంగా వేస్తారు. ఇలా చేయడం వల్ల మతపరంగా సున్నితమైన అంశం. ఎన్నో డిమాండ్ల నేపథ్యంలో భారతీ దీన్ని వ్యతిరేకించింది. ఇది స్థానిక రైతులకు కూడా జీవనోపాధి ప్రమాదంలో పడేస్తుంది. ఇప్పటికే రైతులు ఆదాయాలు తక్కువ. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి సమ్మాన్ నిధి యోజన ద్వారా ప్రతి ఏటా ఆరువేల రూపాయలు కూడా రైతుల కోసం డైరెక్ట్ బెనిఫిట్రస్ జమ చేస్తున్నారు. అంతేకాదు ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన ద్వారా కూడా నీటిపారుదల సమస్యను పరిష్కరించింది. చిన్న రైతుల వ్యవస్థీకృత శక్తి పెరిగింది. ప్రాసెసింగ్ యూనిట్ లో నిల్వాల కూడా వేగవంతం చేసింది.ఎంఎస్ స్వామినాథన్ వార్షికోత్సవాలు ఢిల్లీలో జరుగుతున్నాయి. భారతరత్న, ఫాదర్ ఆఫ్ గ్రీన్ రివల్యూషన్ ఎంఎస్ స్వామినాథన్ మూడు పదుల వయసులోనే దేశ భవితవ్యాన్నే మార్చారు. కరువు భారీ నుంచి రక్షించారు. యూఎస్, మెక్సికో, జపాన్ శాస్త్రవేత్తలతో కలిసి వరి, గోధుమ వంగడాలపై పరిశోధనలు చేసి ఎంతో గాను ఉపయోగపడ్డారు. భారత్ వెనక్కి తిరిగి చూడలేని స్థితిలో ఇప్పుడు ఉందంటే అయిన పాత్ర కీలకం. భారత్ ఇప్పుడు ఆహార ఉత్పత్తులు ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంది. అమెరి కాతో వివాదం నెలకొన్న వేళ ప్రధాని నరేంద్ర మోడీ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఫోన్ చేశారు. 23వ రష్యా - భారత్ వార్షిక సదస్సుకు రావాలని పుతిన్‌ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌తో యుద్ధంపై తాజా పరిణామాలను మోడీకి పుతిన్ వివరించారు. వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలని పుతిన్‌కు మోడీ సూచించారు. భారత్ శాంతివైపు ఉందన్న స్థిర వైఖరిని ఈ సందర్భంగా మోడీ పునరుద్ఘాటించారు. ఇదిలా ఉంటే.. భారత్‌పై అమెరికా విధించిన టారిఫ్‌లకు ప్రతిస్పందనగా కేంద్ర కేబినెట్‌లో కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అమెరికా నుంచి ఆయుధాల కొనుగోళ్లు నిలిపివేయాలని నిర్ణయించారు. అంతేకా దు.. ఇప్పటికే ఫిక్స్ అయినా కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అమెరికా పర్యటనను కూడా రద్దు చేసుకున్నారు. తాజాగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను ఇండియాకు ఆహ్వానించారు. దీనిపై ట్రంప్ ఎలా స్పందిస్తారో అని ఆసక్తి నెలకొంది.దేశ ప్రజలను ఎక్కడ తాకట్టు పెట్టడం లేదు.

# నేడు పైడిమర్రి వెంకటసుబ్బారావు వర్ధంతి

## భారతదేశము నా మాతృభూమి అనే జాతీయ ప్రతిజ్ఞ రచించిన మహనీయుడు పైడిమర్రి వెంకటసుబ్బారావు

భారతదేశంలోని విద్యార్థుల్లోనూ దేశభక్తిని పెంపొందించడానికి భారతదేశము నా మాతృభూమి అనే భారత జాతీయ ప్రతిజ్ఞ రచించిన రచయిత, బహుభాషావేత్త పైడిమర్రి వెంకటసుబ్బారావు. ఈయన 1916, జూన్ 10న పైడిమర్రి రాంబాయమ్మ, వెంకవూటామయ్య దంపతులకు నల్లగొండ కేంద్రానికి అతి సమీపంలో ఉండే అన్నెపర్తిలో జన్మించారు. విద్యాభ్యాసం మొత్తం అన్నెపర్తి, నల్లగొండలోనే సాగింది. తెలుగు, సంస్కృతం, హిందీ, ఇంగ్లీష్, అరబిక్ భాషల్లో నిష్ణాతులు.హైదరాబాద్ రాష్ట్రంలోనే ట్రెజరీ విభాగంలో ప్రభుత్వోద్యోగం సంపాదించారు. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డాక ఖమ్మం, నిజామాబాద్, నెల్లూరు, విశాఖపట్నం, నల్లగొండ జిల్లాల్లో పనిచేశారు.ఆయన 1962 లో విశాఖపట్నం ట్రెజరీ అధికారిగా ఉన్నపుడు ఈ ప్రతిజ్ఞ తయారు చేశాడు. భారత్-చైనా యుద్ధం జరుగుతున్న సమయమది. ఆ యుద్ధం పూర్తయిన తర్వాత చైనా ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకుంది. తమ దేశ ప్రజల్లో ప్రాథమిక దశ నుంచే దేశభక్తి భావం నూరిపోయాలని..! ఆ మేరకు ప్రత్యేకంగా కొన్ని దేశభక్తి గేయాలను రాయించి, పాఠశాల విద్యార్థులతో చదివించడం మొదలుపెట్టింది.అప్పటికే విదేశీ భాషల్లో ప్రావీణ్యం ఉన్న పైడిమర్రి ఈ విషయం గుర్తించాడు. మన దేశ విద్యార్థుల్లోనూ దేశభక్తిని పెంపొందించడానికి గేయాలుంటే బాగుంటుందని భావించాడు. పలు రచనలు చేసిన అనుభవంతో ఆ ఆలోచనకు రూపమివ్వడం మొదలుపెట్టాడు. ప్రతిజ్ఞకు పదాలు కూర్చాడు. విశాఖ సాహితీ మిత్రుడు తెన్నేటి విశ్వనాథంతో చర్చించాడు. 'వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలము' అన్న వాక్యాన్ని అదనంగా చేర్చాడు. అంతాబాగానే ఉంది కానీ, దాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి.. పాఠ్యపుస్తకాల్లో చేర్చడం ఎలా అని ఆలోచించారు.అది కాసు బ్రహ్మానందడ్డి ప్రభుత్వం. అప్పటి విద్యాశాఖ మంత్రి విజయనగరం రాజాగా పేరుగాంచిన పీవీజీ రాజు. ఆయన సాహితీవేత్త కావడం వారికి కలిసొచ్చింది. తేన్నేటి సాయంతో ప్రతిజ్ఞను పీవీజీ రాజు దృష్టికి తీసుకెళ్లాడు. దాని విలువను, అవసరాన్ని వివరించి ఓ ప్రతిని అందజేశారు. 1964లో బెంగుళూరులో ప్రముఖ న్యాయనిపుణుడు మహ్మద్ కరీం చాగ్లా అధ్యక్షతన కేంద్రీయ విద్యా సలహామండలి సమావేశం జరిపినపుడు జాతీయ ప్రతిజ్ఞగా స్వీకరించారు. తరువాత దీన్ని అన్ని భాషల్లోకి అనువాదం చేయించి 1965 జనవరి 26 నుంచి దేశమంతటా చదువుతున్నారు.పైడిమర్రి రాసిన ప్రతిజ్ఞలో కాలానుగుణంగా కొన్ని స్వల్ప మార్పులు మాత్రం జరిగాయి.



గ్రాంథికంలో కొన్ని పదాల స్థానంలో వాడుక భాష వాడారు. ఇతర భాషల్లోకి అనువదించి 1963 నుంచి దేశ ప్రతిజ్ఞగా అమలులోకి వచ్చింది.ఉద్యోగ విరమణ అనంతరం 1988 ఆగష్టు 13 న ఆయన అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. పాఠ్య పుస్తకాలలో ప్రచురిస్తున్న ప్రతిజ్ఞకు పైడిమర్రి వెంకటసుబ్బారావు పేరును ముద్రించాలని తెలంగాణ విద్యావంతుల వేదిక 2014 నవంబరు 27న రాష్ట్రపతికి, ప్రధానమంత్రికి, రాష్ట్ర గవర్నర్‌కు తెలంగాణ సీఎం కేసీఆర్ కు విజ్ఞప్తి చేయగా, 2015-16 విద్యాసంవత్సరం నుంచి కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో అన్ని భాషల్లో అన్ని ప్రభుత్వ పాఠ్యపుస్తకాలలో జాతీయ ప్రతిజ్ఞతో పాటు రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావు పేరును ముద్రిస్తున్నారు. అంతేకాకుండా తెలంగాణ ప్రభుత్వం 5వ తరగతి తెలుగు పుస్తకం అట్ట వెనుక భాగం లోపలి పేజీలో పైడిమర్రి వెంకట సుబ్బారావు జీవిత చరిత్రను ముద్రించి విశేష ప్రాచుర్యం కల్పించి గౌరవించింది. ఆయన రచించిన భారత జాతీయ ప్రతిజ్ఞ మరోసారి మనము చదువుదాము.....భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరూ నా సహోదరులు. నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను.సుసంపన్నమైన, బహువిధమైన నాదేశ వారసత్వసంపద నాకు గర్వకారణం.దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషి చేస్తాను. నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్నీ గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడచుకొంటాను. నా దేశం పట్ల, నా ప్రజల పట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

# సొంత వాహనాలతోనే డబ్బులు తరలింపు

**విజయవాడ, ఆగస్టు 12:**ఏపీలో మద్యం కుంభకోణం ప్రకంపనలు సృష్టించింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో భారీ కుంభకోణం జరిగిందని కూటమి అనుమానించింది. ప్రాథమికంగా వివరాలు సేకరించి తరువాత ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించింది. గత కొద్దిరోజులుగా దర్యాప్తు చేస్తున్న ఈ ప్రత్యేక దర్యాప్తు బృందం 12 మంది నిందితులను అరెస్టు చేసింది. మొత్తం 40 మంది నిందితులకు గాను.. కేసులో కీలక పాత్ర పోషించిన వారిని అరెస్టు చేయగలిగింది. ఈ మొత్తం కుంభకోణంలో 18 వేల కోట్ల రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారని.. 3,500 కోట్ల రూపాయలను పక్కదారి పట్టించారని చెబుతూ తొలి ఛార్జ్ షీట్ ను దాఖలు చేసింది. ఈరోజు రెండో ఛార్జ షీట్ కోర్టుకు సమర్పించనుంది. ప్రధానంగా ముగ్గురు వ్యక్తులకు సంబంధించి అవినీతి ఎలా చేశారో పక్కా ఆధారాలు సేకరించినట్లు తెలుస్తోంది. దీంతో ఈ చార్జ్ షీట్ మరింత ఆసక్తికరంగా మారింది. అయితే మళ్లీ విడత చార్జ షీట్ కు సంబంధించి మరో మూడు వారాల్లో కోర్టులో నివేదిస్తారని సమాచారం.మద్యం కుంభకోణంలో రాజ్ కసిరెడ్డి ప్రధాన నిందితుడు. ఆయనే సూత్రధారి అని నిర్ధారించింది ప్రత్యేక దర్యాప్తు బృందం. మద్యం వ్యాపారంలో ఆరితేరిన రాజ్ కసిరెడ్డిని అప్పటి ప్రభుత్వ పెద్దలు ముడుపుల వ్యవహారాన్ని అప్పజెప్పినట్లు తెలుస్తోంది. అయితే ఆయన అరెస్ట్ చాలా నాటకీయంగా జరిగింది. ఈ కేసులో ఏ 5 నిందితుడు విజయసాయిరెడ్డి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ నేత అయిన విజయసాయిరెడ్డి కాకినాడ సి పోర్ట్ కేసు విచారణకు హాజరయ్యారు. ఆ సందర్భంలోనే ఆయన చెప్పుకొచ్చారు రాజ్ కసిరెడ్డి గురించి. మొత్తం ఈ కుంభకోణానికి సూత్రధారి రాజ్ కసిరెడ్డి అని.. హైదరాబాద్ వేదికగా అనేక సిట్టింగులు జరిగాయని.. తాను సైతం ఆ సిట్టింగ్లలో పాల్గొన్నానని.. కానీ తనకు ఆ కుంభకోణంతో సంబంధం లేదని తేల్చి చెప్పారు. అయితే ఇలా విజయసాయిరెడ్డి చెప్పుకొచ్చారో లేదో.. మద్యం కుంభకోణం కేసులో భారీ అరెస్టులు జరిగాయి. ముఖ్యంగా అప్పటి సీఎంఓ అధికారి ధనుంజయ రెడ్డి, ఓ ఎస్ డి కృష్ణమోహన్ రెడ్డి, భారతి సిమెంట్స్ డైరెక్టర్ బాలాజీ గోవిందప్ప అరెస్టయ్యారు.అయితే ఈ రెండో ఛార్జ్ షీట్ లో ధనుంజయ రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్ప పాత్ర గురించి ప్రత్యేక దర్యాప్తు బృందం ఆధారాలతో నివేదించినట్లు తెలుస్తోంది. మద్యం డిష్టలరీలతో సమావేశాలు జరిగినప్పుడు నేరుగా అప్పటి సీఎం ఓ అధికారి ధనంజయ రెడ్డి పాల్గొనేవారని.. అలా వచ్చిన ముడుపులలో తన వాటాగా వచ్చిన సొమ్మును సొంత కారులో తరలించేవారు అని.. ఆ సొమ్ముతో హైదరాబాద్ తో పాటు బెంగళూరులో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారని పక్కా ఆధారాలు సేకరించింది సిట్. మరోవైపు కృష్ణమోహన్ రెడ్డి నేరుగా డిస్టలరీల నుంచి ముడుపులు వసూలు చేసి అంతిమ లబ్ధిదారుడుకు తరలించే వారని.. ఆయన సైతం తన వాటాగా వచ్చిన సొమ్మును వ్యాపారాలకు వినియోగించారని సిట్ గుర్తించింది. బాలాజీ గోవిందప్ప మాత్రం ఒక వ్యూహాత్మకంగా మద్యం కుంభకోణం ద్వారా వచ్చిన సొమ్మును వ్యాపారాలకు మరల్చారని ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణలో తేలింది. అయితే ఈ ముగ్గురికి సంబంధించి ఆధారాలను సీట్ గుర్తించిందని.. వాటితోనే ఈరోజు చార్జ షీట్ దాఖలు చేసిందని తెలుస్తోంది.

# భారతం...చాణుక్య వ్యూహం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై 50% టారిఫ్‌లు విధించాడు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను నిషేధించాలని ఒత్తిడి చేయడం ద్వారా భారత్‌ను శత్రు దేశంగా చూస్తున్నారనే సంకేతాలు ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో భారత్ తన సంప్రదాయ బహుముఖ విదేశాంగ విధానాన్ని ఉపయోగిస్తూ, రష్యా, చైనాలతో సంబంధాలను బలోపేతం చేస్తోంది. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ రష్యా పర్యటన, ఆగస్టు 31న ప్రధాని నరేంద్ర మోదీ చైనా సందర్శన, కేంద్ర మంత్రులు జైశంకర్, రాజ్‌నాథ్ సింగ్‌ల ఇటీవలి చైనా పర్యటనలు ఈ వ్యూహాత్మక దృక్పథాన్ని సూచిస్తున్నాయి. పంచతంత్ర నీతి ప్రకారం భారత్ అమెరికా శత్రుదేశాలను ఏకం చేస్తోంది.ట్రంప్ భారత్‌పై 50% టారిఫ్‌లు విధించడం, రష్యా నుంచి చమురు కొనుగోళ్లను ఆపాలని ఒత్తిడి చేయడం ద్వారా భారత్%-%అమెరికా సంబంధాలు గణనీయమైన సవాలును ఎదుర్కొంటున్నాయి. భారత్ రష్యా చమురు కొనుగోళ్లు ఉక్రెయిన్ యుద్ధానికి ఆర్థిక సహాయం చేస్తున్నాయని ట్రంప్ ఆరోపించారు. అయితే, భారత్ ఈ ఆరోపణలను "అన్యాయమైనవి, అసమంజసమైనవి" అని తిరస్కరించింది, రష్యా చమురు కొనుగోళ్లు అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధం కాదని, ఇది జాతీయ ఇంధన భద్రతకు కీలకమని స్పష్టం చేసింది. 2024లో భారత్%-%అమెరికా ద్వైపాక్షిక వాణిజ్యం 190 బిలియన్లు కాగా, ఈ టారిఫ్‌లు 64 బిలియన్ల ఎగుమతులను ప్రభావితం చేయవచ్చని అంచనాఇదిలా ఉంటే ట్రంప్ బ్రిక్స్ దేశాలను (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, సౌత్ ఆఫ్రికా) "యాంటీ%-%అమెరికన్" బ్లాక్‌గా భావిస్తున్నారు, ఇది డాలర్ ఆధిపత్యాన్ని సవాలు చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. బ్రిక్స్ సభ్య దేశాలపై అదనంగా 10% టారిఫ్‌లు విధించాలనే ట్రంప్ బెదిరింపు, భారత్‌ను రష్యా, చైనాలతో మరింత చేరువ చేసే అవకాశం ఉంది. ఈ ఒత్తిడి భారత్‌ను తన బహుముఖ విదేశాంగ విధానాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రేరేపిస్తోంది.భారత్%-%రష్యా సంబంధాలు "సమయ పరీక్షిత, విశ్వసనీయ" భాగస్వామ్యంగా కొనసాగుతున్నాయి. 2023%-%24 ఆర్థిక సంవత్సరంలో ద్వైపాక్షిక వాణిజ్యం 65.7 బిలియన్ డాలర్లకు చేరింది, ఇందులో రష్యా నుంచి 61.44 బిలియన్ డాలర్ల దిగుమతులు (ప్రధానంగా చమురు) ఉన్నాయి. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ రష్యా పర్యటన, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈ ఏడాది చివరలో భారత్ సందర్శనకు సన్నాహాలు చేస్తున్నాయి. ఈ సందర్శనలో ట్రంప్ టారిఫ్‌లు,



రష్యా%-%ఇండియా%-%చైనా (ఆర్ఐసీ) త్రికోణ సహకారం ప్రధాన అంశాలుగా ఉంటాయని భావిస్తున్నారు. భారత్ రష్యా నుంచి చమురు కొనుగోళ్లను కొనసాగించడం ద్వారా జాతీయ ఇంధన భద్రతను కాపాడుకుంటోంది, ఇది ట్రంప్ ఒత్తిడిని ఎదుర్కొనే వ్యూహంగా కనిపిస్తోంది.2020 గల్వాన్ ఘర్షణ తర్వాత భారత్%-%చైనా సంబంధాలు ఒడిదొడుకులను ఎదుర్కొన్నప్పటికీ, ఇటీవలి కాలంలో సాధారణీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. 2024 అక్టోబర్‌లో కజాన్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సులో మోదీ, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ సమావేశమై, సరిహద్దు సమస్యలపై చర్చించేందుకు ప్రత్యేక ప్రతినిధుల సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. ఆగస్టు 31న మోదీ చైనాలోని టియాంజిన్‌లో జరిగే షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీవో) సదస్సుకు హాజరవుతారు, ఇది ఏడేళ్లలో ఆయన తొలి చైనా సందర్శన. ఈ సందర్శనలో ట్రంప్ టారిఫ్‌లు, ద్వైపాక్షిక వాణిజ్యం, సరిహద్దు సమస్యలు ప్రధాన అంశాలుగా ఉంటాయి. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ ఆగస్టు 18న భారత్ సందర్శనలో ధోవల్‌తో సరిహద్దు సమస్యలపై చర్చిస్తారని తెలుస్తోంది.బ్రిక్స్ దేశాలు (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, సౌత్ ఆఫ్రికా) గ్లోబల్ సౌత్ దేశాలకు ప్రత్యామ్నాయ ఆర్థిక, రాజకీయ వేదికగా ఉద్భవించాయి. ట్రంప్ బ్రిక్స్‌ను యాంటీ%-%అమెరికన్ బ్లాక్‌గా ఆరోపిస్తున్నప్పటికీ, భారత్ ఈ సమూహంలో తన పాత్రను బలోపేతం చేస్తోంది. బ్రిక్స్ దేశాలు డాలర్ ఆధిపత్యానికి ప్రత్యామ్నాయ కరెన్సీలపై చర్చిస్తున్నాయనే ట్రంప్ ఆందోళన, భారత్‌ను ఈ సమూహంలో మరింత చురుకుగా పాల్గొనేలా ప్రేరేపిస్తోంది. అయితే, భారత్ బ్రిక్స్ కరెన్సీ ఆలోచనను ప్రత్యక్షంగా సమర్థించలేదు, దాని బహుముఖ విధానాన్ని కొనసాగిస్తోంది.రష్యా%-%ఇండియా%-%చైనా (ఆర్ఐసీ) త్రికోణం 1990లలో స్థాపించబడినప్పటికీ, ఇటీవలి ట్రంప్ టారిఫ్‌ల నేపథ్యంలో దీని పునరుజ్జీవనం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ మూడు దేశాలు అమెరికా ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి, ఇది వాటిని ఒకదానికొకటి చేరువ చేస్తోంది. మోదీ, పుతిన్, జిన్‌పింగ్ సమావేశం ఎస్‌సీవో సదస్సులో జరిగితే, అమెరికా దూకుడు విధానాలకు చెక్ పెట్టే వ్యూహాత్మక సహకారం ఏర్పడవచ్చు. ఈ త్రికోణం భారత్‌కు రష్యా, చైనాలతో వాణిజ్య, భద్రతా సహకారాన్ని బలోపేతం చేసే అవకాశాన్ని ఇస్తుంది, అదే సమయంలో అమెరికాతో సంబంధాలను సమతుల్యం చేస్తుంది.భారత్ తన "నాన్%-%అలైన్‌మెంట్" విధానాన్ని కొనసాగిస్తూ, అమెరికా, రష్యా, చైనాలతో సంబంధాలను సమతుల్యం చేస్తోంది. ట్రంప్ ఒత్తిడి ఉన్నప్పటికీ, భారత్ రష్యా నుంచి చమురు కొనుగోళ్లను ఆపలేదు, ఇది జాతీయ ఆర్థిక, ఇంధన భద్రతకు కీలకమని పేర్కొంది. ప్రధాని మోదీ రైతులు, చేపల వేటగాళ్లు, డైరీ రైతుల ప్రయోజనాలను రాజీ పడనని స్పష్టం చేశారు, ఇది అమెరికాతో వాణిజ్య ఒప్పందంలో వ్యవసాయ రంగంపై ఒత్తిడిని తిరస్కరించే సంకేతం. ఈ విధానం భారత్ యొక్క స్వాతంత్ర్య దృక్పథాన్ని, జాతీయ ప్రయోజనాలను ప్రతిబింబిస్తుంది.ట్రంప్ టారిఫ్‌లు, భారత్%-%రష్యా%-%చైనా సహకారం అమెరికాను ఆందోళనకు గురిచేస్తోంది. భారత్ యొక్క ఎస్‌సీవో, బ్రిక్స్ సదస్సులలో చురుకైన పాత్ర, ఎస్‌సీవో త్రికోణం యొక్క పునరుజ్జీవనం అమెరికా యొక్క ఏకపక్ష విధానాలకు సవాలుగా మారవచ్చు. మాజీ యూఎస్ నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్ జాన్ బోల్టన్ హెచ్చరించినట్లు, ట్రంప్ టారిఫ్‌లు భారత్‌ను రష్యా, చైనాలతో మరింత చేరువ చేయవచ్చు, ఇది అమెరికా యొక్క ఆసియా వ్యూహానికి వ్యతిరేక ఫలితాలను ఇవ్వవచ్చు.

# గులాబీ దళపతి మౌనమేలనోయి...

**హైదరాబాద్, ఆగస్టు 12:**తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా పుట్టిన పార్టీ బీఆర్ఎస్ అలియాస్ టీఆర్ఎస్. మొదటి లక్ష్యం సాధించింది. స్వరాష్ట్రం సిద్ధించింది. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో ప్రజలు.. రాష్ట్రం సాధించిన పార్టీగా 2014లో గులాబీ పార్టీకే పట్టం కట్టారు. మరోసారి 2018లో కూడా అవకాశం ఇచ్చారు. దీంతో తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ బలమైన శక్తిగా ఎదిగింది. కానీ ఇప్పుడు పతనం దిశగా పయనిస్తోంది. గులాబీ బాస్ కేసీఆర్ వారసుల చెరోదారి.. నాయకత్వ సంక్షోభం, వ్యక్తిగత విమర్శలతో కూడిన సోషల్ మీడియా వ్యూహంతో కొట్టుమిట్టాడుతోంది. గువ్వల బాలరాజు వంటి నాయకుల వలసలు, పార్టీ సోషల్ మీడియా విధానాలు, ప్రజా సమస్యలపై పోరాటాల లేమి వంటి అంశాలు బీఆర్ఎస్ దిగజారుడుకు కారణాలుగా కనిపిస్తున్నాయి.బీఆర్ఎస్ నుంచి ఇటీవల బీజేపీలో చేరిన గువ్వల బాలరాజు వ్యవహారం పార్టీలోని అంతర్గత సమస్యలను స్పష్టంగా తెలియజేస్తోంది. బాలరాజు తన రాజీనామా లేఖలో బీఆర్ఎస్ నాయకత్వాన్ని గౌరవిస్తూనే, తన రాజకీయ భవిష్యత్ కోసం బీజేపీలో చేరినట్లు పేర్కొన్నారు. అయితే, బీఆర్ఎస్ సోషల్ మీడియా బృందం ఆయనను, ఆయన భార్యను వ్యక్తిగతంగా విమర్శిస్తూ, అనుచిత వ్యాఖ్యలు చేయడం ద్వారా పార్టీ ఇమేజ్‌ను మరింత దిగజార్చింది. రాజకీయ నాయకులు ఒక పార్టీ నుంచి మరొక పార్టీకి వెళ్లడం సర్వసాధారణం. అయితే, వలసపోయే నాయకులపై వ్యక్తిగత దాడులు చేయడం, బూతులతో కూడిన సోషల్ మీడియా పోస్టులు చేయడం వంటివి గులాబీ పార్టీకి రాజకీయంగా నష్టం



కలిగిస్తున్నాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో నడిచే సోషల్ మీడియా పోస్టులు ఆయనకు తెలియకుండా వస్తున్నవి కావన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇటువంటి విమర్శలు ప్రజల్లో పార్టీపై చిరాకు, అసహ్యం కలిగించే అవకాశం ఉంది. బాలరాజు స్పందన కూడా ఈ విమర్శలకు బదులుగా తీవ్రంగా ఉండటం, బీఆర్ఎస్ వ్యూహం రివర్స్ అవుతున్నట్లు సూచిస్తోంది.బీఆర్ఎస్ సోషల్ మీడియా వ్యూహాలను ఏపీలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విధానాలతో పోలుస్తున్నారు. వ్యతిరేకులపై అనుచిత వ్యాఖ్యలు, బూతులతో కూడిన ట్వీట్‌లు, తప్పుడు ప్రచారం చేయడం వంటివి బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రధాన లక్షణాలుగా మారాయి. ఈ విధానం ఓటర్లను ఆకర్షించడంలో విఫలమవడమే కాక, పార్టీకి ఉన్న మద్దతుదారులను కూడా అసంతృప్తికి కారణమవుతోంది. సోషల్ మీడియాను రాజకీయ ఆయుధంగా ఉపయోగించుకోవచ్చు, కానీ అది సానుకూలంగా, ఆకర్షణీయంగా ఉండాలి. బీఆర్ఎస్ విషయంలో, సోషల్ మీడియా బృందం ప్రతికూల వ్యాఖ్యలపై దృష్టి సారించడం వల్ల పార్టీ ఇమేజ్ దెబ్బతింటోంది.ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ ప్రజా సమస్యలపై గ్రౌండ్ లెవల్‌లో ఎలాంటి పోరాటం చేయలేదు. పార్టీ నిర్వహించే కార్యక్రమాలు ఎక్కువగా రాజకీయ లక్ష్యాలతో లేదా కేసీఆర్ సమస్యల చుట్టూ తిరుగుతున్నాయి. తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న నిజమైన సమస్యలు ఉపాధి, విద్య, ఆరోగ్యం, లేదా రైతు సమస్యలపై బీఆర్ఎస్ ఎలాంటి ఉద్యమం చేపట్టలేదు. కేవలం రాజకీయ లాభాల కోసం కార్యక్రమాలు నిర్వహించడం వల్ల పార్టీ ప్రజల నుంచి దూరమవుతోంది. ఒక బలమైన ప్రతిపక్షంగా, ప్రజల సమస్యలను గుర్తించి, వాటి కోసం గళమెత్తి, ఉద్యమాలు నడిపితేనే ప్రజల విశ్వాసం సంపాదించగలదు.బీఆర్ఎస్ నాయకత్వం స్పష్టమైన దిశానిర్దేశం లేకుండా కొట్టుమిట్టాడుతోంది. పార్టీ నుంచి నాయకులు వలసపోవడం, సోషల్ మీడియాలో అనుచిత వ్యవహారం, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కూడా వ్యక్తిగత దూషణలకు దిగడం, దిగజారుడు మాటలు మాట్లాడడం, ఇక కవిత సొంత పార్టీకి దూరం కావడం, గులాబీ నేతలపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం బీఆర్ఎస్ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయి. పార్టీ నాయకత్వం ఒకప్పుడు తెలంగాణ ఉద్యమానికి ఊపిరిగా నిలిచినప్పటికీ, ప్రస్తుతం పార్టీలో కొత్త నాయకత్వం, కొత్త వ్యూహాలు అవసరమైన సమయంలో పాత విధానాలతోనే ముందుకెళ్లడానికి ప్రయత్నిస్తోంది.

## ఎన్నికల సంఘం తనపని తాను సరిగా చేయడం లేదు : రాహుల్‌గాంధీ




కేంద్ర ఎన్నికల సంఘం తనపని తాను సక్రమంగా చేయడం లేదని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం తీరు భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా ఉందని ఆయన అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. ఒక మనిషి, ఒక ఓటు అనేది రాజ్యాంగానికి భూమిక అని రాహుల్‌గాంధీ అన్నారు. ఒకరికి ఒక ఓటు అనే అంశాన్ని ఈసీ తుంగలో తొక్కిందని విమర్శించారు. ఈసీ తీరుతో రాజ్యాంగానికి విఘాతమని, తాము రాజ్యాంగాన్ని కాపాడుతూ వస్తున్నామని చెప్పారు. ఒకరికి ఒక ఓటే ఉండేలా చూసే బాధ్యత ఎన్నికల సంఘానిదని, కానీ ఎన్నికల సంఘం తన బాధ్యతను సక్రమంగా నెరవేర్చడం లేదని ఆరోపించారు. దుష్టశక్తుల బారినుంచి తాము రాజ్యాంగాన్ని కాపాడుతూ వస్తున్నామని, ఇక ముందు కూడా రాజ్యాంగాన్ని కాపాడుతూనే ఉంటామని రాహుల్‌గాంధీ చెప్పారు. ఎన్నికల సంఘం అవకతవకలకు పాల్పడుతున్న తీరుపై గతంలో తమ దగ్గర రుజువులు లేవని, ఇప్పుడు రుజువులు ఉన్నాయని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణలో వెనకడుగు వేసే సమస్యే లేదని వ్యాఖ్యానించారు.

## నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాల ఏర్పాటు

సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి

**హైదరాబాద్:**ఖజానా జ్యువెలరీ బంగారం షాప్ దొంగతనం కేసులో నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తెలిపారు. చోరీ ఘటనపై మాట్లాడిన సీపీ.. 10.35 గంటలకు బైక్ లపై వచ్చిన ఆరుగురు నిందితులు మాస్క్ లు ధరించి షాప్ లోకి చొరబడ్డారని, అందులో ముగ్గురి వద్ద గన్ లు ఉన్నట్లు తెలిపారు. 10.35 నిమిషాల నుండి 10.45 నిమిషాల వరకు నిందితులు షాప్ లోనే ఉన్నారని, షాప్ లోకి చొరబడిన నిందితులు ముందుగా సీసీ టీవీ కెమెరాపై కాల్పులు జరిపారని, అనంతరం లాకర్ తాళాలు ఇవ్వాలంటూ అసిస్టెంట్ మేనేజర్ సతీష్ కుమార్ పై కాల్పులు జరిపారని అతని కాలుకు గాయాలు అయినట్లు తెలిపారు. ఘటన స్థలంలో రెండు ఖాళీ క్యాట్రిడ్జ్ లు దొరికాయని అన్నారు. నిందితులు షాప్ లో కేవలం 10 నిమిషాలు మాత్రమే ఉన్నారని, స్పాట్ లో దొరికిన వెండి వస్తువులను దోచుకెళ్లారని, ఎంత మొత్తంలో చోరీ జరిగింది అనేది ఇంకా స్పష్టత లేదన్నారు సీపీ అవినాష్ మహంతి.

## బీసీ గర్జన సభను మరోసారి వాయిదా వేసిన బీఆర్ఎస్



**హైదరాబాద్, ఆగస్ట్ 12:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ పార్టీ కథన భేరి పేరిట నిర్వహించ తలపెట్టిన బీసీ గర్జన సభను మరోసారి వాయిదా వేసింది. భారీ వర్ష సూచన నేపథ్యంలో కరీంనగర్ వేదికగా నిర్వహించ తలపెట్టిన ఈ భారీ బహిరంగ సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు కరీంనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నేత గంగుల కమలాకర్.. తన ఎక్స్ ఖాతా వేదికగా ఈ ప్రకటన చేశారు. భారీ వర్ష సూచన కారణంగానే ఈ సభను వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయని.. అందులో భాగంగా ఆగస్ట్ 14, 15, 16, 17 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇప్పటికే సూచించిందని వివరించారు. ఈ క్రమంలో ఈ కథన భేరి సభను వాయిదా వేసినట్లు తెలిపారు. అయితే వాతావరణం అనుకూలించిన తర్వాత ఈ సభను నిర్వహించాలని పార్టీ అగ్రనాయకత్వం భావిస్తుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ కథనభేరి సభను మళ్లీ ఎప్పుడు నిర్వహించనున్నది మరికొద్ది రోజుల్లో నిర్ణయించి.. ప్రకటిస్తామని మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని పార్టీ నేతలు, కార్యకర్తలు గమనించాలని సూచించారు.

# రాష్ట్రంలో 600 కోట్ల కోడిగుడ్ల కుంభకోణం

జీవో నెం. 17 వెంటనే రద్దు చేయాలి.
బడా కాంట్రాక్టర్లకు సంపద అందివ్వడానికే జీవో 17.
రేవంత్ రెడ్డి పాలనలో చిరు కాంట్రాక్టర్లకు అన్యాయం
డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బిఆర్ఎస్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**హైదరాబాద్:**తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం 600 కోట్ల కోడిగుడ్ల కుంభకోణానికి తెరలేపింది. గురుకులాలు ఇతర పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అందించే కోడిగుడ్ల ధరను కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 5.50పైసల నుండి 7 రూపాయలకు పెంచిందని అన్నారు.గతంలో ఇచ్చిన కోడిగుడ్ల బరువు 50 నుండి 60 గ్రాములు ఉండగా, ప్రస్తుతం ప్రభుత్వం కోడిగుడ్ల బరువు 42 నుండి 50 గ్రాములకు తగ్గించింది. గతంలో కోడిగుడ్ల కంట్రాక్టు రావాలంటే ఎలాంటి వార్షిక టర్నోవర్ చూపించాల్సిన అవసరం ఉండేది కాదు, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం టర్నోవర్ కనీసం 3 కోట్లు ఉన్న వారికే కాంట్రాక్టు ఇచ్చేలా జి వో నెం 17 తీసుకొచ్చిందని అన్నారు.పౌల్ట్రీ ఫాం,ఆగ్ మార్క్ కలిగిన వారికే కోడిగుడ్ల కాంట్రాక్టులు దక్కేలా నిబంధనలు మార్చారు. ఇవి పేదలను కాంట్రాక్టర్లకు దూరం చేసే కుట్ర మాత్రమే. గతంలో టెండర్ ఫాం కేవలం 500 నుండి 1000 రూపాయలు ఉండేది. కానీ ఇపుడు కాంగ్రెస్ ప్రభుత్వం టెండర్ ఫాం ధర 25000 కు పెంచిందని అన్నారు.అంతేకాకుండా గతంలో ఎస్సీ ఎస్టీ కాంట్రాక్టర్లకు ఇ.ఎమ్.డి లో 40 శాతం రాయితీ ఉండేది. కానీ ప్రస్తుత రేవంత్ సర్కార్ ఆ రాయితీని తొలగించింది. పేద వర్గాలు, చిన్న వ్యాపారులు కాంట్రాక్టర్లుగా ఉండకూడదని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుంది. అందుకే టెండర్ నిబంధనలు కొత్తగా బడా కాంట్రాక్టర్లతో కలిసి కఠినంగా రూపొందించి, కేవలం ధనికుడు,బడా కాంట్రాక్టర్లకు మాత్రమే కాంట్రాక్టులు వచ్చే విధంగా జీవో నెం.17 తీసుకొచ్చింది. కాంగ్రెస్ పార్టీలో ఉన్న జానారెడ్డి,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,మెఘా కృష్ణ రెడ్డి,మాజీ ఎంపి రంజిత్ రెడ్డి మరియు ఆంధ్ర ప్రాంతానికి చెందిన సిఎం రమేష్ వర్గీయులకే టెండర్లు వచ్చేలా రేవంత్ సర్కార్ కుట్రలు చేస్తుందని అన్నారు.గతంలో స్థానికంగా ఉండే పేదలకు కాంట్రాక్టర్లుగా అవకాశం ఇచ్చేవారు, కానీ ఇపుడు మండలాన్ని ఒక యూనిట్ గా చేసి ఒక్కరికే కాంట్రాక్ట్ ఇచ్చేలాగా నిబంధనలు మార్చారు. జీవో నెం 17 వల్ల సుమారు 20 వేల మంది పేద వర్గాల కాంట్రాక్టర్లు రోడ్డున పడే ప్రమాదం ఉంది. గతంలో క్యాటరింగ్ కాంట్రాక్టుకు కేవలం 75 వేల డిపాజిట్ చేయాల్సి ఉండేది,కానీ ఇపుడు సుమారు 5 లక్షల డిపాజిట్,వార్షిక టర్నోవర్ సర్టిఫికెట్ కలిగి ఉండాలి. బిఆర్ఎస్ ప్రభుత్వంలో టెండర్ ఆధారంగా అర్హులైన వారికి కాంట్రాక్ట్ లభించేది, కానీ ఇపుడు వైన్ షాపుల మాదిరిగా లాటరీ తీసే పద్ధతిని ప్రవేశపెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం. గతంలో 2 నెలలకు ఒకసారి కాంట్రాక్టర్లకు బిల్లులు వచ్చేవి కానీ,ఇపుడు రేవంత్ సర్కార్ 4 నెలలు దాటినా బిల్లులు ఇవ్వడంలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలను విస్మరించి, కేవలం ధనికులనే ఇంకా ధనవంతులుగా చేసే ప్రయత్నం చేస్తుంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే 103 మంది విద్యార్థులు మరణించారు. చాలా చోట్ల వందల సంఖ్యలో విషాహార ఘటనలు జరిగాయి. బడా కాంట్రాక్టర్లు వస్తే విద్యార్థులు,ఉపాధ్యాయులు,ప్రిన్సిపల్స్ చేతిలో అధికారం ఉండదు. బడా కాంట్రాక్టర్లు నచ్చింది తెచ్చి,పడేసి వెళ్తారు. నాణ్యత, తాజా కూరగాయల గురించి పట్టించుకోరు. కోడిగుడ్లతో పాటు,నూనె,కూరగాయలు,వంట సామాగ్రి,చికెన్,మటన్ వంటి కాంట్రాక్టులలో వేల కోట్ల కుంభకోణం జరిగే ప్రమాదం ఉంది. కాంగ్రెస్ అంటేనే కుంభకోణం,కమీషన్లు,కేసులు. 20 వేల మంది పేద కాంట్రాక్టర్ల నోట్లో మట్టి కొడుతుంది రేవంత్ సర్కార్. వెంటనే జి వో నెం 17 ను రద్దు చేయాలి. లేదంటే అన్ని కలెక్టరేట్ ఆఫీసుల ముందు ధర్నాలు చేపడుతామని హెచ్చరించారు.

## జిల్లా లో పోలాలు ఎండుతున్నాయి

వందలాది టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయి
మంత్రులకు సోయి లేదు
మాజీ మంత్రి జగదీష్ రెడ్డి



**నల్గొండ:**నాగార్జునసాగర్ నుంచి వందల టీఎంసిల నీరు సముద్రంలో కలుస్తున్నా జిల్లాలో సాగు నీరు లేక పంటలు ఎండిపోతున్నాయని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి విమర్శించారు. ఏఎంఆర్పీ కాలువ కింద చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందడం లేదు. జిల్లా మంత్రులకు చిత్తశుద్ధి లేదు. ఏపీ కి నీళ్లు వదిలేంత ఆతృత, జిల్లాలో రైతులకు నీళ్లు ఇవ్వాలనే తపన లేదని అన్నారు.మా పాలనలో వరుసగా 8 ఏళ్లు చెరువులు నిండుగా ఉంచి%ొ% ప్రతి ఎకరాకు సాగునీరు ఇచ్చాం. ఏఎంఆర్పీ లిఫ్ట్ కింద డి25, డి26, డి29, డి31, డి39, డి0 డిస్ట్రిబ్యూటరీల కింద 70 వేల ఎకరాలకు నీళ్లు అందించిన ఘనత బీఆర్ఎస్ దే. కోమటిరెడ్డి మంత్రి అయిన తర్వాత మళ్లీ పొలాలు ఎండిపోతున్నాయి. హెలికాప్టర్ల ఆర్భాటాలు, కమిషన్ దందాలు తప్ప రైతుల పట్ల ప్రేమ లేదని అన్నారు.గోదావరి నీటిని ఆంధ్రకు కట్టబెట్టే యత్నాలు జరుగుతున్నాయి. రైతులు ధర్నా చేస్తే కేసులు పెట్టడం దుర్మార్గం. కనీసం ఉదయ సముద్రం నింపడంలేదని అన్నారు. కోమటిరెడ్డి %-% ఉత్తమ్ ఇద్దరూ అసమర్థులే. కృష్ణ జలకళ ఉన్నా, జిల్లాలో చెరువులు ఎండిపోయి కనిపిస్తున్నాయి, గత సంవత్సరం కూడా ఇదేవిధంగా పంటలు ఎండబెట్టారు. వెంటనే పూర్తిస్థాయిలో సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేసారు. నల్గొండ గెస్ట్ హౌస్ను మంత్రి సొంత క్యాంపు ఆఫీస్గా మార్చడం అధికార దుర్వినియోగం. నల్గొండ ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమే.కోమటిరెడ్డి క్షుద్రపూజలు అని పిచ్చిపిచ్చి వ్యాఖ్యలు చేస్తున్నారు. కోమటిరెడ్డి కి మంత్రి పదవికి అర్హత లేదని అన్నారు.

## పెద్దమ్మ గుడిలో పూజలు చేస్తే తప్పేంది..

రేవంత్ ప్రభుత్వంపై బండి సంజయ్ ఫైర్



**హైదరాబాద్, ఆగస్టు12 :** బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావును రేవంత్ ప్రభుత్వం హౌస్ అరెస్ట్ (గృహ నిర్బంధం) చేయడంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ( తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బంజారాహిల్స్ పెద్దమ్మ గుడివద్ద హిందూ సంఘాలు నిర్వహించే కుంకుమార్చన కార్యక్రమానికి వెళ్లకుండా రామచంద్రరావును అడ్డుకోవడంపైనా ధ్వజమెత్తారు. పార్లమెంట్ సమావేశాల్లో బీజీగా ఉన్న బండి సంజయ్ ఈ విషయం తెలిసిన వెంటనే తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు ఇవాళ(మంగళవారం) ఓ ప్రకటన విడుదల చేశారు బండి సంజయ్ కుమార్.

**పెద్దమ్మ గుడికి హిందువులు పోతే తప్పేంది..**

"పెద్దమ్మ గుడికి హిందువులు పోతే తప్పేంది..? తెలంగాణ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి..? భాగ్యనగర్‌లో హిందూ సంఘాలను, బీజేపీ కార్యకర్తలందరినీ అరెస్ట్ చేయడం మూర?త్వం. ఒక పథకం ప్రకారమే కాంగ్రెస్ వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోంది. పెద్దమ్మ గుడిని కూల్చిన గూండాలను అరెస్ట్ చేయకుండా శాంతియుతంగా పూజలు నిర్వహించే హిందూ సంఘాల నాయకులను, కార్యకర్తలను అరెస్ట్ చేయడం దుర్మార్గం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఒక వర్గం ఓట్ల కోసం మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి కుట్రలు చేస్తోంది. ఒక వర్గం ఓట్ల కోసం హిందువుల మనోభావాలతో ఆటలాడుకుంటోంది. రాష్ట్ర ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే రాబోతున్నాయి' అని బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కుంకుమార్చనకు హిందూ సంఘాల పిలుపు..**

కాగా, ఇటీవల బంజారాహిల్స్ పెద్దమ్మ గుడి దగ్గర అక్రమ కూల్చివేతలపై పలువురు నేతలు ఆందోళన చేపట్టారు. కూల్చివేతలకు నిరసనగా పెద్దమ్మగుడి దగ్గర ఇవాళ(మంగళవారం) కుంకుమార్చనకు హిందూ సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ క్రమంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. హైదరాబాద్ పరిధిలో పలువురు బీజేపీ కార్పొరేటర్లను హౌస్ అరెస్ట్ చేశారు.

## ఏపీలో పరిశ్రమ ఏర్పాటు..



### కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 12:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కొత్త సెమీ కండక్టర్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను కేటాయిస్తూ కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. అలాగే ఈ యూనిట్లను ఒడిశా, పంజాబ్‌లో సైతం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అందుకోసం మొత్తం రూ.4,600 కోట్ల నిధులను కేటాయించింది. మంగళవారం న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ న్యూఢిల్లీలో సమావేశమైంది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో మహానగరంలో మెట్రో రైలు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అందులో భాగంగా లక్నో మెట్రో ఫేజ్ 1బి నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ఈ దశలో రూ. 5,801 కోట్ల వ్యయంతో 11.65 కిలోమీటర్ల మేర మెట్రో నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. అలాగే అరుణాచల్‌ప్రదేశ్‌లో 700 మెగావాట్ల హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు కింద రూ. 8,146 కోట్లు కేటాయించాలని భావించింది. దీనిని 72 నెలల్లో పూర్తి చేయాలని గడువు విధిస్తూ కేబినెట్ నిర్ణయించింది.

వార్తాతరంగాలు

బుధవారం 13 ఆగస్టు 2025

# కదం తొక్కిన గులాబీ పార్టీ

**యూరియ కొరత తీర్చాలని రైతుల పక్షాన డిమాండ్ చేసిన బిఆర్ఎస్ పార్టీ**



**సిద్ధిపేట:**యూరియ లేక తీవ్ర ఇబ్బంది పడుతున్న రైతులని నిరసన వ్యక్తం ఆర్డివో, ఎమ్మార్వో లకు వినతి పత్రం అందజేసిన బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు సకాలం లో యూరియ ఇవ్వలేక తీవ్ర ఇబ్బందులకు గురిజెస్తున్నట్లు, ఆందోళన లో ఉన్నట్లు సిద్ధిపేట నియోజకవర్గం లో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు కదం తొక్కరు. గత కెసిఆర్ ప్రభుత్వం లో యూరియ కోసం పడిగాపులు కాసే పరిస్థితి లేదు, సకాలంలో యూరియా పెట్టుబడి సహాయం ఇచ్చిన ఘనత కెసిఆర్ గారిదన్నారు.గత పెద్దేళ్ల క్రితం చెప్పులు లైన్ లో పెట్టి యూరియా కోసం రైతు లు క్యూ లైన్ లో ఉండే వారు అలాంటి పరిస్థితి నుండి పదేళ్ల లో యూరియ కొరత ఉందని ఏ ఒక్క రైతు అడిగిన పరిస్థితి లేదని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మళ్ళీ అదే పునరావృతం అయ్యిందని.. యూరియా లెక రైతు లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే కొరత తీర్చాలని డిమాండ్ చేసారు. సిద్ధిపేట అర్బన్ మండలం బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు యాదగిరి, బాలకృష్ణ రెడ్డి, పాక్స్ చైర్మన్ చింతల శ్రీనివాస్, కమలాకర్ రావు ఆధ్వర్యంలో ఆర్డివో గారికి వినతి పత్రం ఇచ్చారు.. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రారావు హౌస్ అరెస్టు



**హైదరాబాద్:**పెద్దమ్మ టెంపుల్ వద్ద అక్కడి ప్రజలు కుంకుమార్చన చేస్తే బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా నన్ను హౌస్ అరెస్టు చేయడం ఏంటి దీన్ని భారతీయ జనతా పార్టీ గా, హిందువులుగా పూర్తిగా ఖండిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు.మంగళవారం తెల్లవారు జామున ఓయూ పోలీసులు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ను తార్నాక లోని ఆయన నివాసం లో హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హిందూ కార్యక్రమాలను, హిందువుల పూజలను జరుపుకోనివ్వకపోవడం చాలా బాధాకరం.నాతో పాటు కొంతమంది బిజెపి కార్పొరేటర్ల ను,నాయకులను అరెస్టు చేశారు. బంజారాహిల్స్ లో ఎవరో సంస్థ బిజెపికి సంబంధం లేకుండా హిందూ కార్యక్రమాలు, పూజలు చేస్తుంటే బిజెపి నాయకులను అరెస్టు చేయడాన్ని బీజేపీ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. రాష్ట్రంలో కానీ, దేశంలో కానీ హిందువులకు సంబంధించిన ఏ కార్యక్రమమైనా చేసుకునే హక్కు హిందువులకు ఉంది. హిందువుల పూజలకు వెళ్ళవద్దు, గుళ్ళు కూల్చి వేస్తుంటే వ్యతిరేకించవద్దు అనే దోరణిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది.కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని నేను పూర్తిగా ఖండిస్తున్నానని అన్నారు.

# చందానగర్లో కాల్పుల కలకలం

**హైదరాబాద్:**చందానగర్లో కాల్పుల కలకలం రేగింది. షాప్ తెరిచిన 5 నిమిషాల్లోనే గ్యాంగ్ దోపిడీ చేసింది. ఖజానా జ్యువెల్లరీ దుకాణంలో దుండగులు దోపిడీకి పాల్పడ్డారు. ఎదురుతిరిగిన సిబ్బందిపై కాల్పులు జరిపారు. ఆరుగురు దుండగులు.. రెండు రౌండ్ల కాల్పులు జరిపారు. తుపాకీ కాల్పులతోనే సీసీ కెమెరాలను ధ్వంసం చేశారు. ఈ ఘటనలో డిప్యూటీ మేనేజర్ కాలికి గాయాలయ్యాయి. జహీరాబాద్ వైపు దొంగలు పారిపోయారు. దాంతో పోలీసులు .ఇల్లాల సరిహద్దులను అలర్ట్ చేసారు. పది ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసారు.

## సృష్టి ఫెర్టిలిటీ స్కాం కేసులో

# మరో కీలక పరిణామం



**హైదరాబాద్, ఆగస్టు :** సృష్టి ఫెర్టిలిటీ స్కాం కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసును సిట్‌కు అప్పగిస్తూ తెలంగాణ ప్రభుత్వం ) నిర్ణయం తీసుకుంది. ఇవాళ(మంగళవారం) ఈ కేసుకు సంబంధించిన విషయాలను హైదరాబాద్ నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ మీడియాకు వెల్లడించారు. సృష్టి కేసును సీసీఎస్ సిట్‌కి బదిలీ చేసినట్లు తెలిపారు. ఈ కేసులో 25 మంది నిందితులను అరెస్ట్ చేశామని వెల్లడించారు. సృష్టి కేసులో 8 FIR లు నమోదు చేశామని వివరించారు. ఓ కేసులో సృష్టి యాజమాన్యం బాధితులకు చనిపోయిన బిడ్డను చూపించారని చెప్పుకొచ్చారు. మరో కేసులో రూ.15 లక్షలు ఎక్కువగా ఇవ్వాలని సృష్టి యాజమాన్యం డిమాండ్ చేసిందని తెలిపారు డీసీపీ రష్మీ పెరుమాళ్. విశాఖపట్నంలో కూడా సరోగసీ పేరుతో మోసం చేశారని డీసీపీ రష్మీ పెరుమాళ్ పేర్కొన్నారు. బాధితులకు ఇచ్చిన బేబీ గర్ల్‌కి డీఎన్ఏ టెస్ట్ చేసి సరి పోల్చినప్పుడు ఈ వ్యవహారం బయట పడిందని వెల్లడించారు. ఈ కేసులో చాలామంది డాక్టర్ల ప్రమేయం ఉందని తెలిపారు. విశాఖపట్నంలోని డాక్టర్లు విద్యులత, రవిను అరెస్ట్ చేశామని పేర్కొన్నారు. వైజాగ్‌కి చెందిన డాక్టర్ విద్యులతతో పాటు డాక్టర్ రవి, డాక్టర్ ఉషను అరెస్ట్ చేశామని వివరించారు. సికింద్రాబాద్‌లో ఉన్న హాస్పిటల్‌ను కేవలం కన్సల్టెన్సీగా మాత్రమే వాడుకున్నారని గుర్తుచేశారు. ఇక్కడ %×ఎఫ్% పేరుతో శాంపిల్స్ తీసుకుంటున్నారని చెప్పారు. మిగతా సరోగసీ ప్రాసెస్ అంతా వైజాగ్‌లో చేస్తున్నారని తెలిపారు. ఈ కేసులో ఇప్పటివరకు 25 మందిని అరెస్ట్ చేశామని వెల్లడించారు డీసీపీ రష్మీ పెరుమాళ్.

వీరిలో చాలామంది మహిళలు ఉన్నారని... మహిళా నిందితుల్లో చాలామంది అండాలు అమ్ముకున్న వారు ఉన్నారని, సరోగసీ తల్లులుగా నటించిన వాళ్లు ఉన్నారని తెలిపారు. ఎవరైనా దంపతులు సరోగసీ కోసం అప్రోచ్ అవగానే.. వాళ్లకు కొన్నిరోజుల తర్వాత ఒక ఫేక్ అల్ట్రా స్కాన్ రిపోర్ట్ పంపుతారని చెప్పుకొచ్చారు. సరోగసీ పద్ధతిలో మీకు పుట్టబోయే పాప స్కానింగ్ రిపోర్ట్ అని చెబుతారని అన్నారు. అదే సమయంలో డాక్టర్ నమ్రత ఏజెంట్లు ఓ గర్భిణిని వెతికిపెడతారని తెలిపారు. 9 నెలల తర్వాత వైజాగ్‌లో డెలివరీ చేసి.. ఆ శిశు వును సరోగసీ ద్వారా పుట్టిన పాప అని చెప్పి దంపతులకు అప్పగిస్తారని నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ పేర్కొన్నారు.

## రాజగోపాలరెడ్డి పదవికి

# అడ్డుకుంటున్నెదవరు..



**నల్గొండ, ఆగస్టు 12:**కాంగ్రెస్ అధిష్ఠానం నాకిచ్చిన మంత్రిపదవి హామీని అమలుచేయకుండా రాష్ట్ర ముఖ్యనేతలు అడ్డుకుంటూ, అవమానిస్తున్నారు. వాస్తవాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియా ద్వారా ప్రజలకు వివరించినందుకు ధన్యవాదాలు' అని మును గోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. తనకు మంత్రి పదవి ముఖ్యం కాదని.. ప్రజలకిచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కార్ అమలు చేయాలని కోరా రు.అవినీతిరహిత పాలన అందించాలం టూ సోమవారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చిన మాట నిజమేనని డిప్యూ టీ సీఎం భట్టి విక్రమార్క ఓ న్యూస్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్న అం శంపై రాజగోపాల్‌రెడ్డి స్పందించారు. తనకు మంత్రి పదవి రాకుండా కొందరు నేతలు అడ్డుకుంటున్నారనే వాస్తవాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బయటపెట్టారని తెలిపారు.తెలంగాణ సమాజ ఆకాంక్షలను నెరవేర్చేలా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉండాలని తాను ఆశిస్తున్నట్టు రాజగోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. గత కొన్నిరోజులుగా రాజగోపాల్‌రెడ్డి మంత్రి పదవి అంశం తెలంగాణ రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. సీఎం రేవంత్‌రెడ్డిపై ఆయన పలుమార్లు విమర్శలు కూడా చేశారు.

**పార్టీ వేటు తప్పదా**

మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి బిగ్ షాక్ తగిలింది. సీఎం రేవంత్‌రెడ్డిని పదేపదే టార్గెట్ చేస్తూ విమర్శలు చేస్తున్న రాజగోపాల్ రెడ్డిని పార్టీలో నుంచి పంపేందుకు రంగం సిద్ధం అయినట్లుగా తెలుస్తోంది. తాజాగా సీఎం రేవంత్‌రెడ్డితో పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ భేటీ అయ్యారు. ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ రిజర్వేషన్ల అంశాలతో పాటుగా ప్రధానంగా రాజగోపాల్ వ్యవహారంపై సీఎం చర్చించినట్లుగా తెలుస్తోంది. రాజగోపాల్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకునే ప్లాన్‌లో అధిష్ఠానం ఉన్నట్లు సమాచారం.అటు సీఎం రేవంత్‌రెడ్డిపై కోమటిరెడ్డి బహిరంగంగా చేసిన విమర్శలపై పార్టీ హైకమాండ్‌కు కూడా నివేదికలు వెళ్లాయి. ఏఐసీసీ కూడా ఈ విషయంపై ఆరా తీసినట్లు తెలుస్తోంది.పార్టీ అంతర్గత వ్యవహారాలను బహిరంగంగా చర్చించడం సరికాదని క్రమశిక్షణ కమిటీ భావిస్తోంది. పార్టీకి నష్టం జరగకుండా ఈ అంశాన్ని సామరస్యంగా పరిష్కరించుకోవాలని అధిష్ఠానం చూస్తున్నట్లు సమాచారం. అయితే రాజగోపాల్ రెడ్డిపై క్రమశిక్షణ కమిటి వేటు వేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇక తనకు మంత్రి పదవి రాకపోవడంపై రాజగోపాల్ రెడ్డి అసంతృప్తిగా ఉన్నారని, అందుకే సొంత పార్టీ నేతలపై విమర్శలు చేస్తున్నారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ హైదరాబాద్ వచ్చినప్పుడు రాజగోపాల్ రెడ్డి ఆయనతో భేటీ అయ్యారు. ఈ భేటీ రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది. ఇప్పటికే ఎంపీ మల్లు రవి కూడా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డితో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో చేరేటప్పుడు తనకు మంత్రి పదవి ఇస్తామని పార్టీ నాయకత్వం హామీ ఇచ్చిందని, అయితే ఆ హామీని రాష్ట్ర ముఖ్య నేతలు అడ్డుకుంటున్నారని రాజగోపాల్‌రెడ్డి ఆరోపిస్తున్నారు. ఇటీవల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా హైకమాండ్ రాజగోపాల్ రెడ్డికి పదవిపై హామీ ఇచ్చిన మాట వాస్తవేమేనని కానీ అది కేబినెట్ కూర్పులో కుదరలేదన్నారు. దీనిపై రాజగోపాల్ రెడ్డి డిప్యూటీ సీఎంకు ధన్యవాదాలు తెలుపుతూ ట్వీట్ చేశారు.సీఎం రేవంత్‌రెడ్డి పదేళ్లు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని చేసిన వ్యాఖ్యలను రాజగోపాల్ రెడ్డి బహిరంగంగా ఖండించారు. ముఖ్యమంత్రి ఎవరు అనేది పార్టీ అధిష్టానం నిర్ణయిస్తుందని, ఇలాంటి వ్యాఖ్యలు పార్టీ విధానాలకు విరుద్ధమని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే, ప్రతిపక్షాలపై సీఎం ఉపయోగించే భాషను మార్చుకోవాలని కూడా సూచించారు.

# బాలరాజు బాటలో అబ్రహాం...




**మహబూబ్ నగర్, ఆగస్టు 12:** తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో ఉన్న అలంపూర్ నియోజకవర్గం ఎప్పుడు రాజకీయ మ లుపులో ప్రత్యేకతను చాటుకుంటూనే వ స్తుంది. మాజీ ఎమ్మెల్యే అబ్రహం ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉన్నప్పటికీ తన అ నుచర వర్గం మాత్రం బిజెపి వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు బిజెపి దక్షిణాది రాష్ట్రాల్లో తన వశం చేసుకోవాలన్న లక్ష్యంతో ముందుకు వెళు తు ఆంధ్రప్రదేశ్లో ఇప్పటికే పొత్తులో భాగంగా అధికారంలోకి రాగా తెలంగాణ రాజకీయా ల వైపు పాగా వేయాలని అడుగులు వే స్తుంది. టిఆర్ఎస్ పార్టీలో పోటీ చేసి స్వల్ప మెజారిటీతో ఓడిపోయిన వారితోపాటు కాంగ్రెస్ లో ఉన్న అసంతృప్తి నా యకులను ఆకర్షించేందుకు పావులను కదుపుతుంది. అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వ ల బాలరాజు ఇప్పటికే బి ఆర్ఎస్ పా ర్టీని వీ డి బిజెపి పార్టీలోకి చేరగా గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొంది తన ప్రజా బలాన్ని ఆకర్షించే నేతగా అబ్రహం ఏదిగారు. గత ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ నుండి టికెట్ ని ఆశించి తీవ్రంగా శ్రమించిన ఆయనకు విజేయుడు రూపంలో అదృష్టం చేజారింది. నువ్వా నేనా అంటూ ఉద్రిక్త భరితంగా చివరి వరకు టికెట్ వస్తుందని ఆశించిన ఆయనకు చల్లా వెంకట్రామిరెడ్డి ఆశీస్సు లు కోల్పోయి టికెట్టు దగ్గకపోవడంతో ఆ యన భంగపడ్డారు. దీంతో వెంటనే తనని కాదని పార్టీ టికెట్ ఇచ్చిన విజేయుడు ను ఓ డించేందుకు ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎ మ్మెల్యే సంపత్ కుమార్ గెలుపు కోసం చే తులు కలిపి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో స్వల్ప మెజా ర్టీతో ఓడిన సంపత్ కుమార్ వద్ద క్రమంగా ప్రత్యక్ష రాజకీయాలకు ఆయన దూరంగా ఉంటున్నారు. క్రమంగా పార్టీ కార్యక్రమాలు సభలు సమావేశంలో హాజరు కావడం లేద ని ప్రచారం లో ఉంది. తన రాజకీయ జీవితంలో తన వారసుడు మమకమైె తన వెను క ఉండి చూసుకున్న తన కొడుకును తన రా జకీయ వారసుడిగా ప్రజలకు పరిచయం చే యాలనుకున్న తరుణంలో బి ఆర్ ఎస్ పార్టీ తనకు టికెట్ ఇవ్వకపోవడంతో తన కొడుకు రాజకీయ జీవితం ఎలాగైనా చక్క పెట్టాలన్న ఆలోచనతో బిజెపిలోకి అడుగులు పెట్టేందు కు యోచిస్తున్నట్లు తన సన్నిత వర్గాల ద్వా రా తెలిసింది.ఇప్పటికే బిజెపి ముఖ్య నాయకులతో సంప్రదింపులు జరిగినట్లు ప్రచార సైతం జోరుగా వినిపిస్తోంది. అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బిజెపిలోకి అడుగుపెట్టిన వెంటనే సాధ్య అసా ధ్యాలపై పరిస్థితులను అంచనా వేసి ముం దుకు వెళ్లే ఆలోచనలో ఉన్నట్లు స్పష్టమవుతుంది. పరోపక్క తను పార్టీ మారుతున్నట్లు లీకులు ఇచ్చిన వెంటనే తనను కాంగ్రెస్ పా ర్టీ బుజ్జగిస్తుందా అన్న ఆశతో కూడా ఉన్నట్లు తెలుస్తోంది.కాబోయే స్థానిక సం స్థల ఎన్నికల్లో తన కుమారుడికి క్రియాశీల పదవి ఇస్తారని ఆశతో ఉన్నట్టు ప్రచారం జోరుగా వినిపిస్తుంది. పేదల డాక్టర్ గా, వివాదరహితుడిగా ఉన్న డాక్టర్ అబ్రహం 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా, 2018లో బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యేగా గెలుపొందారు. నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో అబ్రహం అనుచరులు, అభిమానులు రాజకీయంగా తగిన నిర్ణయం తీసుకోవాలని అబ్రహం పై ఒత్తిడి చేస్తున్నట్లు తెలుస్తోంది. పలు మండలాల నాయకులు మంతనాలు చేస్తుండ దంతో వేచి చూద్దాం అన్న ధోరణిలో మాజీ ఎమ్మెల్యే ఉన్నట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో నడిగడ్డకు చెందిన బీజేపీ ముఖ్య నేతలు రంగంలోకి దిగి అబ్రహంను బీజేపీలోకి రావలసిందిగా ఆహ్వానించినట్లు తెలుస్తోంది.స్థానిక సంస్థల ఎన్నికల లోపు నిర్ణయం తీసుకోవాలని కొంతమంది సూచిస్తుంటే.. మరి కొంతమంది స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత నిర్ణయాలు తీసుకుంటే బా గుంటుంది అని మరి కొంతమంది మాజీ ఎమ్మెల్యేకు సూచిస్తున్నట్లు సమాచారం. మొత్తం పైన డాక్టర్ అబ్రహం భారతీయ జనతా పార్టీలోనే చేరే అవకాశాలు ఉన్నాయని నియోజకవర్గంలో జోరుగా ప్రచారంజరుగుతోంది.

## తెలంగాణ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నంకు

# గొల్ల కురుమల సమస్యపై వినతి పత్రం

**అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్**



**భీమారం:**ఈరోజు హైదరాబాద్ మినిస్టర్స్ క్వాటర్స్ లో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు గొల్ల కురుమల ఆర్థిక అభివృద్ధి 42 బిసి రిజర్వేషన్లు అమలుపరచాలని సమస్యపై వినతి పత్రం అందజేసిన తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ ఇస్తూ ఆయన మాట్లాడుతూ నూతన జిల్లాలు ఏర్పడిన తర్వాత సహకార సంఘాలను విభజన చేసి సహకార సంఘాలకు ఎన్నికలు జరపాలని చిన్నాభిన్నమై వృత్తిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తగిన న్యాయం చేయాలని గొర్రెలు మేకలు బర్రెలు 80% సబ్సిడీతో లోన్లు మంజూరు చేయాలని. పాడి పశువులు గొర్రెలు మేకలను అడవిలో మేపుకొనుటకు హక్కులని కల్పించాలని ప్రమాదవశాత్తు మరణించిన జీవాలకు గొర్రెలకు మేకలకు పాడి పశువులకు నష్టపరిహారం ఇవ్వాలని చదువుకున్న యువతి యువకులకు పశుసంవర్ధక శాఖలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పాల ఉత్పత్తి అభివృద్ధి చెందడానికి మినీ పాల డైరీలకు 80% సబ్సిడీ ఇవ్వాలని 50 సంవత్సరాలు దాటిన వృద్ధులకి 5000 రూపాయల పింఛన్ ఇవ్వాలని ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరులకు 15 లక్షల ప్రమాద బీమా ఇవ్వాలని బిసి 42% రిజర్వేషన్ త్వరగా అమలుపరచాలని స్థానిక ఎన్నికల్లో జెడ్పిటిసి ఎంపిటిసి సర్పంచుల మరియు విద్యా ఉద్యోగాల్లో బీసీలకు ప్రాధాన్యత కల్పించాలని మండలానికి ఒక వారసంత నియోజకవర్గానికి ఒక్క కమ్యూనిటీ హాల్ జిల్లాకు ఒక మానస విక్రియ కేంద్రం కేటాయించ లని వినతి పత్రం అందజేశారు అనంతరం బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు సానుకూలంగా స్పందించి తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లి గొల్ల కురుమల సమస్యలపై తగిన న్యాయం చేస్తామని అన్నారు సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు సౌధాని భూమయ్య యాదవ్ ఎం కె రాజేష్ తదితర పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో దంచికొడుతున్న వర్షం..

**నిండుకుండల్లా ప్రాజెక్టులు**

**హైదరాబాద్, కర్నూలు, ఆగస్టు12 :** తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ తెలంగాణలలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో జలాశయాలు జలకళను సంతరించుకున్నాయి. వరద నీరు పొటెత్తుతుండటంతో పలు ప్రాజెక్ట్‌ల గేట్లు తెరిచారు. హిమాయత్ సాగర్, శ్రీరాంసాగర్, మూసీ ప్రాజెక్టు, జూరాల ప్రాజెక్టు, శ్రీశైలం జలాశయాల్లో భారీగా వరద ప్రవహిస్తోంది. ఈ ప్రాజెక్టుల దగ్గర ప్రస్తుత నీటి పరిస్థితి ఇలా ఉంది.


**హైదరాబాద్‌లోని జంట జలాశయాలకు వరద ఉధృతి..**

హైదరాబాద్‌లోని జంట జలాశయాలకు వరద ఉధృతి పెరిగింది. ఉస్మాన్ సాగర్ ఇన్ ఫ్లో 1800 క్యూసెక్కులు నీటికి చేరుకుంది. ఐదు గేట్ల ద్వారా మూడు అడుగుల మేర నీటిని కిందకు అధికారులు విడుదల చేశారు. మూసీకి వరద ప్రవాహం పెరగటంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. బండ్లగూడ జాగిర్, బాపూ ఘాట్, జియాగూడ, పురానాపూల్, చాదర్‌ఘట్, గోల్నాక, ముసరాంబాగ్ పరివాహక ప్రాంతాల్లో అలర్ట్ కొనసాగుతోంది. అయితే, జియాగూడ, పురానాపూల్ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. మోటార్ల సహాయంతో నీళ్లను హైడ్రా సిబ్బంది తొలగిస్తున్నారు.

# ఎల్బీనగర్ లో గ్యాంగ్ వార్

**హైదరాబాద్:**ఎల్బీ నగర్ లో విద్యార్థులు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. శుక్రవారం రోజు జరిగిన ఘటన, ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కొట్టుకున్న వాళ్లంతా అవినాష్ కాలేజి విద్యార్థులు. తరుచు గోడవలతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఒక గ్యాంగ్ పై మరో గ్యాంగ్ దాడి చేసుకొని దృశ్యాలు..సిసి ఫోటేజ్ లో రికార్డ్ అయ్యాయి. గ్యాంగ్ వార్ పై ఎల్బీనగర్ పోలీసులు కేసులు నమోదు చేసారు. మొత్తం 15మందిపై ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు

# సాగర్ లో పెరిగిన వరద పోటు




**నల్గొండ:**నల్లగొండ జిల్లా పరిధిలోని నాగార్జునసాగర్ ప్రాజెక్టు వచ్చే వరద ఉధృతి పెరిగింది. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి సాగర్ జలాశయానికి 1 లక్షా 73 వేల 581 క్యూసెక్కుల వరద నీరు ఇన్ ఫ్లో రూపంలో వస్తుండగా.. ఔట్ ఫ్లో రూపంలో 1 లక్షా 6 వేల 717 క్యూసెక్కుల వరద బయటకు వెళ్తుంది. ఇందులో డ్యామ్ 8 క్రస్ట్ గేట్ల ద్వారా 64 వేల 296 క్యూసెక్కులు, కుడి –ఎడమ కాలువ, పవర్ జనరేషన్ అంతా ఔట్ ఫ్లో గా పరిగణిస్తారు. ఇక సాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులకుగాను.. ప్రస్తుతం 589.40 అడుగులకు చేరింది. అలాగే.. డ్యామ్ పూర్తి నీటి సామర్థ్యం 312 టీఎంసిలకు గాను గానూ.. ప్రజెంట్ 310.2522 టీఎంసీ లుగా ఉంది. కృష్ణ బేసిన్ ఎగో ప్రాంతాల్లో వరద పెరగడంతో ఆ మీరంతా శ్రీశైలం ప్రాజెక్టు మీదుగా ఉన్న నాగార్జునసాగర్ కు వచ్చి చేరుతుంది. అందుకు తగ్గట్టే క్రస్టిగేట్ల ఆపరేషన్ ఉంటుందని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు. .

# సినిమా





## కారు వివాదంపై స్పందించిన నిధి అగర్వాల్



హరిహర వీరమల్లు కథానాయిక నిధి అగర్వాల్ తాజాగా ఒక అనుకోని వివాదంలో చిక్కుకుంది. ఇటీవల భీమవరంలో ఒక స్టోర్ ప్రారంభోత్సవానికి వెళ్లిన సందర్భంగా ఆమె ప్రభుత్వ వాహనంలో ప్రయాణిస్తూ కనిపించడం చర్చనీయాంశంగా మారింది. ఆ వీడియో ఈ రోజు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఇది అధికార దుర్వినియోగం కాదా.. పవన్ కళ్యాణ్ పక్కన కథానాయికగా నటిస్తే.. ప్రభుత్వ వాహనంలో తిరగనిస్తారా అంటూ సోషల్ మీడియాలో విమర్శలు మొదలయ్యాయి. ముఖ్యంగా వైసీపీ వాళ్లకు ఈ వీడియో ఆయుధంగా మారింది. ఈ వీడియో వైరల్ అయిన నేపథ్యంలో నిధి అగర్వాల్ స్పందించింది. తన పేరుతో ఒక ప్రెస్ నోట్ రిలీజ్ చేసింది. తనకు ప్రభుత్వం ఈ వాహనం సమకూర్చలేదని.. ఈవెంట్ నిర్వాహకులే ఆ వాహనం ఇచ్చి పంపారని ఆమె వెల్లడించింది. దీనికి ప్రభుత్వానికి సంబంధం లేదని స్పష్టం చేసింది. 'ఇటీవల భీమవరంలో ఓ స్టోర్ ప్రారంభోత్సవానికి వెళ్లిన సందర్భంగా జరిగిన పరిణామాలపై సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వార్తలు నా దృష్టికి వచ్చాయి. ఈ విషయంలో నేను స్పష్టత ఇవ్వాలనుకుంటున్నా. ఈవెంట్ నిర్వాహకులు నా కోసం ఏర్పాటు చేసిన వాహనం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానిది. అందులో నా పాత్ర ఏమీ లేదు. ప్రభుత్వ అధికారులే నా కోసం వాహనాన్ని పంపినట్లు రాస్తున్నారు. అవి నిరాధారమైన వార్తలు. ఈ విషయంలో నాకెలాంటి సంబంధం లేదు. ప్రభుత్వ అధికారులెవరూ నాకు ఎలాంటి వాహనం పంపలేదు. నా అభిమానులకు వాస్తవాలను చెప్పడం నా బాధ్యత. ప్రతి విషయంలోనూ ప్రేమ, సహకారం అందిస్తున్న అభిమానులకు థ్యాంక్స్" అని నిధి స్పష్టం చేసింది.

## కూలీ టికెట్ రేట్ల మీద హాట్ డిస్కషన్



తెలంగాణలో కూలీ టికెట్ రేట్ల గురించి పెద్ద డిస్కషన్ జరుగుతోంది. ఇంకా అధికారిక జీఓ బయటికి రానప్పటికీ ఏ క్షణంలోనైనా వచ్చే సూచనలున్నందున దాంట్లో వివరాలు లీకుల రూపంలో చక్కర్లు కొడుతున్నాయి. వాటి ప్రకారం నైజాం మల్టీప్లెక్సుల్లో కూలి చూడాలంటే 350 నుంచి 453 రూపాయల దాకా చెల్లించుకోవాలనే వార్త మూవీ లవర్స్ గుండెల్లో బాంబులు పేలుస్తోంది. ఇదే కూలి చెన్నైలో దీంట్లో సగం రేట్ కే అందుబాటులో ఉండటం గమనార్హం. ఒకే కార్పొరేట్ మల్టీప్లెక్సులోనే రెండు నగరాల్లో వేర్వేరు ధరలు ఉండటం పట్ల సినీ ప్రియులు భగ్గుమంటున్నారు. వార్ 2 సైతం ఇంచుమించు ఇదే స్ట్రాటజీ పాటించనుందని సమాచారం. ఈ వార్తల్లో ఎంతవరకు నిజం ఉన్నదో తెలియాలంటే అధికారిక జీఓ బయటకి రావాల్సిందే. ప్రాక్టికల్‌గా చూస్తే రెండు డబ్బింగ్ సినిమాలే. ఒరిజినల్ వెర్షన్లు కాదు. జూనియర్ ఎన్టీఆర్, నాగార్జునలు నటించి స్వంతంగా డబ్బింగ్ చెప్పినంత మాత్రాన స్ట్రెయిట్ అయిపోవు. ఆ మాటకొస్తే వార్ 2 మొదటి టార్గెట్ హిందీ ఆడియన్స్. కూలి ఫస్ట్ ప్రిఫరెన్స్ తమిళనాడు ప్రేక్షకులు. అలాంటిది ఏపీ తెలంగాణలో మాత్రమే ఇంత ప్రేమ ఎందుకు చూపించాలనేది సగటు అభిమానుల ప్రశ్న. ఆంధ్రప్రదేశ్ నుంచి ఇంచుమించు ఇదే హైక్ రావొచ్చనే ప్రచారం జోరుగా ఉంది. ఇలా జరగడం ఇదే మొదటిసారి కాదు. ఐ నుంచి భారతీయుడు 2 దాకా ఎన్నోసార్లు ఇలా పెంపులు తెచ్చుకుని వసూళ్లు చేసుకున్న దాఖలాలు చాలా ఉన్నాయి. తెలుగు సినిమాలు తమిళనాడు, కేరళకు వెళ్ళినప్పుడేమో మనకు సరిపడా థియేటర్లు ఇవ్వడానికి అక్కడి డిస్ట్రిబ్యూటర్ సవాలక్ష కారణాలు చెప్పి తగ్గిస్తారు. చిరంజీవి నుంచి కిరణ్ అబ్బవరం దాకా అందరూ ఈ సమస్యను ఫేస్ చేశారు. కానీ ఎవరూ ఏం చేయలేని పరిస్థితి. కానీ మన దగ్గర మాత్రం రజని, సూర్య, విక్రమ్ హీరో ఎవరైనా సరే హైకులు ఇవ్వడానికి ముందు ఉంటామనేది ప్రేక్షకుల ఆవేదన. ఇది వ్యాపారం, ఎవరి ఇష్టం వారిదని చెప్పడానికి లేదు. సినిమా బాగుంటే ఎలాంటి పెంపులు లేకపోయినా రంగస్థలం లాంటి సినిమాలు చరిత్ర సృష్టించాయి. అలాంటి రోజులు మళ్ళీ ఎప్పటికి వచ్చేనో.

## ఒక్కరైనా 10 కోట్లు సంపాదించారా?



తమ వేతనాలు 30 శాతం పెంచాలంటూ సినీ కార్మికులు చేస్తున్న సమ్మె టాలీవుడ్‌ను తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టింది. ఈ సమ్మె వల్ల గత కొన్ని రోజులుగా షూటింగ్స్ ఆగిపోయాయి. ఇప్పటికే సినిమా సక్సెస్ రేట్ తగ్గిపోయి.. నష్టాలు పెరిగిపోయి తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న నిర్మాతలు.. ఇప్పుడిలా జీతాలు పెంచితే అది మోయలేని భారం అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే సమయంలో మూడేళ్లుగా జీతాలు పెంచని నేపథ్యంలో పెరుగుతున్న ధరల మధ్య తామెలా బతకాలని కార్మికులు అంటున్నారు. ఈ నేపథ్యంలో మధ్యే మార్గంలో ఫిలిం ఛాంబర్ కొన్ని ప్రతిపాదనలు చేయగా.. దాని మీద అంగీకారం కుదరట్లేదు. ఈ పరిస్థితుల్లో టాలీవుడ్లో చిన్న నిర్మాతలు కలిసి ఒక ప్రెస్ మీట్ పెట్టారు. ఇందులో హనుమాన్ ప్రొడ్యూసర్ చైతన్య నిర్మాతల దీన స్థితి గురించి మాట్లాడారు. కొవిడ్ తర్వాత నిర్మాతల పరిస్థితి దుర్భరంగా మారిందని.. లాభాలు అందుకుంటున్న సినిమాలు బాగా తగ్గిపోయాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండేళ్లలో పరిస్థితి మరి ఇబ్బందికరంగా మారిందని.. ఈ రెండేళ్లలో రూ.10 కోట్లకు పైగా లాభం అందుకున్న ఒక్క నిర్మాతను అయినా చూపించండి అంటూ ఆమె సవాలు విసిరారు. తాము ఐటీ శాఖకు సమర్పించే పుస్తకాలన్నీ తీసుకొస్తానని.. మిగతా నిర్మాతలవీ చూడాలని.. ఎవ్వరైనా పది కోట్లకు మించి లాభం సంపాదించారేమో చూడాలని ఆమె అన్నారు. డబ్బులు తీసుకెళ్లి మరే రంగంలో పెట్టుబడిగా పెట్టినా గ్యారెంటీ ఉంటుందని.. భూమి మీద పెడితే మంచి రిటర్న్ వస్తాయని.. కానీ సినీ రంగంలో మాత్రం పెట్టిన డబ్బులకు గ్యారెంటీ లేదని ఆమె అన్నారు. అయినా సరే సినిమా మీద ఇష్టంతోనే ఇండస్ట్రీలో కొనసాగుతున్నామన్నారు.

## మల్టీస్టారర్లకు షాకిస్తున్న చిన్న సినిమా



అదేంటి రెండు అతి పెద్ద మల్టీస్టారర్స్ నువ్వా నేనా అని తలపడుతుంటే మధ్యలో చిన్న సినిమా ప్రస్తావన ఏమనుకుంటున్నారా. వివరాలు చూస్తే మీకూ ఆశ్చర్యం కలుగుతుంది. కాకపోతే ఇది మన రాష్ట్రంలో కాదులెండి. వెస్ట్ బెంగాల్ లో ఆగస్ట్ 14న ధూమ్ కేతు అనే బెంగాలీ మూవీ రిలీజవుతోంది. ఇది ఇప్పటికే పలుమార్లు వాయిదా పడి ఎట్టకేలకు మోక్షం దక్కించుకుంటోంది. మాములుగా హృతిక్ రోషన్, జూనియర్ ఎన్టీఆర్, రజనీకాంత్ లాంటి వాళ్ళు రేస్ లో ఉన్నప్పుడు వేరే వాళ్ళు క్లాష్ కి రిస్కు చేయరు. కానీ ధూమ్ కేతు ప్రొడ్యూసర్లు సై అంటే సై అని ప్రకటన ఇచ్చి బుకింగ్స్ మొదలుపెట్టేశారు. ట్విస్ట్ ఏంటంటే ధూమ్ కేతు ఇప్పటిదాకా 18 వేలకు పైగా టికెట్లు అమ్మగా వార్ 2 దీనికన్నా చాలా వెనుకబడి కేవలం 5 వేల టికెట్లను దాటింది. ఇక కూలి గురించి చెప్పాల్సిన పని లేదు. సింగల్ డిజిట్ లోనే ఉంది. అయితే ఈ ట్రెండ్ కేవలం పశ్చిమ బెంగాల్ కు మాత్రమే పరిమితం. పరిస్థితి గమనించిన యష్ రాజ్ ఫిలింస్ ధూమ్ కేతుకి అదనంగా కొన్ని థియేటర్లు, షోలు ఇవ్వడానికి అంగీకరించిందట. ఇక్కడ అసలైన ట్విస్ట్ మరొకటి ఉంది. ధూమ్ కేతు కొత్త సినిమా కాదు. పది సంవత్సరాల క్రితం మొదలై 2017లో షూటింగ్ పూర్తి చేసుకుంది. కాకపోతే ల్యాబ్ లో మగ్గుతూ ఇన్నేళ్ల తర్వాత మోక్షం దక్కించుకుంది. ఈ పరిణామం పట్ల బెంగాలీ ట్రేడ్ సైతం ఆశ్చర్యం వ్యక్తం చేస్తోంది. మాములుగా ఇలాంటి ఆలస్యమైన సినిమాలకు క్రేజ్ ఉండదని, అందుకే బిజినెస్ ఆఫర్లు తక్కువగా ఉంటాయని, కానీ స్టార్ క్యాస్టింగ్ వల్ల ధూమ్ కేతుకి హైప్ వచ్చిందని అభిప్రాయపడ్డారు. కొన్ని విచిత్రాలు ఇలాగే ఉంటాయి.

## 300 కోట్లు సాధ్యమేనా నరసింహా



మహావతార్ నరసింహ సినిమా టైటిల్ కు తగ్గట్టే ఉగ్ర నరసింహావతారం చూపిస్తోంది. ఒకపక్క బ్రేక్ ఈవెన్లు కాక బడా ప్రొడ్యూసర్లు తలలు పట్టుకుంటే ఒక యానిమేషన్ మూవీ ఈ స్థాయిలో విధ్వంసం సృష్టించడం ఎవరూ ఊహించలేదు. నిన్నటితో రెండు వందల కోట్ల క్లబ్బులో అడుగులు పెట్టిన ఈ చిత్రం నెక్స్ట్ టార్గెట్ గా ట్రిపుల్ సెంచరీని పెట్టుకుంది. అయితే టచ్ కావడం కొంచెం కష్టంగానే ఉంది. ఎందుకంటే గురువారం ఒకే రోజు వార్ 2, కూలీ రెండూ రిలీజ్ కాబోతున్నాయి. ఇప్పటికే ఉన్న అంచనాల దృష్ట్యా వీటికి థియేటర్లు సర్దడమే ఎగ్జిబిటర్లకు మహా కష్టంగా ఉంది. అలాంటిది పాత సినిమాలు కొనసాగించే సీన్ లేదు. మెయిన్ సెంటర్స్ మినహాయించి తక్కువ స్క్రీన్లు అందుబాటులో ఉన్న బిసి కేంద్రాల్లో మహావతార్ నరసింహకు సెలవు ఇవ్వక తప్పదు. వీకెండ్ బుకింగ్స్ ఇప్పటికీ స్ట్రాంగ్ గా ఉన్నాయని, మూడో వారం వీకెండ్ లో కూడా టికెట్లు దొరకని పరిస్థితి మాములుగా పుష్ప లాంటి ప్యాన్ ఇండియా సినిమాలకు చూస్తామని, కానీ మహావతార్ నరసింహ వాటికి ధీటుగా నిలుస్తోందని ట్రేడ్ టాక్. ఇప్పటికీ చూడకుండా మిస్సయిన వాళ్ళు ఎట్టి పరిస్థితుల్లో థియేటర్లోనే ఎక్స్ పీరియన్స్ కావాలని వారాంతం టికెట్ల కోసం ఎదురు చూస్తున్నారు. హైక్ లేకుండా సాధారణ ధరలకే అమ్మడం నిర్మాతలకు సానుకూలంగా మారింది. లెక్కల సంగతి పక్కనపెడితే యునానిమస్ టాక్ తో దూసుకుపోయిన మహావతార్ నరసింహ ఫిలిం మేకర్స్ కు ఒక లెసన్ లాంటిది. కంటెంట్ బాగుంటే జనం ఎంతగా నెత్తి మీద పెట్టుకుని చూస్తారనడానికి ఇంత కన్నా ఉదాహరణ అక్కర్లేదు.

## విడాకుల రూమర్స్ వేళ.. హన్సిక పోస్ట్ వైరల్..



టాలీవుడ్ అందాల నటి హన్సిక తన భర్త సోహైల్‌తో విడాకులు తీసుకుంటుందంటూ కొద్ది రోజులుగా రూమర్స్ వస్తున్నాయి. తన భర్తతో ఆమెకు పడటం లేదని అందుకే వేరుగా ఉంటోందని పుకార్లు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కొద్ది రోజుల క్రితం హన్సిక తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా నుంచి తమ పెళ్లి ఫోటోలను డిలీట్ చేసింది. తాజాగా ఆమె విడాకుల రూమర్స్ వస్తున్న వేళ సోషల్‌మీడియా ఆమె పెట్టిన పోస్ట్ వైరల్ అవుతోంది. హన్సిక ఆగస్టు 9న పుట్టినరోజు జరుపుకుంది. ఈ నేపథ్యంలో ఆమెకు సోషల్‌మీడియాలో కుటుంబసభ్యులు, సన్నిహితులు, అభిమానులు పెద్దఎత్తున విషెస్ తెలిపారు. వాటికి హన్సిక స్పందిస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో స్టోరీ పెట్టింది. "ఈ సంవత్సరం నాకు అడగకుండానే ఎన్నో పాఠాలు నేర్పించింది. నాలో నాకే తెలియనంత బలం ఉందని తెలియజేసింది. ఈ పుట్టినరోజున మీ అందరి శుభాకాంక్షలతో నా హృదయం ఉప్పొంగింది. చాలా ప్రశాంతంగా ఉంది. ఒక్కోసారి చిన్న విషయాలు కూడా ఆనందాన్నిస్తాయి. ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు" అని పోస్ట్ చేసింది. దీంతో మరోసారి హన్సిక విడాకుల గురించి సోషల్‌మీడియాలో చర్చ ప్రారంభమైంది. 2022లో హన్సిన తన చిన్ననాటి స్నేహితుడైన సోహైల్‌ను వివాహం చేసుకుంది. కాగా, సోహైల్‌కి ఇది రెండో పెళ్లి. మొదటి పెళ్లికి హన్సిక హాజరైంది కూడా. అయినా కూడా సోహైల్ మొదటి భార్యతో విడాకులు తీసుకోవడంతో హన్సిక అతడికి మరింత చేరువైంది. ఆ తర్వాత వీళ్లిద్దరూ పెళ్లి చేసుకున్నారు. 'లవ్ షాదీ డ్రామా' పేరుతో వీళ్ల పెళ్లిని డాక్యుమెంటరీగా విడుదల చేశారు.



# క్రీడలు



## ఐసీసీ టోర్నీ సెప్టెంబర్ 30న ప్రారంభం కానున్న టోర్నీ




ఈసారి భారత్ ఓ విశేషమైన క్రీడా వేడుకకు వేదిక కానుంది. మహిళల వన్డే క్రికెట్ ప్రపంచకప్‌కు భారత్ ఆతిథ్యం ఇస్తోంది. ఇంకా 50 రోజుల్లో ఈ మెగా టోర్నమెంట్ ప్రారంభం కానుంది. క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.మహిళల వన్డే ప్రపంచకప్ టోర్నీ నేపథ్యంలో, ముంబైలో ట్రోఫీ ఆవిష్కరణ వేడుక జరిగింది. ఈ వేడుకకు క్రికెట్ దిగ్గజాలు హాజరయ్యారు.ఐసీసీ ఛైర్మన్ జై షా, ఐసీసీ సీఈఓ సంజోగ్ గుప్తా హాజరయ్యారు. అలాగే యువరాజ్ సింగ్, మిథాలీ రాజ్ వంటి భారత దిగ్గజాలు సందడి చేశారు.ప్రస్తుతం టీమిండియా మహిళల క్రికెట్ స్టార్‌లు హర్మన్ ప్రీత్ కౌర్, స్మృతి మంధాన, జెమీమా రోడ్రిగ్స్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ట్రోఫీ ఆవిష్కరణతో ప్రపంచకప్ జోష్ స్టార్ట్ అయ్యింది. ఈ మెగా టోర్నీ సెప్టెంబర్ 30న ప్రారంభం కానుంది. భారత్ మొత్తం మహిళల క్రికెట్ రసికులతో నిండిపోనుంది. పలు నగరాల్లో మ్యాచ్‌లు జరగనున్నాయి.ఈసారి ప్రపంచంలోని టాప్ 8 జట్లు తలపడనున్నాయి. ప్రపంచకప్ విజేతగా అవతరించేందుకు దేశాలు పోటీ పడతాయి. భారత్‌లో చివరిసారి మహిళల ఐసీసీ టోర్నీ 2016లో జరిగింది. అప్పట్లో మహిళల టీ20 ప్రపంచకప్‌కు భారత్ ఆతిథ్యం ఇచ్చింది.అయితే ఆ తర్వాత పెద్ద టోర్నీకి భారత్‌లో చోటుండలేదు. ఇప్పుడు వన్డే ప్రపంచకప్‌ను ఆతిథ్యం ఇవ్వడం దేశానికి గౌరవకరం.భారత జట్టు ప్రస్తుతం శక్తివంతంగా మారింది. హర్మన్ ప్రీత్, స్మృతి మంధాన, షఫాలి వర్మ లాంటి స్టార్ బ్యాటర్లు ఉన్నారు.ఇటీవల టీమిండియా మంచి ఫార్మ్‌లో ఉంది. ఈసారి టోర్నీ భారత్‌లోనే కావడంతో జట్టుపై ఆశలు ఎక్కువ.జట్టు స్వదేశంలో ఆడటం వల్ల మెరుగైన ప్రదర్శన చేయవచ్చు. అభిమానుల ఆశీర్వాదంతో టైటిల్ గెలవాలన్న ఉత్సాహం ఉందంటున్నారు క్రికెటర్లు. ఈ టోర్నమెంట్ కేవలం ఆటకు కాదు, మహిళల క్రీడాభివృద్ధికి పెద్ద అడుగు. యువతికి స్ఫూర్తిగా నిలిచే ఈ కప్ ప్రతిష్టాత్మకంగా మారనుంది.భారత యువ క్రికెటర్లు ప్రపంచ మట్టిలో తమ ప్రతిభను చూపే అవకాశం పొందనున్నారు. దేశంలో మహిళల క్రికెట్‌ను మరింత బలపరిచే చాన్స్ ఇది.ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్ 2025 ఇప్పుడు అతి సమీపంలో ఉంది. భారత్ ఆతిథ్యంతో ఈ టోర్నీ మరింత ప్రత్యేకంగా మారింది.వేదికలు సిద్ధమవుతున్నాయి. జట్లు ప్రాక్టీస్‌లో నిమగ్నమవుతున్నాయి. అభిమానుల ఆదరణతో ఈ టోర్నీ ఒక పెద్ద ఉత్సవంలా మారనుంది.ఈసారి మన అమ్మాయిలు చరిత్ర సృష్టించాలనే అంచనాలు ఉన్నాయి!

## క్రిస్టల్ ప్యాలెస్ ఉత్కంఠ విజయం



మ్యాచ్ ఉత్కంఠభరిత ప్రారంభంవెంబ్లీ స్టేడియంలో ఆదివారం జరిగిన ఈ మ్యాచ్‌లో రెండు జట్లు దూకుడుగా ఆరంభించాయి. లివర్‌పూల్ తరపున హ్యూగో ఎకిటికే మరియు ఫ్లోరియన్ విర్ట్జ్ తొలి అర్ధభాగంలో గోల్ చేసి జట్టుకు ఆధిక్యం ఇచ్చారు. వర్జిల్ వాన్ డిజ్క్ చేసిన ఫౌల్ కారణంగా మాటేటా పెనాల్టీ గోల్ సాధించి స్కోరును సమం చేశాడు. అయితే వెంటనే ఫ్రింపాంగ్ లివర్‌పూల్‌కు మరోసారి ఆధిక్యం అందించాడు. రెండవ అర్ధభాగంలో సర్ గోల్ చేయడంతో క్రిస్టల్ ప్యాలెస్ మ్యాచ్‌ను మళ్లీ సమం చేసింది. ఇరు జట్లు గెలుపు కోసం పోరాడినా, నిర్ణయం షూటౌట్‌లోకి వెళ్లింది. పెనాల్టీలలో డీన్ హెండర్సన్ అద్భుతంగా ఆడి 3-2 తేడాతో క్రిస్టల్ ప్యాలెస్‌కు కమ్యూనిటీ షీల్డ్‌ను అందించాడు. త్వరలోనే, వర్జిల్ వాన్ డిజ్క్ ఫౌల్ తర్వాత మాటేటా స్కోరును సమం చేశాడు. కానీ ఫ్రింపాంగ్ తొలి అర్ధభాగంలో లివర్‌పూల్‌కు మళ్లీ ఆధిక్యాన్ని అందించాడు. రెండవ అర్ధభాగంలో, క్రిస్టల్ ప్యాలెస్ సర్ ద్వారా ఆలస్యంగా ఈక్వలైజర్‌ను సాధించగలిగింది. షూటౌట్‌లో, ప్యాలెస్ విజయానికి పరుగెత్తడంతో డీన్ హెండర్సన్ ఆధిపత్యం చెలాయించాడు.

## వెస్టిండీస్ జయకేతనం



పాకిస్థాన్‌తో జరిగిన రెండో వన్డేలో ఆతిథ్య వెస్టిండీస్ డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో ఐదు వికెట్ల తేడాతో జయకేతనం ఎగుర వేసింది. వర్షం వల్ల మ్యాచ్‌ను 37 ఓవర్లకు కుదించారు. తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది. ఓపెనర్లు సైమ్ అయుబ్ (23), అబ్దుల్లా షఫిక్ (26) పరుగులు సాధించారు. సీనియర్ ఆటగాడు బాబర్ ఆజమ్ (0) ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరాడు. తలత్ (31), హసన్ నవాజ్ 36 (నాటౌట్) కాస్త మెరుగ్గా బ్యాటిం గ్ చేశారు. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన విండీస్ 33.2 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది. కెప్టెన్ షాయ్ హెూప్ (32), షెర్ఫానె రూథర్‌ఫోర్ట్ (45), రోస్టన్ ఛేజ్ 49(నాటౌట్), జస్టిన్ గ్రీవ్స్ 26(నాటౌట్) మెరుగైన బ్యాటింగ్‌తో జట్టును గెలిపించారు. చెలరేగి ఆడిన రూథర్‌ఫోర్ట్ 3 సిక్సర్లు, 4ఫోర్లతో వేగంగా 45 పరుగులు సాధించాడు. ఈ గెలుపుతో విండీస్ మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 11తో సమం చేసింది.

## దులీప్ ట్రోఫీలో గిల్.. స్వాగతించిన సునీల్ గావస్కర్



త్వరలో ప్రారంభం కానున్న దులీప్ ట్రోఫీలో శుభ్‌మన్ గిల్ పాల్గొననుండటం శుభపరిణామమని టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ అన్నాడు. ఇది యువ క్రికెటర్లకు మంచి సంకేతాలను ఇస్తుందని పేర్కొన్నాడు. అంతర్జాతీయ మ్యాచ్‌లు లేనప్పుడు టీమ్‌ఇండియా ఆటగాళ్లు దేశవాళీల్లో ఆడటాన్ని బీసీసీఐ తప్పనిసరి చేసిన విషయం తెలిసిందే. బోర్డర్- గావస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియా చేతిలో టీమ్‌ఇండియా 3-1 తేడాతో ఓడిపోయిన తర్వాత బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకుంది. దీని కారణంగానే విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ.. దాదాపు దశాబ్దం తర్వాత రంజీట్రోఫీలో పాల్గొన్నారు. అలాగే ప్రస్తుతం టీమ్‌ఇండియా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ దులీప్ ట్రోఫీ ఆడనున్నాడు. 'ఇది చాలా మంచి నిర్ణయం. బంగ్లాదేశ్ పర్యటన మరుసటి ఏడాదికి వాయిదా పడింది. అలాగే శ్రీలంకతో కూడా సిరీస్ లేనట్లే. ఈ నేపథ్యంలో బీసీసీఐ.. దేశవాళీ క్రికెట్‌కు ప్రాధాన్యమిచ్చింది. దీంతో టీమ్ ఇండియా టాప్ ఆటగాళ్లంతా దులీప్ ట్రోఫీకి అందుబాటులోకి రానున్నారు' అని సునీల్ గావస్కర్ పేర్కొన్నాడు. 'శుభ్‌మన్ గిల్.. నార్త్ జోన్‌కు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఈ టోర్నమెంట్‌కు తాను అందుబాటులో ఉండి, ఇతర ఆటగాళ్లకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. అయితే ఇంగ్లాండ్ సిరీస్‌లో పాల్గొన్న టీమ్‌ఇండియా ఫాస్ట్ బౌలర్లు దులీప్ ట్రోఫీలో ఆడకపోవడం మంచి నిర్ణయమే' అని సునీల్ గావస్కర్ అన్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన అయిదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో శుభ్‌మన్ గిల్ అద్భుతంగా రాణించాడు. ఏకంగా 754 పరుగులు చేసి.. ఒక సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్లలో రెండో స్థానంలో నిలిచాడు. ఈ విషయంలో సునీల్ గావస్కర్ మొదటి స్థానంలో ఉన్నాడు. అతడు 1971లో ఒక సిరీస్‌లో 774 పరుగులు చేశాడు.

## వైభవ్ సూర్యవంశీకి బంఫర్ ఆఫర్..



వైభవ సూర్యవంశీ వేసవి అంతా బిజీగా ఉన్నాడు. ఈ సంవత్సరం ప్రారంభంలో తన అద్భుతమైన ఐపీఎల్ ప్రదర్శనతో రంగంలోకి దిగినప్పటి నుండి, 14 ఏళ్ల ఈ బాలుడు ఇటీవల భారతదేశం యొక్క ఖ-19 ఇంగ్లాండ్ పర్యటనలో అన్ని ఫార్మాట్లలో తన అద్భుతమైన ఫామ్‌ను ప్రదర్శించాడు. వయస్సుతో సంబంధం లేకుండా అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన యువ క్రికెటర్లను ప్రోత్సహించడంలో బీసీసీఐ ముందుంటుందనే విషయం తెలిసిందే. అయితే ఈసారి బీసీసీఐ ఒక అడుగు ముందుకేసి, భారత క్రికెట్ జట్టు భవిష్యత్తు కోసం ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. భారత క్రికెట్‌కు రెండు దశాబ్దాలకు పైగా సేవలందించిన దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ నిష్క్రమణకు సిద్ధమవుతున్న తరుణంలో, వారి స్థానాన్ని భర్తీ చేయగల సత్తా ఉన్న ఆటగాళ్లను తయారుచేయడానికి బీసీసీఐ సన్నాహాలు చేస్తోంది. ఈ కార్యక్రమం కింద ఎంపికైన యువ ఆటగాళ్లలో ఒకరు వైభవ్ సూర్యవంశీ. 14 ఏళ్ల వైభవ్ ఇప్పటికే ఐపీఎల్‌లో తన అద్భుతమైన బ్యాటింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించాడు. రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడుతూ, ఐపీఎల్‌లో అతి చిన్న వయసులో సెంచరీ సాధించిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. అతని ఈ ప్రదర్శన బీసీసీఐని ఎంతగానో ఆకట్టుకుంది. దీని ఫలితంగా, బీసీసీఐ అతన్ని నేషనల్ క్రికెట్ అకాడమీ లో ప్రత్యేక శిక్షణ కోసం ఎంపిక చేసింది. ఈ శిక్షణలో భాగంగా వైభవ్‌కు కేవలం బ్యాటింగ్‌లో సాంకేతిక మెళుకువలు మాత్రమే కాకుండా, మ్యాచ్‌లలో ఎలాంటి పరిస్థితులను ఎదుర్కోవాలనే దానిపై కూడా ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. అతని బాల్య కోచ్ మనీష్ ఓఝా చెప్పిన ప్రకారం, బీసీసీఐ వైభవ్ సూర్యవంశీని అంతర్జాతీయ క్రికెట్ డిమాండ్‌లకు అనుగుణంగా పూర్తిగా సిద్ధం చేయడానికి ప్రయత్నిస్తోంది. ముఖ్యంగా, వైట్-బాల్ క్రికెట్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచే వైభవ్, టెస్ట్ క్రికెట్‌లో కూడా తన స్థిరత్వాన్ని పెంచుకోవడంపై దృష్టి సారించాల్సి ఉందని ఓఝా పేర్కొన్నారు. అటు వైభవ్ సూర్యవంశీకి ప్రత్యేక శిక్షణ ఇస్తున్న బీసీసీఐ, ఇటు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ భవిష్యత్తుపై జరుగుతున్న ఊహాగానాలను కూడా దృష్టిలో ఉంచుకుని ఈ ప్రణాళికను సిద్ధం చేసింది. రాబోయే ఆస్ట్రేలియా పర్యటనతో వీరి అంతర్జాతీయ కెరీర్ ముగియవచ్చని కొన్ని నివేదికలు చెబుతుండగా, మరోపక్క బీసీసీఐ ఈ అంశంపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కూడా తెలుస్తోంది. ఏదేమైనప్పటికీ, భారత క్రికెట్ భవిష్యత్తు సురక్షితంగా ఉండాలనే లక్ష్యంతో బీసీసీఐ యువ ప్రతిభావంతులను గుర్తించి, వారిని ఉన్నత స్థాయికి సిద్ధం చేయడం అనేది అభినందనీయం. వైభవ్ సూర్యవంశీ లాంటి యువ ఆటగాళ్ళు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, భారత జట్టుకు భవిష్యత్తులో విజయాలు అందించాలని ఆశిద్దాం.

### గుజరాత్, ముంబై టీంలకే గంభీర్ జైజై..

సెప్టెంబర్ 9 నుంచి భారతదేశం ఆతిథ్యమిస్తున్న ఆసియా కప్ 2025 యూఏఈలో ప్రారంభం కానుంది. ఈ టైటిల్ కోసం టీం ఇండియా బలమైన పోటీదారు. సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని టీం ఇండియా ఈ టోర్నమెంట్ గెలవడానికి తన శాయశక్తులా ప్రయత్నిస్తుంది. సూర్య ఇటీవలే ఆపరేషన్ చేయించుకున్నాడు. ఆ తర్వాత అతను తిరిగి ఫీల్డ్‌లోకి రావడంపై అనిశ్చితి నెలకొంది. ఆసియాలోనే అతిపెద్ద క్రికెట్ టోర్నమెంట్ ఆసియా కప్ 2025 వచ్చే నెల ప్రారంభం నుంచి ప్రారంభం కానుంది. గతంలో భారత జట్టు ఈ టైటిల్‌ను గెలుచుకుంది. కాబట్టి ఈసారి కూడా సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో టీం ఇండియా దానిని కైవసం చేసుకోవడానికి సిద్ధంగా ఉంది. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభమవుతుంది. ఈ క్రమంలో టీం ఇండియా సెప్టెంబర్ 10న తన మొదటి మ్యాచ్ ఆడాల్సి ఉంది. వీటన్నిటి మధ్య, ఆసియా కప్ 2025 కోసం 15 మంది ఆటగాళ్ల జట్టు ఎలా ఉండనుందో ఇప్పటికే అంచనాలు మొదలయ్యాయి. భారత జట్టు బాధ్యతను సూర్యకుమార్ యాదవ్‌కు అప్పగించే అవకాశం ఉంది. అదే సమయంలో యూఏఈకి వెళ్లడానికి బయలుదేరే జట్టులో నలుగురు ముంబై ఇండియన్స్, నలుగురు గుజరాత్ టైటాన్స్ ఆటగాళ్ళు ఉన్నారు. సెప్టెంబర్ 9 నుంచి భారతదేశం ఆతిథ్యమిస్తున్న ఆసియా కప్ 2025 యూఏఈలో ప్రారంభం కానుంది. ఈ టైటిల్ కోసం టీం ఇండియా బలమైన పోటీదారు. సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని టీం ఇండియా ఈ టోర్నమెంట్ గెలవడానికి తన శాయశక్తులా ప్రయత్నిస్తుంది. సూర్య ఇటీవలే ఆపరేషన్ చేయించుకున్నాడు. ఆ తర్వాత అతను తిరిగి ఫీల్డ్‌లోకి రావడంపై అనిశ్చితి నెలకొంది. కానీ ఇటీవల అతను బెంగళూరు చీజాలో ఉన్నాడని నివేదికలు, కొన్ని ఫొటోలు వెలువడ్డాయి. నిపుణుల పర్యవేక్షణలో సూర్య వేగంగా కోలుకుంటున్నాడని చెబుతున్నారు. ఇది మాత్రమే కాదు, అతను త్వరలో ఫీల్డ్‌లోకి కూడా తిరిగి రావొచ్చు అని చెబుతున్నారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో అత్యంత విజయవంతమైన ఫ్రాంచైజీలలో ఒకటైన ముంబై ఇండియన్స్ ఆటగాళ్ళు అంతర్జాతీయ క్రికెట్‌లో స్థిరంగా మంచి ప్రదర్శన ఇస్తున్నారు. ఇప్పుడు ముంబై ఇండియన్స్‌లో భాగమైన అలాంటి నలుగురు ఆటగాళ్ళు ఆసియా కప్ 2025కి ఎంపికయ్యే జట్టులో అవకాశం పొందవచ్చు. వారిలో, గత సీజన్ వరకు ముంబై ఇండియన్స్‌లో భాగమై 3వ స్థానంలో బ్యాటింగ్ చేస్తోన్న తిలక్ వర్మ, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా, వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ ఇషాన్ కిషన్‌లను కూడా జట్టులోకి తీసుకోవచ్చు.




# ఆరోగ్యం



## ఈ ఆకులను ప్రతి రోజు 2 తింటే చాలు.. దెబ్బకు ఆ సమస్యలన్నీ పరారు!



బిల్వపత్ర ఆకులను కేవలం పూజలకు మాత్రమే కాకుండా, ఆరోగ్యానికి ఎంతో మంచిదని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. బిల్వపత్ర ఆకుల్లో ఎన్నో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ ఆకులను క్రమం తప్పకుండా తినడం వల్ల మధుమేహం, జ్వరాలు, గుండె సమస్యల నుంచి రక్షణ పొందవచ్చని నిపుణులు అంటున్నారు. బిల్వ పత్రం (మారేడు ఆకు) అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలిగి ఉంది. ఇది మధుమేహాన్ని నియంత్రించడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో, గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా ఇది చర్మ సమస్యలను నయం చేయడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో కూడా ఉపయోగపడుతుంది. బిల్వత్ర ఆకుల్లో విటమిన్ ఎ, విటమిన్ బి1, విటమిన్ బి6, విటమిన్ సి, కాల్షియం, ఫైబర్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ ఆకులను రోజూ తింటే అనేక రోగాల నుండి రక్షణ పొందవచ్చు. జీర్ణక్రియ మెరుగుదల: ఆయుర్వేద నిపుణుల ప్రకారం.. బిల్వపత్ర ఆకులు జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తాయి. ఇవి కడుపులో వాత, కఫ దోషాలను సమతుల్యం చేస్తాయి. ఇది జీర్ణక్రియను వేగవంతం చేసి, మలబద్ధకం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలను తగ్గిస్తుంది. మధుమేహం నియంత్రణ: బిల్వ పత్రంలో రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే గుణం ఉంది. ఇది మధుమేహం ఉన్నవారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. కాబట్టి షుగర్ ఉన్నవారు దీన్ని తీసుకుంటే మంచి ఫలితాలు ఉంటాయి. మలబద్ధకం నివారణ: బిల్వపత్ర ఆకులలోని ఫైబర్, శ్లేష్మం వంటి పదార్థాలు మలాన్ని మృదువుగా చేసి, పేగుల కదలికను సులభతరం చేస్తాయి. దీనివల్ల దీర్ఘకాలిక మలబద్ధకం తగ్గుతుంది. ప్రతిరోజూ ఈ ఆకులను నమలడం వల్ల ప్రేగులలో పేరుకుపోయిన పాత మలినాలు కూడా తొలగిపోతాయి. రోగనిరోధక శక్తి : ఈ ఆకులు రోగనిరోధక శక్తిని పెంచి, జ్వరాలు, ముఖ్యంగా మలేరియా, వైరల్ జ్వరాల నుండి రక్షణ కల్పిస్తాయి. మారుతున్న వాతావరణంలో ఈ ఆకుల కషాయం తాగడం వల్ల జ్వరాల బారినుంచి కాపాడుకోవచ్చు. గుండె ఆరోగ్యం:ఆయుర్వేదం ప్రకారం.. బిల్వపత్ర ఆకులు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్స్ స్థాయిలను నియంత్రించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇవి రక్తపోటును కూడా అదుపులో ఉంచుతాయి. బిల్వపత్ర ఆకులను శుభ్రం చేసి ఎండబెట్టి పొడి చేసి తీసుకోవచ్చు. లేదా కషాయంలా తయారుచేసుకుని తాగవచ్చు. ప్రతిరోజూ 5-10 మి.లీ ఆకుల రసం తీసుకోవడం వల్ల కూడా ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. వేడి నీటితో ఆకుల పొడిని కలిపి కూడా తాగవచ్చు.

## నిద్రకు- పీరియడ్స్ గురించి ఆసక్తికర విషయాలు..




నిద్ర మీ పీరియడ్స్ పై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుందని మీకు తెలుసా? ఇది మీ పీరియడ్స్ సక్రమంగా రాకుండా చేస్తుంది. మీరు 6 గంటలు లేదా అంతకంటే తక్కువ సమయం నిద్రపోతే, మీ పీరియడ్స్ సర్కిల్ మారుతుంది. మహిళలను ప్రధానంగా వేధించేది పీరియడ్ ప్రాబ్లమ్స్. పీరియడ్ పెయిన్, పీరియడ్స్ సరిగ్గా రాకపోవడం వంటి వాటితో వారు బాధపడుతుంటారు. ఋతుచక్రం సక్రమంగా రాకపోవడానికి అనేక కారణాలు ఉండవచ్చు. శరీరంలో అవసరమైన పోషకాల లోపం, అనారోగ్యకరమైన జీవనశైలి అలవాట్లు, ఒత్తిడి వంటి అనేక కారణాలు ఋతుచక్రం సక్రమంగా రాకపోవడానికి కారణం కావచ్చు. కానీ చాలా మంది మహిళలకు దీని గురించి తెలియదు. ఈ చెడు అలవాట్లు, నిద్ర లేకపోవడం ఋతుచక్రాన్ని ప్రభావితం చేస్తాయి. దీని కారణంగా పీరియడ్స్ ఆలస్యం కావడమే కాకుండా ఋతుచక్రంపై కూడా ప్రభావం చూపుతుంది. నిద్ర లేకపోవడం వల్ల ఋతుచక్రంపై ఎలాంటి ప్రభావం ఉంటుంది. అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం..

ఋతుచక్రం సక్రమంగా ఉండటానికి ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్, కార్టిసాల్ వంటి హార్మోన్లు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. సరైన నిద్ర లేకపోవడం వల్ల ఈ హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటుంది. నిద్ర లేకపోవడం వల్ల శరీరం ఒత్తిడికి గురై కార్టిసాల్ హార్మోన్ స్థాయిలు పెరిగి రుతుచక్రంపై నేరుగా ప్రభావం చూపుతుంది. మీరు ప్రతిరోజూ 6 గంటలు లేదా అంతకంటే తక్కువ సమయం నిద్రపోతే, అది మీ ఋతుచక్రాన్ని ప్రభావితం చేస్తుంది. రాత్రి ఆలస్యంగా మేల్కొని, ఉదయం ఆలస్యంగా నిద్ర లేవడం వంటి చెడు అలవాట్లు కూడా ఋతుచక్రం సరిగ్గా రాకుండా చేస్తాయి. అలాగే, నిద్ర లేకపోవడం వల్ల జీవక్రియ, ఇన్సులిన్ నిరోధకతపై ప్రభావం పడి, ఊబకాయం పెరిగే అవకాశం ఉంది. ఈ కారణాలన్నీ కూడా రుతుచక్రం సక్రమంగా లేకపోవడానికి దారితీయవచ్చు. నిద్ర లేకపోవడం ఒత్తిడి హార్మోన్లను పెంచుతుంది. ఇది పునరుత్పత్తి ఆరోగ్యంపైనా ప్రభావం చూపుతుంది. సాధారణంగా రుతుచక్రం 21 నుంచి 35 రోజుల మధ్యలో రావాలి. దీనికంటే తక్కువ రోజుల్లో లేదా ఎక్కువ రోజుల్లో పీరియడ్స్ వస్తే దాన్ని క్రమరహిత రుతుచక్రంగా పరిగణించాలి. నిద్ర లేకపోవడంతో పాటు ఒత్తిడి, విటమిన్ ఐ, విటమిన్ డీ12 వంటి ముఖ్యమైన పోషకాల లోపం కూడా రుతుచక్రంపై ప్రభావం చూపుతాయి. ఆరోగ్యకరమైన రుతుచక్రం కోసం మంచి నిద్ర, సరైన ఆహారం తీసుకోవడం, ఒత్తిడి లేకుండా ఉండటం చాలా ముఖ్యం. మీకు ఇలాంటి సమస్యలు ఉంటే, వైద్యుడిని సంప్రదించి సలహాలు తీసుకోవడం ఉత్తమం.

### గోర్లను బట్టి ఆరోగ్యాన్ని తెలుసుకోవచ్చు..?

విటమిన్, ఖనిజ లోపాలు వంటి పోషకాహార లోపాలు తరచుగా గోళ్ళలో మొదట కనిపిస్తాయి. గోళ్ల రంగు నుండి నీరసం వరకు గోర్లు మీకు ముఖ్యమైన ఆరోగ్య సంకేతాలను ఇస్తాయి. గోర్లు మన శరీరంలో ఒక ప్రత్యేక భాగం. దీనిని సౌందర్య ప్రయోజనాల కోసం మాత్రమే ఉపయోగించరు. గోర్లు మన మంచి ఆరోగ్యానికి దగ్గరి సంబంధం కలిగి ఉంటాయి. నిపుణులు గోళ్ల రంగును చూసి శరీరంలో ఏ సమస్యలు వస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు. వైద్యుల మాదిరిగానే మీ గోళ్ళను చూసి మీ ఆరోగ్యం గురించి అంచనా వేయవచ్చు. విటమిన్, ఖనిజ లోపాలు వంటి పోషకాహార లోపాలు తరచుగా గోళ్ళలో మొదట కనిపిస్తాయి. గోళ్ల రంగు నుండి నీరసం వరకు గోర్లు మీకు ముఖ్యమైన ఆరోగ్య సంకేతాలను ఇస్తాయి. చల్లని లేదా వంకరగా ఉన్న గోర్లు: ఐరన్ లోపం ఈ సమస్యకు కారణమవుతుంది. పాలిపోయిన లేదా వంకరగా ఉన్న గోర్లు ఐరన్ లోపం లేదా రక్తహీనతతో సంబంధం కలిగి ఉంటాయి. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ పరిశోధన ప్రకారం.. కాయిలోనిచియా అనేది గోళ్ల అసాధారణ సమస్య. ఇది అనేక వ్యాధులకు కారణమవుతుంది. విరిగిన గోళ్లు: తరచుగా విరిగిన గోళ్లు సాధారణంగా జింక్, విటమిన్ ఎ లేదా బి-కాంప్లెక్స్ విటమిన్లు లేకపోవడం వల్ల సంభవిస్తాయి. తగినంత ప్రోటీన్ తీసుకోకపోవడం వల్ల సమస్య మరింత తీవ్రమవుతుంది. ఇండియన్ జర్నల్ ఆఫ్ డెర్మటాలజీ, వెనెరాలజీ అండ్ లాప్రాలజీ (2012) లో జరిపిన ఒక అధ్యయనం ప్రకారం, పెళుసుగా ఉండే నెయిల్ సిండ్రోమ్. ఇది ముఖ్యంగా పోషకాహార లోపం ఉన్న రోగులలో సర్వసాధారణం.

## 2030 నాటికి ఈ మూడు ప్రమాదకర వ్యాధులు ఉండవు



బుడాపెస్ట్‌కు చెందిన ఒక వైద్య విద్యార్థి క్యాన్సర్, అంధత్వం, పక్షవాతం "2030 నాటికి పూర్తిగా నిర్మూలించబడవచ్చు" అని వెల్లడించిన తర్వాత ఒక ఆశ్చర్యకరమైన వైద్య వాదన ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవేత్తలు ఈ పరిస్థితులను ఎదుర్కోవడానికి అధునాతన టీకాలు, ఆధునిక చికిత్సలు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగిస్తున్న తరుణంలో అతని వ్యాఖ్యలు.. ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. వైద్య విజ్ఞాన శాస్త్రం ఎంతో అభివృద్ధి చెందింది. వైద్య శాస్త్రంలో సాంకేతికత, చికిత్సా విధానాలు, రోగ నిర్ధారణ పద్ధతులు ఎన్నో రెట్లు మెరుగయ్యాయి. ఫలితంగా, ప్రజల జీవితకాలం పెరిగింది.. వ్యాధుల నుండి కోలుకునే అవకాశాలు మెరుగుపడ్డాయి.. అత్యంత ప్రమాదకరమైన వ్యాధులను నయం చేయడం ఇకపై కేవలం కల మాత్రమే కాదనే స్థాయికి వైద్య శాస్త్రం అభివృద్ధి చెందింది. వాటిని పూర్తిగా నిర్మూలించడానికి మనం కొన్ని అడుగుల దూరంలోనే ఉన్నట్లు కనిపిస్తోంది. బుడాపెస్ట్‌కు చెందిన ఒక వైద్య విద్యార్థి "క్యాన్సర్, అంధత్వం, పక్షవాతం 2030 నాటికి పూర్తిగా నిర్మూలించబడవచ్చు" అని ప్రకటించిన తర్వాత ఇటీవల ఒక ఆశ్చర్యకరమైన వాదన.. ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. ఈ డిజిటల్ సృష్టికర్త ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవేత్తలు ఈ పరిస్థితులను ఎదుర్కోవడానికి అధునాతన టీకాలు, ఆధునిక చికిత్సలు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగిస్తున్నారు.

"2030 నాటికి పూర్తిగా నిర్మూలించబడే మూడు వ్యాధులు ఇక్కడ ఉన్నాయి. మొదటిది, క్యాన్సర్. కీమోను మర్చిపోండి, పరిశోధకులు ఇప్పుడు మీ రోగనిరోధక వ్యవస్థను సైన్యంలా కణితులపై దాడి చేయడానికి శిక్షణ ఇవ్వడానికి ఎ=చీూ క్యాన్సర్ వ్యాక్సిన్‌లను ఉపయోగిస్తున్నారు. వ్యక్తిగతీకరించిన వ్యాక్సిన్‌లు, జన్యు సవరణ, మందులు కూడా చివరి పరీక్ష దశలో ఉన్నాయి. క్యాన్సర్ త్వరలో చికిత్స చేయగలదని, నిర్వహించదగినదని.. ఇకపై ప్రాణాంతకం కాదని చాలా మంది నిపుణులు విశ్వసిస్తున్నారు." "రెండవది, అంధత్వం.. జన్యు సవరణ, మూల కణాలకు ధన్యవాదాలు చెప్పవచ్చు.. రెటీనా వ్యాధులతో బాధపడుతున్న రోగులు తిరిగి చూపును పొందుతున్నారు. ఇప్పటికే ప్రాజెక్టులు ఇద్దరు అంధ రోగులకు తిరిగి చూడటానికి సహాయపడ్డాయి.. ప్రైమ్ ఎడిటింగ్ అనే కొత్త సాంకేతికత వారసత్వంగా అంధత్వానికి కారణమయ్యే జన్యు ఉత్పరివర్తనలను సరిచేయగలదు." "మూడవది, పక్షవాతం. చైనాలో, పూర్తి పక్షవాతం ఉన్న ఇద్దరు వ్యక్తులు మెదడు ఇంప్లాంట్లు, వెన్నుపాము ఉద్దీపనల కలయికను ఉపయోగించి మళ్ళీ నడిచారు. మెదడు అక్షరాలా వెన్నెముక గాయాన్ని దాటవేసి నేరుగా కాళ్ళకు సంకేతాలను పంపింది" అని వైద్య విద్యార్థి క్రిస్ క్రిసాంథౌ జోడించారు.

## బార్లీ నీళ్లతో ఆ సమస్యలకు చెక్.. ప్రతి రోజూ తాగితే ఎంత మంచిదో!



ప్రస్తుతం చాలా మంది అనారోగ్య సమస్యలతో సతమతం అవుతున్నారు. ముఖ్యంగా కిడ్నీ, హై కొలెస్ట్రాల్, అధిక బరువుతో అనేక సమస్యలతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి వారికి బార్లీ నీళ్లు ఓ వరం అనే చెప్పాలి. ఎందుకంటే? వీటిని ప్రతి రోజూ తీసుకోవడం వలన చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంట. ఇది శరీరాన్ని డీటాక్సిఫై చేయడమే కాకుండా, అనేక వ్యాధుల నుంచి బయటపడేలా చేస్తుందంట. ఇక బార్లీ నీటిని ఉదయాన్నే ప్రతి రోజునూ తాగడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంట. ముఖ్యంగా ఇది హైడ్రేషన్, జీర్ణక్రియను మెరుగు పరచడమే కాకుండా, అధిక కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. శరీరాన్ని డిటాక్సిఫై చేస్తుంది. అందుకే ప్రతి ఒక్కరూ రోజూ బార్లీ నీళ్లు తీసుకోవాలని చెబుతుంటారు. బార్లీ నీటిలో ఫైబర్,యాంటీఆక్సిడెంట్లు వంటి పోషకాల పుష్కలంగా ఉంటాయి. అందువలన ఇది కడుపు సంబంధ సమస్యలను తగ్గించి, జీర్ణక్రియ మెరుగు పడేలా చేస్తుంది. ప్రతి రోజూ బార్లీ నీళ్లు తాగడం వలన ఇది గుండెల్లో మంట, గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగేలా చేస్తుంది. అంతే కాకుండా మూత్ర పిండాల పనితీరుకు దోహదం చేస్తుంది. మూత్ర పిండాల సమస్యతో బాధపడే వారు ప్రతి రోజూ బార్లీ నీళ్లు తీసుకోవడం ఆరోగ్యానికి చాలా మంచిదంట.ఈ నీటిని ప్రతి రోజూ తాగడం వలన ఇది శరీరంలోని హానికరమైన పదార్థాలను తొలిగించి, శరీరాన్ని డిటాక్సిఫై చేస్తుంది. అంతే కాకుండా మూత్రపిండాల పనితీరును మెరుగు పరిచి, కిడ్నీ ఇన్ఫెక్షన్స్, మూత్ర పిండాల్లో రాళ్ల వంటి సమస్యల నుంచి కాపాడుతుంది. గుండె ఆరోగ్యానికి బార్లీ నీళ్లు చాలా మంచివి. ఇవి రక్తపోటును అదుపులో ఉంచి, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. వీటిని ప్రతి రోజూ తాగడం వలన గుండె సమస్యల భయమే ఉండదు అని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు.

### బెల్లీ ఫ్యాట్ ఇట్టే కరిగిపోతుంది..

బెల్లీ ఫ్యాట్‌ని తగ్గించుకోవడానికి మనం అనేక మార్గాలు ప్రయత్నిస్తాము. జిమ్‌కి వెళ్తాము. మేము కఠినమైన ఆహార నియంత్రణలను అనుసరిస్తాము. అయితే, బరువు తగ్గడానికి కొన్ని సాధారణ సహజ మార్గాలు ఉన్నాయి. బెల్లీ ఫ్యాట్‌ను తరిమికొట్టేందుకు మన వంటింట్లో లభించే ఈ చిన్న విత్తనాలు చాలు.. మనం ఎక్కువగా ఉపయోగించే జీలకర్ర బరువు తగ్గడానికి సహాయపడుతుంది.రాత్రి పడుకునే ముందు రెండు చెంచాల జీలకర్రను ఒక గ్లాసు నీటిలో వేయాలి. ఉదయం నిద్రలేచిన తర్వాత ఖాళీ కడుపుతో జీలకర్ర నీటిని మరిగించకుండా తాగాలి. మిగిలిన జీలకర్ర గింజలను కూడా నమిలి మింగేయాలి. ఇది బరువు తగ్గడంలో చాలా సహాయపడుతుంది. మీ బొడ్డు చుట్టూ పేరుకుపోయిన కొవ్వును తగ్గించడంలో జీలకర్ర చాలా ప్రభావవంతంగా ఉంటుంది. ఇది ఆకలిని తగ్గిస్తుంది. మన జీవక్రియను పెంచుతుంది. ఇలా శరీరంలో పేరుకుపోయిన అదనపు కొవ్వును తగ్గించి బరువు తగ్గించేందుకు జీలకర్ర సహాయపడుతుంది. అధిక కొలెస్ట్రాల్ సమస్య ఉన్నవారికి జీలకర్ర చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ఉత్పత్తిని తగ్గిస్తుంది మరియు మంచి కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతుంది. మీకు గ్యాస్, ఉబ్బరం, అసిడిటీ, మలబద్ధకం సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే, జీలకర్ర మీ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తుంది. జీర్ణక్రియకు ఇది చాలా మంచి ఔషధం. డయాబెటిక్ రోగులకు జీలకర్ర విరుగుడుగా సహాయపడుతుంది. ఇది ఇన్సులిన్ స్థాయిలను పెంచుతుంది. ఐరన్ లోపం అనీమియా ఉన్నవారు తప్పనిసరిగా జీలకర్రను ఆహారంలో చేర్చుకోవాలి.



# వ్యాపారం




## ఐసీఐసీఐ విషయంలో జోక్యం చేసుకోలేమన్న ఆర్‌బీఐ




బ్యాంకు పొదుపు ఖాతాల్లో కనీస నగదు బ్యాలెన్స్ (మినిమమ్ బ్యాలెన్స్) పరిమితిని నిర్ణయించుకునే స్వేచ్ఛ పూర్తిగా ఆయా బ్యాంకులకే ఉంటుందని భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పష్టం చేశారు. ఈ విషయం తమ నియంత్రణ పరిధిలోకి రాదని ఆయన తేల్చిచెప్పారు. దేశంలోని రెండో అతిపెద్ద ప్రైవేట్ బ్యాంక్ అయిన ఐసీఐసీఐ, కొత్త ఖాతాదారులకు కనీస బ్యాలెన్స్ పరిమితిని భారీగా పెంచిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సోమవారం గుజరాత్‌లో జరిగిన ఒక ఆర్థిక సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న సంజయ్ మల్హోత్రా, ఐసీఐసీఐ బ్యాంక్ కొత్త నిబంధనలపై మీడియా అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. 'కనీస బ్యాలెన్స్‌ను ఎంత ఉంచాలనేది బ్యాంకుల విచక్షణకే వదిలేశాం. కొన్ని బ్యాంకులు ఈ పరిమితిని రూ.10,000గా నిర్ణయిస్తే, మరికొన్ని రూ.2,000గా ఉంచాయి. చాలా బ్యాంకులు ఈ నిబంధనను పూర్తిగా తొలగించాయి కూడా,' అని ఆయన వివరించారు. ఐసీఐసీఐ బ్యాంక్ జారీ చేసిన కొత్త నిబంధనల ప్రకారం, ఆగస్టు 1 తర్వాత ఖాతా తెరిచిన వారు భారీ మొత్తంలో కనీస నగదు బ్యాలెన్స్‌ను పాటించాల్సి ఉంటుంది. మెట్రో, పట్టణ ప్రాంతాల కస్టమర్లు నెలకు సగటున రూ. 50,000 నిర్వహించాలి. సెమీ-అర్బన్ (పట్టణాలకు సమీప ప్రాంతాలు) కస్టమర్లు రూ. 25,000 పాటించాలి. గ్రామీణ ప్రాంతాల వారు రూ. 10,000 కనీస బ్యాలెన్స్ కలిగి ఉండాలి. అయితే, పాత కస్టమర్లకు మునుపటి నిబంధనలే వర్తిస్తాయి. మెట్రో, పట్టణ ప్రాంతాల్లో రూ.10,000, గ్రామీణ, సెమీ-అర్బన్ ప్రాంతాల్లో రూ.5,000గా పాత పరిమితులు కొనసాగుతాయి. కనీస బ్యాలెన్స్ పాటించని వారి నుంచి తగ్గిన మొత్తంలో 6% లేదా రూ. 500 (ఈ రెండింటిలో ఏది తక్కువైతే అది) జరిమానాగా వసూలు చేస్తారు. అంతేకాకుండా, నెలకు మూడుసార్లు మాత్రమే ఉచితంగా నగదు డిపాజిట్ చేయవచ్చని, ఆ తర్వాత ప్రతి లావాదేవీకి రూ.150 ఛార్జీ విధిస్తామని బ్యాంక్ ప్రకటించింది. దేశంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) 2020లోనే కనీస బ్యాలెన్స్ నిబంధనను రద్దు చేసింది.

## భారీగా తగ్గిన పసిడి ధరలు



పసిడి ప్రియులకు గుడ్ న్యూస్.. ఆగస్టు ఫస్ట్ వీక్ నుంచి పెరుగుతూ వచ్చిన పసిడి ధరలు రెండు రోజుల నుంచి తగ్గుముఖం పడుతున్నాయి. ఈ రోజు 100 గ్రాముల పసిడి ధర రూ.8, 800 తగ్గింది. భారత్-అమెరికా దేశాల మధ్య సుంకాల వార్ దెబ్బకి బంగారం ధరల్లో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఆగస్టు 2 నుంచి 10 గ్రాముల ధర దాదాపు రూ. 6 వేలకు పైగానే పెరిగింది. తాజాగా పసిడి ప్రియులకు కొంచెం ఊరట కలిగిస్తూ ధరలు తగ్గాయి. రానున్న పండుగ సీజన్ నేపథ్యంలో బంగారం ధరలు ఇంకా తగ్గే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆగస్టు 12 మంగళవారం బంగారం ధరలను పరిశీలిస్తే..24 క్యారట్ల గ్రాము బంగారం ధర 88 రూపాయలు తగ్గింది. ప్రస్తుతం గ్రాము బంగారం ధర రూ.10,140 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారట్ల గ్రాము బంగారం ధర 9,295 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 18 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ.7,605 వద్ద ట్రేడ్ అవుతోంది. 100 గ్రాముల 24 క్యారెట్ల బంగారం రూ.8,800 తగ్గి రూ. 10,14,000 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 22 క్యారట్ల బంగారం ధర 100 గ్రాములు రూ.8000 తగ్గి రూ. 9,29,500 వద్ద ట్రేడ్ అవుతోంది. 18 క్యారట్ల %+శీ్రం% ధర రూ.6,600 తగ్గి 100 గ్రాములు రూ.7,60,500 వద్ద ట్రేడ్ అవుతోంది. హైదరాబాద్ నగరంలో నేడు బంగారం ధరలను చూసినట్లయితే 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,01,400 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.92,950 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.76,050 గా నమోదైంది.

## నాలుగేళ్లలో రూ.4..48 లక్షల కోట్ల ఎన్‌పిఎలు రద్దు





గడిచిన నాలుగేళ్లలో ప్రభుత్వ రంగ బ్యాంక్ (పిఎస్‌బి)ల్లో రూ.4.48 లక్షల కోట్ల మొండి బాకీలు రద్దు అయ్యాయి. అప్పులు తీసుకున్న సంస్థలు, వ్యక్తులు వడ్డీ లేదా మూలధనం చెల్లింపులను నిలిపివేస్తే.. వాటిని పారు బకాయిలు (ఎన్‌పిఎ)లుగా పరిగణిస్తారు. ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఇటీవల రాజ్యసభకు ఇచ్చిన సమాచారం ప్రకారం.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఆర్థిక సంవత్సరం 2021-22 నుంచి 2024-25 మధ్య అత్యధికంగా రూ.80,197 కోట్ల ఎన్‌పిఎలను రద్దు చేసింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 68,557 కోట్లతో రెండవ స్థానంలో ఉండగా.. పంజాబ్ నేషనల్ బ్యాంక్ రూ. 65,366 కోట్లతో మూడవ స్థానంలో, బ్యాంక్ ఆఫ్ బరోడా రూ. 55,279 కోట్లతో, కెనరా బ్యాంక్ రూ. 47,359 కోట్లతో, ఇండియన్ బ్యాంక్ రూ. 29,949 కోట్ల రద్దుతో వరుస స్థానాల్లో ఉన్నాయి. మొత్తం 12 ప్రభుత్వ బ్యాంకులు రూ. 4.48 లక్షల కోట్ల మొండి బాకీలను రద్దు చేశాయి. అయితే 2021 మార్చినాటికి ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో 9.11 శాతంగా ఉన్న మొండి బాకీలు.. 2025 మార్చి నాటికి 2.58 శాతానికి తగ్గాయి.

## అమెరికా కార్పొరేట్ దిగ్గజాలకు ఆర్థిక నష్టాలు!



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ మీద సుంకాల దాడి చేస్తున్న సంగతి విదితమే. అంతే కాకుండా భారత ఆర్థిక వ్యవస్థపై కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. కొన్నిసార్లు భారతదేశాన్ని 'టారిఫ్ కింగ్' అంటూ పిలిచిన ట్రంప్.. మరికొన్నిసార్లు 'డెడ్ ఎకానమీ' అంటూ విమర్శలు గుప్పించారు. అయినా సరే రెండు దేశాల మధ్య వాణిజ్య, పెట్టుబడి సంబంధాలు బలంగానే ఉన్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్యం 131.84 బిలియన్ల డాలర్లకు చేరింది. ఇందులో భారత్ 86.51 బిలియన్ డాలర్ల విలువైన సరుకులు అమెరికాకు ఎగుమతి చేయగా..45.33 బిలియన్ డాలర్ల విలువైన సరుకులు దిగుమతి చేసుకుంది. భారతదేశం చేసిన ఎగుమతుల్లో ఔషధాలు, రత్నాలు, ఆభరణాలు, ఐటీ ఉత్పత్తులు ఉంటే, దిగుమతులు చేసుకున్న వాటిలో ముడి చమురు, బొగ్గు, విమాన భాగాలు ఉన్నాయి.అయితే ట్రంప్ కొత్తగా ప్రకటించిన 50 శాతం సుంకాలు విషయానికి వస్తే.. అందులో 25 అదనపు జరిమానాలు ఉన్నాయి. ఇవి భారత ఎగుమతులకు పెద్ద అడ్డంకి కావచ్చు. ముఖ్యంగా ఆయన తరచూ భారత్ రష్యాతో చమురు, ఆయుధాల వ్యాపారం చేస్తోందని విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ పరిస్థితిలో భారత్ కూడా ప్రతీకారం తీర్చుకోవాలనుకుంటే ఈ అమెరికన్ కంపెనీలు పెద్ద ప్రమాదంలో పడతాయి. ఈ టాప్ కంపెనీలకు పరిమితులతో పాటు సుంకాలు విధిస్తే ఆ కంపెనీలకే కాకుండా అమెరికా ఆర్థిక వ్యవస్థకు కూడా అది గట్టి షాక్ అవుతుంది. ఇంకా చెప్పాలంటే..అమెరికన్ కంపెనీలు భారత మార్కెట్‌లో ప్రతి రంగంలో గట్టిగా పాతుకుపోయాయి. ఈ-కామర్స్ నుంచి ఫాస్ట్ ఫుడ్, సాంకేతికత నుంచి బ్యాంకింగ్ వరకు అన్నింటిలో ఆ కంపెనీలు ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. అమెజాన్ ఇండియా ఇప్పటికే దేశంలోని 97 శాతం పిన్‌కోడ్లను చేరుకుని దాదాపు ప్రతి ఇంటికి యాక్సెస్ సాధించింది. ఇక ఆపిల్ భారతదేశాన్ని ఐఫోన్‌ల కోసం వేగంగా పెరుగుతున్న మార్కెట్‌గా మలుచుకుంది. టెక్ దిగ్గజాలు గూగుల్, మైక్రోసాఫ్ట్ తమ డేటా సెంటర్లు, క్లౌడ్ సేవలు, సాఫ్ట్‌వేర్ లైసెన్సింగ్ ద్వారా విస్తారమైన ఆదాయం భారత్ నుంచి సంపాదిస్తున్నాయి.సోషల్ మీడియా రంగంలో దూసుకుపోతున్న ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, ట్విట్టర్ వంటి ప్లాట్‌ఫామ్‌లు కోట్లాది భారతీయుల రోజువారీ జీవితంలో భాగమైపోయాయి. భారత్ వీటికి ఏదైనా పరిమితి విధిస్తే.. నేరుగా ప్రకటనల ఆదాయంపై తీవ్ర ప్రభావం ఉంటుంది.

## అమెరికా నుంచి చైనాకు మళ్లీ శక్తిమంత చిప్‌లు



అమెరికా నుంచి చైనాకు అత్యాధునిక కంప్యూటర్ చిప్‌లను ఎగుమతి చేసే విషయంలో కీలక ముందడుగు పడింది.చైనాలో విక్రయాలపై తమకు వచ్చే లాభాల్లో ట్రంప్ సర్కారుకు 15% వాటా చెల్లించేందుకు అమెరికా చిప్ కంపెనీలైన ఎన్‌విడియా, ఏఎండీ అంగీకరించాయి. దీంతో చిప్ ఎగుమతులు తిరిగి ప్రారంభం కానున్నాయి. భద్రతా కారణాలను చూపుతూ చిప్ ఎగుమతులను అమెరికా నిలిపివేయగా.. ప్రతిగా చైనా అరుదైన ఖనిజాల ఎగుమతిపై ఆంక్షలు విధించింది. ఈ నేపథ్యంలో లాభాల్లో వాటా తీసుకుని చిప్‌ల ఎగుమతికి అమెరికా ప్రభుత్వం అంగీకరించడం గమనార్హం. చైనాకు అత్యాధునిక చిప్‌లను ఎగుమతి చేయడంపై బైడెన్ హయాంలో అమెరికా ఆంక్షలు విధించింది. దీంతో చైనా మార్కెట్ కోసం ఎన్‌విడియా అత్యాధునిక హెచ్20 చిప్‌లను రూపొందించింది. ట్రంప్ అధికారంలోకి వచ్చాక వాటిపైనా ఆంక్షలు విధించడంతో ఎగుమతులు పూర్తిగా నిలిచిపోయాయి. ఫలితంగా ఎన్‌విడియా భారీగా ఆదాయం కోల్పోవాల్సి వచ్చింది. దీంతో ఎన్‌విడియా సీఈఓ జెన్‌సెన్ హువాంగ్ అటు వాషింగ్టన్‌తోనూ ఇటు బీజింగ్‌తోనూ సంప్రదింపులు జరిపారు. డొనాల్డ్ ట్రంప్‌తో గత వారం సమావేశం తర్వాత ఎన్‌విడియా చిప్‌ల ఎగుమతిపై కీలక ప్రకటన చేశారు.

## అందుబాటు ధర ఇళ్ల అమ్మకాలు తగ్గొచ్చు



భారత ఎగుమతులపై అమెరికా విధించిన సుంకాల కారణంగా సూక్ష్మ, చిన్న, మధ్య స్థాయి కంపెనీలు (ఎంఎస్‌ఎంఈ), వాటి ఉద్యోగుల ఆదాయంపై ప్రభావం పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రూ.45 లక్షల లోపు ధర ఉండే అందుబాటు గృహాల విక్రయాలు దెబ్బతినే అవకాశం ఉందని స్థిరాస్తి సేవల సంస్థ అనరాక్ తెలిపింది. ప్రధానంగా ఈ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులే ఈ ఇళ్లను కొంటారని పేర్కొంది. అమెరికా ఎగుమతుల్లో ఎంఎస్‌ఎంఈల వాటా గణనీయంగా ఉంటుంది. అధిక సుంకాల వల్ల వాటి ఉత్పత్తులు, ఇతర దేశాలతో పోటీపడే అవకాశం కోల్పోయే ఆస్కారం ఉంది. ఈ పరిస్థితుల్లో వాటికి ఆర్డర్లు తగ్గే ఆస్కారం కనిపిస్తోంది. ఇది ప్రధానంగా ఉద్యోగులపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని అనరాక్ వెల్లడించింది. కొవిడ్-19 మహమ్మారి తర్వాత అందుబాటు గృహాల విక్రయాలు, కొత్త ప్రాజెక్టుల ప్రారంభం తగ్గిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించింది. ఈ ఏడాది తొలి ఆరు నెలల కాలంలో దేశంలోని ఏడు ప్రధాన నగరాల్లో 1.9 లక్షల ఇళ్లు అమ్ముడైనప్పటికీ, వీటిలో కేవలం 34,565 యూనిట్లు మాత్రమే అందుబాటు ధరలవి ఉన్నాయి. ఇప్పటికే తీవ్రంగా దెబ్బతిన్న ఈ విభాగానికి సుంకాలు పెద్ద ప్రతికూలంగా మారబోతున్నాయని, మిగిలిన కొద్దిపాటి ఆశలనూ నాశనం చేసే అవకాశముందని అనరాక్ రీసెర్చ్, అడ్వైజరీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రశాంత్ ఠాకూర్ తెలిపారు. డెవలపర్లు ఇక నుంచి అందుబాటు ధరల ఇళ్ల ప్రాజెక్టులను ప్రారంభించేందుకూ సందేహిస్తారని పేర్కొన్నారు.

వార్తాతరంగాలు
బుధవారం 13 ఆగస్టు 2025

## పాత టెండర్ విధానాన్నే కొనసాగించాలి



**నాగర్ కర్నూల్ ఆగస్టు 12( స్కైన్యూస్)** గురుకుల విద్యాసంస్థలలో కొత్త టెండర్ విధానం తీసుకురావడం ద్వారా చిరు కాంట్రాక్టర్లకు నష్టం వాటిల్లుతుందని వెంటనే పాత విధానం ద్వారా అనే టెండర్ ప్రక్రియను పూర్తి చేయాలని స్వేరోస్ ఫిట్ ఇండియా కార్యదర్శి తోకల విష్ణువర్ధన్ యాదవ్ డిమాండ్ చేశారు మంగళవారం స్వేరోస్ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయ పరిపాలన అధికారి చంద్రశేఖర్ కు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ద్వారా పేద వర్గాలకు అన్యాయం జరుగుతుందని మూడు కోట్ల టర్నవర్ చూపించిన వారికే కాంట్రాక్టర్ అందించే విధానం ద్వారా చిరు వ్యాపారులను దెబ్బతీయడమే తప్ప దీని ద్వారా ఎలాంటి ప్రయోజనం లేదని విమర్శించారు. అనేకమంది చిరు వ్యాపారులు ఉపాధిని కోల్పోతారని నిత్యవసర వస్తువుల సరఫరా లాంటి టెండర్లను పాత పద్ధతిలోనే నిర్వహించాలని లేదంటే ఉద్యమం చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్ సహాయ కార్యదర్శి రాము అసెంబ్లీ ఉపాధ్యక్షులు పాదాల రామ్ తదితరులు పాల్గొన్నారు

## సమస్యల సాధనకై సమరశీల పోరాటాలు



**నాగర్ కర్నూల్ ఆగస్టు 12 (స్కైన్యూస్)** విద్యారంగంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా సమస్యల పరిష్కారానికి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బలముల ప్రేమ్ కుమార్ పిలుపునిచ్చారు మంగళవారం 90వ సంఘ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని అధ్యక్షుడు నరేష్ ఆధ్వర్యంలో ఆయన సంఘం జెండాను ఆయన ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రోద్యమంలో సమగ్రత విద్యారంగ సమస్యలపై పోరాటాలు నిర్వహించి అనేక విద్యారంగ హక్కులను సాధించుకోవడం జరిగిందని అన్నారు. దేశ స్వాతంత్ర అనంతరం విద్యారంగా పరిరక్షణకై శాస్త్రీయ విద్యా విధానం అమలు చేయాలని ఎన్నో పోరాటాలు నిర్వహించిన ఏకైక సంఘం అని కొనియాడారు విద్యార్థుల శ్రేయస్సు కోసం అనేకమంది త్యాగాలు చేసిన ఏఐఎస్ఎఫ్ ఉద్యమాలు ఊపిరిగా పోరాడి అనేక హక్కులను సాధించుకోవడం జరిగిందని గుర్తు చేశారు. గే ఐ ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘంలో పనిచేసిన అనేకమంది నేడు రాజకీయ వ్యక్తులుగా మేధావులుగా ఉన్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు ఏఐఎస్ఎఫ్ నాయకులు మల్లేష్ అభిషేక్ తరుణ్ మల్లికార్జున్ అరుణ్ మధు ప్రకాష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు

## విద్యలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలి

### వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సహకారాలు అందిస్తాం







**నాగర్ కర్నూల్ ఆగస్టు 12( స్కై న్యూస్)** గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని వాసవి వనితా క్లబ్ అధ్యక్షులు అర్థం లలితా సాయి కృష్ణ అన్నారు మంగళవారం శిరసావాడ పాఠశాలలో దాతల సహకారంతో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బెల్టులు టైలు బ్యాడ్జీలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా అర్థం సాయి కృష్ణ మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యారంగ వ్యాప్తి కోసం కృషి చేయడంతో పాటు విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడంలో నిరంతరం సేవలు అందిస్తున్నామని వివరించారు. ప్రతి పేద విద్యార్థి క్లబ్ సేవలను సద్వినియోగం చేసుకొని ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని విద్యను అభ్యసించడం ద్వారా ముందుకు సాగాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసాచారి శ్రీనివాస్ రెడ్డి రమేష్ పోలా శ్రీనివాస్ ప్రసాద్ చంద్రశేఖర్ క్లబ్ పూర్వపు అధ్యక్షుడు బాదం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

## మార్కెట్ యార్డు షాపులలో ముస్లింలకు నాలుగు షాపులను రిజర్వు చేయాలి



**గద్వాల, ఆగస్టు 11(స్కై న్యూస్):** ఆవాజ్ గద్వాల కమిటీ గద్వాల మున్సిపాలిటీలోని మార్కెట్ యార్డులో కొత్తగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ వాణిజ్య దుకాణాల బహిరంగ వేలం నిర్వహించుటకు మున్సిపల్ కార్యాలయం సిద్ధంగా ఉన్నది. అయితే దుకాణాల వారీగా రిజర్వేషన్లు ఇతర వర్గాల వారిగా కేటాయించడం అయినది. కానీ అందులో ముస్లింలకు కేటాయించలేదు. మైనార్టీల యొక్క జీవనస్థితిగతులు చాలా దారుణంగా ఉన్నవి. సామాజిక రంగంలోనూ, ఆర్థిక రంగంలోనూ చాలా వెనుకబడి ఉన్నారు. సైకిల్ షాపు మెకానికులుగాను, పంచర్లు వేసే వారిగాను, పండ్ల బండిలో అమ్ముకునేవారు, కూలీలుగా మరియు చిన్న చిన్న పనులు చేస్తూ జీవితాన్ని నెట్టుకొస్తున్నారు. ఇతర వర్గాలకు కేటాయించిన రీతిలోనే ముస్లిం మైనార్టీలకు నాలుగు షాపులు రిజర్వ్ చేయగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికూర్ రెహమాన్, మొహమ్మద్ రహమతుల్లా, యూనుస్, మహబూబ్, ఇలియాస్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి నోచుకోని ఏడు గ్రామపంచాయతీలు

**వెలగని వీధిలైట్లు, లోపించిన పారిశుధ్యం**
**వీధుల్లో కుక్కలు స్వైర విహారం**
**నూతన కార్పొరేషన్ కమిషనర్ కన్నెత్తి చూడని వైనం**
**సెక్రటరీలు గ్రామాల్లో చురుకైన పాత్ర పోషించేవారు**





**సుజాతనగర్ ఆగస్ట్ 12( స్కై న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం లోని ఏడు గ్రామపంచాయతీలను కార్పొరేషన్ లో కలిపి అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిపిన సంఘటన సుజాతనగర్ లో ఏడు గ్రామపంచాయతీలో స్పష్టంగా కనిపిస్తుందని ప్రజలు అనుకుంటున్నారు.సుజాతనగర్ మండలం 2016లో మండలాల విభజనలోవిభజన జరిగి సుజాతనగర్ మండలం ఏర్పడింది. సుజాతనగర్ మండలంలో 20 గ్రామపంచాయతీలు ఏర్పడి గత ప్రభుత్వంలో ఆ గ్రామపంచాయతీలకు సరైన నిధులను కేటాయించి అభివృద్ధి మార్గంలో నడిపించారు. గ్రామాలే పట్టణాలకు ఆయువు పట్టు. సుజాతనగర్ గ్రామపంచాయతీలో ఉన్నప్పుడు గ్రామాలలో సెక్రటరీలు గ్రామాలను సందర్శించి గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంలో చురుకయినాకైన పాత్ర పోషించేవారు ఇప్పుడు ఆ పరిస్థితి సుజాతనగర్ లో ఏడు గ్రామ పంచాయతీలను కార్పొరేషన్ గా ఏర్పాటు చేసిన తర్వాత కనపడేలేదు. ఎక్కడ చూసినా పారిశుద్ధ్యం లోపించింది ఏడు గ్రామపంచాయతీలో ఏ గ్రామంలో సరైన సౌకర్యాలు మున్సిపాలిటీ అధికారులు కల్పించక ఎక్కడి కక్కడ కుప్పలు కుప్పలుగా పేరుకుపోయిన చెత్త చెదారంతో దుర్వాసన వెదజల్లుతూ నాలుగు డివిజన్లో ఉన్న గ్రామాల్లోకి వెళ్లాలంటే ఆ గ్రామాల్లో ఉన్న ప్రజలే ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షాకాలం సమీపించి రెండు నెలలు గడుస్తున్నా ఇంతవరకు కార్పొరేషన్ పరిధిలో ఉన్న గ్రామాలలో పిరికేడు బ్లీచింగ్ పౌడర్ చల్లిన సంఘటన కనబడలేదు. సుజాతనగర్ ప్రధాన రహదారిపై రోజుకు నాలుగైదు టాక్టర్లు పెట్టి ఆ సుజాతనగర్ ప్రధాన రహదారి పైన ఉన్న చెత్తాచెదారాన్ని ఆ,ఆ షాపుల్లో వచ్చే వ్యర్థాల్ని తొలగించడంలో చురుకైన పాత్ర పోషిస్తున్న ఈ మున్సిపాలిటీ అధికారులు గ్రామాలలో పేరుకుపోయిన చెత్త గురించి పట్టించుకునే పరిస్థితి లేదు. మున్సిపల్ కమిషనర్ కార్పొరేషన్ ఏర్పడ్డ తర్వాత సుజాతనగర్ లో పర్యటించిన సందర్భాలు ఎన్నో వేళ్లపైన లెక్కించుకోవచ్చు సుజాతనగర్ కార్పొరేషన్ కార్యాలయంలో అధికారుల పేర్లతో సమాచార హక్కు చట్టం బోర్డును ఏర్పాటు చేయకపోవడంతో అక్కడికి వచ్చే ప్రజలు వారి సమస్యలను ఎవరికి చెప్పుకోవాలి అర్థం కాక అయోమయంలో పడి తలలు గోక్కుంటున్నారు. సుజాతనగర్ పాత గ్రామపంచాయతీ కార్యాలయంలో మున్సిపల్ అధికారుల పేర్లతో కూడుకున్న సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని ప్రజలు కోరుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుస్తున్న నేటికీ మిషన్ భగీరథ నీళ్లు రాని గ్రామాలు ఎన్నో సుజాతనగర్ నాలుగు డివిజన్ల కార్పొరేషన్ లో కనబడుతున్నవి. మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని ప్రతి గ్రామంలో దోమల మందు పిచికారి చేయించాలని పారిశుధ్యం పనులు ముమ్మరం చేసి చెత్తాచెదారని తొలగించి దుర్వాసన వెదజల్లే ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాలను, శుభ్రం చేయించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి విష జ్వరాల నుంచి గ్రామాలలో ప్రజలను కాపాడాలని సుజాతనగర్ డివిజన్లో ప్రజలు కోరుకుంటున్నారు. పై విషయాలను అధికారులు గమనించి సరైన ప్రాతిపదికతో గ్రామాలలో పర్యటించి రాబోవు విష జ్వరాల విపత్తు నుంచి కాపాడాలని, వీధిలైట్లను బ్లీచింగ్ పౌడర్ దోమల మందు పిచికారి చేయించాలని ఆ గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## రైతులకు సకాలంలో ఎరువులు అందించాలి

**అధికంగా విక్రయిస్తే చర్యలు తప్పవు**
**ప్రతిక్షణం వైద్య సేవలు అందించాలి**
**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.**






**తెలకపల్లి ఆగస్టు 12( స్కై న్యూస్)** రైతులకు సకాలంలో ఎరువులు అందించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కోరారు మంగళవారం మండల కేంద్రంలోని ఎరువుల గోదామును ఆకస్మికంగా తనిఖీ చేసి ఎరువుల నిల్వ వివరాలను బహిరంగంగా ప్రదర్శించాలని ఆదేశించారు రైతులు నిశ్చింతగా ఉండాలని ఎరువుల కొరత లేదని సూచించారు. జిల్లాలో రైతుల అవసరాలకు తగిన ఎరువులు అందుబాటులో ఉన్నాయని అన్నారు రైతుల అవసరాలకు మించి విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని నిర్వాహకులను హెచ్చరించారు రైతులకు నాణ్యమైన ఎరువులు విక్రయించాలని కాలం చెల్లిన మందులను విక్రయించవద్దని సూచించారు అనంతరం ఎరువుల రికార్డులను పరిశీలించి ఈ పాస్ ద్వారా విగ్రహాలు కొనసాగిస్తున్న విధానాన్ని తనిఖీ చేశారు. స్టాకు కొంత మిగిలి ఉన్నప్పుడే ఇంటి అంటూ సమర్పించి ఎరువులను గోదాముకు తెప్పించుకోవాలని సూచించారు రైతుల అవసరానికి మించి ఎరువులను కొనుగోలు చేసి నిలువ చేయవద్దని ప్రభుత్వం రైతుల అవసరాల నిమిత్తం ఎరువులను అందుబాటులో ఉంచేందుకు సిద్ధంగా ఉందన్నారు అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి డెంగ్యూ మలేరియా నివారణకు ముందస్తు చర్యలను తీసుకోవడంతో పాటు ఆసుపత్రికి చేరుకునే ప్రతి రోగికి ప్రతిక్షణం వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. నిరంతరం సేవలు అందించినప్పుడే ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం ఏర్పడుతుందని అన్నారు ఆసుపత్రిలో రోగుల చేరిక ల్యాబ్ వైద్య సేవలపై తెలుసుకొని హాజరు నివేదిక తనిఖీ చేశారు. వైద్య సేవలో గురించి ఆరా తీయడంతో పాటు ఇమ్యునైజేషన్ తదితర సేవ వినియోగంపై నివేదికలను పరిశీలించారు. ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా అన్ని చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు ఈ కార్యక్రమాలలో తహసిల్దార్ జాకీర్ అలీ మండల వైద్యాధికారి డాక్టర్ అనిత మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## పివికే 5ఇంక్లైన్ గనిలో మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యుల సమావేశం






**సింగరేణి ఆగస్టు 12 (స్కై న్యూస్ ):** కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలేం రాజు ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియాలోని పివికే5ఇంక్లైన్ నందు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం ను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఆదేశానుసారం సింగరేణి సంస్థలోని ఉద్యోగులందరూ నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేస్తూ వినియోగదారులకు అందించేందుకు గాను ప్రతి ఒక్కరు మనకు నిర్దేశించిన లక్ష్యాన్ని రక్షణతో సమైఖ్యంగా, సమర్ధవంతంగా, సక్రమంగా, నిజాయితీతో నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలనే దృక్పదంతో మొత్తం 11 ఏరియాలలో మల్టీ డిపార్ట్మెంట్ టీమ్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని అందులో బాగంగా మన కొత్తగూడెం ఏరియాకు 2025 ఆగస్ట్ 12 న కొత్తగూడెం ఏరియాలోని పివికే.5ఇంక్లైన్ నందు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశంను ఏర్పాటు చేసినట్లుగా తెలియజేయడం జరిగింది. మరి ముఖ్యంగా పివికే.5ఇంక్లైన్ నందు అత్యధిక గైర్హాజరు ఉంటుందని అందువలన గనికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని అందుకోవడంలో వెనుకంజలో ఉందని అందువలన గైర్హాజరు శాతాన్ని తగ్గించి ఉత్పత్తిని పెంచాలని తెలియజేయడం జరిగింది అలాగే ఈ ఆర్థిక సంవత్సరంలో గనిలో ఎటువంటి సీరియస్ యాక్సిడెంట్ లేకుండా ఉత్పత్తి సాధించినందుకు గని ఉద్యోగులందరకి మల్టీ కమిటీ టీం సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏజెంట్, పివికే.5 ఇంక్లైన్ మాట్లాడుతూ మన సంస్థ, మన గని మన బాధ్యతలను వివరించే ఇటువంటి సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా మన సంస్థ యొక్క స్థితిగతులను తెలుసుకొనుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని అలాగే ప్రతి ఒక్కరూ అంకితభావంతో సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకతలను పెంచుదాం సంస్థను ముందుకు తీసుకుపోదాం అని తెలియజేయడం జరిగింది.అనంతరం డిజిఎం(ఐఈడి) ఎన్.యోహాన్ మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం యొక్క ఉద్దేశమును అనగా సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత, మిషనరీ పనితనం, ఉత్పత్తి వ్యయం ఉద్యోగుల సంక్షేమ కొరకు సింగరేణి సంస్థ తీసుకుంటున్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హాజరైన ఉద్యోగులందరికీ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జి.వి. కోటిరెడ్డి, ఎజిఎం (ఫైనాన్స్) కే. హనా సుమలత, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, డిజిఎం(ఐఈడి) ఎన్.యోహాన్, డిజిఎం (పర్సనల్), జి.వి. మోహన్ రావు, పివికే.5ఇంక్లైన్ ఏజెంట్ రామ్ భరోస్ మహాతో, మేనేజర్ ఎం.వి.ఎన్. శ్యాం ప్రసాద్, ఎస్.ఈ (ఐఈడి). కే.ఆర్.నాగభూషణం, గని రక్షణ అధికారి వై.వి.ఎస్.కే కిషోర్ బాబు, సంక్షేమ అధికారి షేక్. షకీల్, ఇతర ఉద్యోగులు, సూపర్వైజర్లు అధికారులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

## విజయవంతమైన శ్రీ రాఘవేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలు



**జోగులాంబ గద్వాల, ఆగస్టు 12 (స్కైన్యూస్):** భక్తుల పాలిట కల్పతరువు, మంత్రాలయం గురుసార్వభౌమ శ్రీ రాఘవేంద్ర స్వామి 354వ ఆరాధన ఉత్సవాలు గద్వాలలో గత మూడు రోజులు పాటు ఘనంగా జరిగాయి. గద్వాల పట్టణంలోని భీమ్ నగర్ లో గల శ్రీ రాఘవేంద్ర స్వామి దేవాలయంలో పూర్వారాధన,మధ్యారాదన, ఉత్తరారాధన సందర్భంగా శ్రీ స్వామి వారి బృందావనానికి పంచామృతాభిషేకం, అష్టోత్తర పారాయణము, హస్తోదకం, మంగళహారతులు, రథోత్సవం నిర్వహించారు. మంగళవారం ఉత్తరారాధన సందర్భంగా పవమాన హెూమం, రథోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మన్నూరు ప్రహల్లాద చారి పట్టణానికి చెందిన పలువురు భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకునీ మొక్కులు సమర్పించుకున్నారు.

## లైసెన్సుడ్ సర్వేయర్లకు 2వ విడత శిక్షణ



**జోగులాంబ గద్వాల, ఆగస్టు 12 (స్కై న్యూస్):** జిల్లాలోని లైసెన్సుడ్ సర్వేయర్లకు రెండో విడత శిక్షణను ఈనెల 18వ తేదీ నుండి నిర్వహించనున్నట్లు భూ కొలతలు, సర్వ శాఖ సహాయ సంచాలకులు రామ్ చందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 285 లైసెన్స్ సర్వేయర్లు ఉండగా ఇప్పటికే 285 మందికి శిక్షణ కార్యక్రమం పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన 130 మందికి రెండో విడతగా 50 రోజులు ప్రభుత్వ పని దినాలలో సర్వేయర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.

# శిశు మరణాలను అరికట్టడం అందరి బాధ్యత

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం ఆగస్టు 12 (స్కై న్యూస్ ):**జిల్లా పరిధిలో శిశు మరణాలను పూర్తిగా నివారించేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, ఆశా కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ట్రైనీ కలెక్టర్ సౌరభ్ శర్మ తో కలిసి శిశు మరణాల పర్యవేక్షణ మరియు ప్రతిస్పందన కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ సంవత్సరం జిల్లాలో నమోదైన 7 శిశు మరణాలపై వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు, జిల్లా వైద్య అధికారులు, వైద్య నిపుణులు, ఫీల్డ్ సిబ్బంది సమగ్ర సమీక్ష నిర్వహించారు. మరణాలకు గల కారణాలను విశ్లేషించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించి కఠినంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ప్రాణం అమూల్యమని, సమయానికి తీసుకునే జాగ్రత్తలు శిశువుల ప్రాణాలను కాపాడగలవని ఆయన అన్నారు. మహిళలు గర్భం దాల్చిన నాటి నుండి ప్రసవం వరకు అవసరమైన అన్ని వైద్య పరీక్షలు సమయానికి చేయించుకునేలా గ్రామస్థాయిలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తరచుగా గర్భిణీల ఇళ్లను సందర్శించాలి. రక్తహీనత నివారణకు పౌష్టికాహారం, అవసరమైన మందులు అందేలా చూడాలి. అంగన్వాడి సిబ్బంది పౌష్టికాహారంపై





మార్గదర్శకాలు ఇవ్వడంతో పాటు గర్భిణీల రిజిస్ట్రేషన్, ఆరోగ్య వివరాలను సక్రమంగా నమోదు చేయాలి. హై రిస్క్ గర్భిణీలకు ప్రత్యేక పర్యవేక్షణ, సమయానికి వైద్య సేవలు అందించాలి. గిరిజన గుత్తికోయల ప్రాంతాల్లో పిల్లల ఆరోగ్యం, తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా నిమోనియా పై అవగాహన కల్పించేందుకు వారికి అర్థమయ్యే విధంగా వీడియోలు, కార్యక్రమాలు రూపొందించాలని ఆదేశించారు. స్థానిక వెదురు వంటి వనరులను వినియోగించి ఆరోగ్య సంరక్షణకు అనువైన వస్తువులు తయారు చేసే శిక్షణ ఇవ్వాలని సూచించారు. శిశువులకు మొదటి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలు అందించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని, దీనిపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. శిశు మరణాల నియంత్రణకు ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, విధానాల అమలు మరియు వైద్య సేవలు అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశం అనంతరం జిల్లా వ్యాప్తంగా క్షయవ్యాధి (టీబీ) నివారణ అవగాహన కోసం రూపొందించిన గోడపత్రికలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, వైద్య నిపుణులు, వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బారి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు తప్పనిసరిగా ఈ జాగ్రత్తలు పాటించాలి

**మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సూచించారు**



**దేవరకద్ర ఆగస్టు 12 (స్కై న్యూస్):** దేవరకద్ర నియోజకవర్గ ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తగా ఉండాలి. పాడు పడ్డ లేదా పగుళ్లు ఉన్న ఇళ్లలో ఉండకూడదు. అత్యవసర పరిస్థితులు తప్ప బయటికి వెళ్లకూడదు. కరెంట్ స్థంబాలు, తెగిన వైర్లు దగ్గరికి వెళ్లకూడదు %-% ముట్టుకోకూడదు. వాగులు, వంతెనలు, నదులు దాటకూడదు. వర్షపు నీరు ఎక్కువగా చేరిన ప్రాంతాల్లో నడవకూడదు. చిన్నారులు, వృద్ధులు, గర్భిణీలు బయటకు వెళ్లకుండా చూడాలి. తాగునీటిని మరిగించి మాత్రమే ఉపయోగించాలి. ప్రజలు రక్షిత ప్రదేశాల్లో ఉండి, తగిన జాగ్రత్తలు పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## నేత్రపర్వంగా రాఘవేంద్ర స్వామి రథోత్సవం





**నారాయణపేట ఆగస్టు12( స్కై న్యూస్):**పట్టణంలోని శ్రీ రాఘవేంద్ర స్వామి వారి ఆలయంలో మంగళవారం ఉత్తరారాధనో త్సవాలను పురస్కరించుకొని మహారథోత్సవ వేడుకలు నేత్రపర్వాంగా ఈ ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజల తోపాటు సుప్రభాతం నిర్మల్యం పంచామృతాభిషేకం విశేష పుష్పాలంకరణ భజన పల్లకి సేవా మహిళల కోలాట విన్యాసలతో భజన సంకిర్తనలమధ్య మహ రాథోత్సవం కనకాభిషేకం మహా నైవేద్యం తీర్థ ప్రసాదవితర్ణ నిర్వహించారు ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు నర్సింహాచారి అనిల్ దేశాయి శ్రీపాద్ జ్యోషి రఘు ప్రేమ్ అజలపూర్ రాఘవేంద్ర, బీంషన్ రావ్, శేషు, సీతారామరావ్, ధరణి ధర్ గోపినాథ్, మంజునాథ్, జ్యోషి మహిళా సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి మహిళ స్వయం సహాయక సంఘం లో సభ్యురాలు గా ఉండాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం ఆగస్టు 12 (స్కై న్యూస్ ):**మహిళల ఆర్థిక, సామాజిక స్థిరత్వం సాధనలో భాగంగా జిల్లాలో ఇందిర మహిళా శక్తి కార్యక్రమం క్రింద అర్హులైన మహిళలు, వృద్ధ మహిళలు, దివ్యాంగులు కిషోర బాలికలను స్వయం సహాయక సంఘాలలో చేర్చేందుకు మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ఇప్పటి వరకు స్వయం సహాయక సంఘాలలో లేని అర్హులైన గ్రామీణ మహిళలను గుర్తించి, వారిని సెర్ప్ ఆధ్వర్యంలో ఋణ సౌకర్యాలు, జీవనోపాధి అవకాశాలు, చిన్నతరహా వ్యాపారాల ప్రోత్సాహం వంటి కార్యక్రమాలకు అనుసంధానించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడమే కాకుండా, గ్రామీణ సమాజంలో వారి స్థానాన్ని మరింత బలపరచాలని లక్ష్యంగా పెట్టుకుందని ఆయన అన్నారు. అందులో భాగంగా 60 ఏళ్లు పైబడిన వృద్ధ మహిళలతో 10%-%15 మంది సభ్యుల వృద్ధ స్వయం సహాయక సంఘాలు, దివ్యాంగులతో 5%-%15 మంది





సభ్యుల ప్రత్యేక సంఘాలు, అలాగే 15%-%18 సంవత్సరాల వయస్సు గల కిషోర బాలికలతో 10%-%15 మంది సభ్యుల సంఘాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సంఘాల ద్వారా వారికి ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక సాయం, శిక్షణ వంటి సదుపాయాలను అందించి, వారిని సమాజంలో మరింత చురుకుగా నిలిపేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి గ్రామ స్థాయి సహాయక సిబ్బంది, సి సి లు, ఏం ఎస్ ఓబీ లు చురుకుగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి అర్హురాలికి ఈ పథకం గురించి అవగాహన కల్పించడంతో పాటు, సంఘాలలో చేరడానికి అవసరమైన సదుపాయాలను అందించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు. ఈ సదస్సులో డి ఆర్ డి ఓ విద్యా చందన గ, అధనపు డి ఆర్ డి ఓ నీలేష్ , మహిళా శిశు సంక్షేమ అధికారి శ్ స్వర్ణలత లెనినా , ఎల్డీఎం రామిరెడ్డి , అడల్ట్ ఎడ్యుకేషన్ డి డి అనిల్ , జీఎం(జీఐసీ ) , జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సుజాత , డీపీఎం లు, ఏపీఎం లు, సీసీ లు, ఏం ఎస్ ఓబీ లు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా నిలుస్తాం...



**నాగర్ కర్నూల్ ఆగస్టు 12 (స్కై న్యూస్)** ఉద్యమ పార్టీ అయినా బిఆర్ఎస్ లోని కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తామని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు మంగళవారం యువ నేత డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి తో కలిసి మునిసిపాలిటీ పరిధిలోని ఎండబెట్ల గ్రామంలోని పార్టీ యువకుడు కొమీరే విష్ణు రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న వారు కుటుంబాన్ని పరామర్శించారు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని 20వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టకాలంలో పార్టీకి అంటగా నిలవాలని ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా నిలుస్తామని అన్నారు

# మాదక ద్రవ్యాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

**: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం ఆగస్టు 12 (స్కై న్యూస్ ):**జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని, మాదకద్రవ్యాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరము లో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశాన్ని నిర్వహించా రు. జిల్లాలో నమోదవుతున్న ఎన్డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం, నియంత్రణ చర్యలు, శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ విని యోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్, మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని అమలుచేయాలని సూచించారు. జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలి గే నష్టాలపై వైద్య



అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సెలింగ్ అందించేలా చర్యలు తీసుకోవాలనీ సూచించారు. డీ అడిక్షన్ సెంటర్ ద్వారా అవసర మైన వారికి చికిత్స అందించాలన్నారు. అటవీశాఖ అధికారులు వారి పరిధిలోని అటవీభూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని కలెక్టర్ డ్రగ్ ఇన్స్పెక్టర్‌కు సూచించారు. ఇంటర్ కళాశాలలో మాదక ద్రవ్యలు వినియోగం వల్ల జరిగే నష్టాలు పట్ల అవగాహన కల్పించడానికి ఈ వారం లో ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాలకు వ్యతి రేకంగా అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో విద్యార్థులకు, యువతకు, ప్రజల కు, విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, యువత గంజాయి డ్రగ్స్‌వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసి ర్యాగింగ్ మొదటిదశలోనే కట్టడి చేయాలని, కళాశాలల యాజమాన్యాలు, విద్యా ర్థుల అలవాట్లను, నడవడికను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ఈ సమావేశం లో జడ్ పి సి ఈ ఓ నాగలక్ష్మి,ఇంటర్మీడిట్ అధికారి వేంకటేశ్వరరావు, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, రవాణా శాఖ అధికారి వెంకటరమణ,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు సంబంధిత శాఖల అధికారుల తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ద్వారా 40 వేల రూపాయల ప్రమాద బీమా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**చిన్నచింతకుంట ఆగస్టు 12 (స్కై న్యూస్):** చిన్న చింతకుంట మండలం పల్లమరి గ్రామానికి చెందిన ఎల్. వెంకటన్న కరెంట్ షాక్ తో మృతి చెందడంతో, విద్యుత్ శాఖ ద్వారా 40 వేల రూపాయల ప్రమాద బీమా కు సంబంధించిన చెక్కును వారి కుటుంబ సభ్యులకు విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి అందజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ ఆర్గనైజింగ్ జిల్లా కార్యదర్శి కొత్త అరవింద్ కుమార్ రెడ్డి, చిన్నం చింతకుంట మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు వై నరేందర్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా కూటమి ఎంపీల అరెస్ట్ బీజేపీ నియంతృత్వానికి నియంత పాలనకు నిదర్శనం ఎమ్మెల్యే జి ఎం ఆర్



**దేవరకద్ర ఆగస్టు 12 (స్కై న్యూస్):** ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా ఈ సి కలవడానికి ప్రయత్నించిన ఇండియా కూటమి ఎంపీలను అరెస్టు చేయడాన్ని దేవరకద్ర శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. మోదీ, బీజేపీ ప్రభుత్వ నియంతృత్వ పోకడలకు ఇది పరాకాష్ట అని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. మోదీ ప్రభుత్వం, ఢిల్లీ పోలీసులు తమ ఇండియా కూటమి ఎంపీలను అడ్డుకున్నా 140 కోట్ల ప్రజలకు దేశంలో ఏం జరుగుతుందో తెలిసిందన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీహరికి 5 లక్షల ఎల్ఓసి ని అందజేసిన ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**దేవరకద్ర మదనాపూర్ ఆగస్టు 12 (స్కై న్యూస్):**మదనపురం మండల కేంద్రానికి చెందిన బోయ శ్రీహరి తండ్రి రాములు అనారోగ్యంతో(గుండె ఆపరేషన్) బాధపడుతున్న విషయాన్ని కాంగ్రెస్ స్థానిక నాయకుల ద్వారా దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి కి కి తెలియజేయడం తో మెరుగైన చికిత్స కోసం బాధిత కుటుంబానికి 500000 ఎల్ ఓ సి ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన శ్రీ రాఘవేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలు



**జోగులాంబ గద్వాల, ఆగస్టు 12 (స్కై న్యూస్):**గద్వాల పట్టణంలోని షేరెల్లి వీధిలో గల శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో 354 శ్రీ రాఘవేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. గత మూడు రోజులుగా స్వామివారికి పంచామృతాభిషేకాలు అర్చనలు హస్తోదకం రథోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విచారణ కర్త ప్రభాకర్ రావు, అర్చకులు,భక్తులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# రఘునందనరావుకు ఆగని బెదిరింపులు

**మెదక్, ఆగస్టు 12:**తెలంగాణకు చెందిన ఓ ఎంపీకి మూడు నెలలుగా బెదిరింపు కాల్స్ వస్తున్నాయి. అంతకు ముందు గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు కూడా ఇలాగే బెదిరింపు కాల్స్ వచ్చేవి. ఫోన్ చేసిన అగంతకులు ఇద్దరికీ చంపేస్తామని హెచ్చరిస్తున్నారు. ఇప్పుడ రాజాసింగ్‌కు బెదిరింపు కాల్స్ తగ్గాయి. మెదక్ ఎంపీ రఘునందన్‌రావుకు పెరిగాయి మూడు నెలల్లో ఆరుసార్లు బెదిరింపు కాల్స్ వచ్చాయి. గతంలో రాజాసింగ్‌కు ఫోన్ చేసిన అగంతకులను పోలీసులు పట్టుకోలేదు. ఆయనకు దుబాయ్ నుంచి కాల్స్ వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. కానీ, ఎవరినీ పట్టుకోలేదు. ఇక మెదక్ ఎంపీకి వస్తున్న బెదిరింపు కాల్స్ మధ్యప్రదేశ్ నుంచి వస్తున్నట్లు మాత్రం గుర్తించారు. కానీ, ఇప్పటి వరకు ఎవరినీ పట్టుకోలేదు. దీంతో అగంతకులు రెచ్చిపోతున్నారు. రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లోనే ఉన్నామని, సాయంత్రం వరకు చంపేస్తామని హెచ్చరించారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా ఎవరినీ పట్టుకోలేదు. తెలంగాణ పోలీసులు లేదా కేంద్ర నిఘా సంస్థలు దుండగులను గుర్తించడంలో విఫలమవుతున్నాయి. అత్యాధునిక సాంకేతికత, కమాండ్ కంట్రోల్ సెంటర్‌లు అందుబాటులో ఉన్నా దుండగులను గుర్తించకపోవడం అనుమానాలకు తావిస్తోంది.రఘునందన్ రావు గత జూన్ నుంచి ఆరు బెదిరింపు కాల్స్ వచ్చాయి.



వీటిలో కొన్ని మావోయిస్టుల పేరుతో వచ్చాయి. ఈ కాల్స్‌లో దుండగులు ఆయనను సాయంత్రం లోగా చంపేస్తామని, హైదరాబాద్‌లోనే ఉన్నామని బెదిరించారు. కొన్ని సందర్భాల్లో, ఆంధ్రప్రదేశ్ మావోయిస్టు కమిటీ ఆదేశాల మేరకు ఐదు బృందాలు ఆయనను లక్ష్యంగా చేసుకున్నాయని కూడా చెప్పారు. ఈ బెదిరింపులు ఛత్తీస్‌గఢ్‌లోని ఆపరేషన్ కాగర్‌కు ప్రతీకారంగా ఉండవచ్చని అనుమానిస్తున్నారు. అయితే, ఈ కాల్స్ వెనుక నిజమైన ఉద్దేశం లేదా గుర్తింపు ఇంతవరకు స్పష్టంగా తెలియలేదుతెలంగాణ ప్రభుత్వం కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కమాండ్ కంట్రోల్ సెంటర్, అత్యాధునిక సాంకేతికతను పోలీసులకు అందుబాటులోకి తెచ్చినప్పటికీ, ఈ కేసులో ఎటువంటి పురోగతి కనిపించడం లేదు. కాల్స్ మధ్యప్రదేశ్ నుంచి వస్తున్నట్లు గుర్తించినప్పటికీ, దుండగులను ట్రేస్ చేయడంలో పోలీసులు విఫలమవుతున్నారు. కాల్స్ ఇంటర్నెట్ ఆధారిత సేవల ద్వారా వస్తున్నాయని, దీనివల్ల దుండగుల వివరాలను గుర్తించడం కష్టమవుతోందని కొన్ని నివేదికలు సూచిస్తున్నాయి. తెలంగాణ, మధ్యప్రదేశ్ పోలీసుల మధ్య సమన్వయం సరిగా లేదని తెలుస్తోంది. కొందరు ఈ వైఫల్యం వెనుక రాజకీయ కారణాలు ఉండవచ్చని, దుండగులను కావాలనే పట్టుకోవడం లేదని అనుమానిస్తున్నారు.బెదిరింపుల నేపథ్యంలో రఘునందన్ రావుకు పోలీసులు భద్రతను కల్పించారు. సాయుధ సిబ్బంది, ఎస్కార్ట్ వాహనం అందుబాటులో ఉన్నాయి. అయినప్పటికీ, వరుస బెదిరింపులు ఆయన అనుయాయులు, పార్టీ కార్యకర్తల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ ఘటనలు రాజకీయ నాయకుల భద్రతపై ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ముఖ్యంగా, ఒక ఎంపీకి వస్తున్న బెదిరింపులను నియంత్రించలేనప్పుడు సామాన్య పౌరుల భద్రత గురించి ఆలోచించాల్సిన అవసరం ఉంది.

# సమాజ భవిష్యత్తు యువశక్తిపైనే ఉంది

ఈదునూరి శంకర్
జాతీయ యువజన అవార్డు గ్రహీత.

**రామగుండం:** అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఈరోజు స్థానిక గోదావరిఖని శాఖ గ్రంధాలయంలో యువ మిత్ర సేవా సమితి ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత ఈదునూరి శంకర్ పాల్గొని మాట్లాడుతూ మన దేశం, మన సమాజం, మన



భవిష్యత్తు ౨ ఇవన్నీ యువత శక్తిపైనే ఆధారపడి ఉన్నాయి. యువత కలలు కనాలి, ఆ కలలను కార్యరూపంలోకి తేవాలి, సమాజానికి మార్గదర్శకులు కావాలి. ఈ ప్రత్యేక దినం మనకు స్ఫూర్తి, ఆత్మవిశ్వాసం, సేవా భావం అనే మూడు విలువలను గుర్తు చేస్తుంది. విద్య, సాంకేతికం, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సమానత్వం ౨ ప్రతి రంగంలోనూ యువత ముందుండాలి. మన ఆలోచనలు సానుకూలంగా ఉంటే, మన కృషి నిబద్ధతతో ఉంటే, మన దేశ అభివృద్ధిలో మనం గొప్ప పాత్ర పోషించగలుగుతాం. ప్రతి యువకుడు మరియు యువతి దేశభక్తి, క్రమశిక్షణ, సేవా భావం అనే మార్గంలో నడుస్తూ, ప్రపంచంలో మార్పు తీసుకురావాలి. యువత ఒక్కరి విజయమే కాకుండా, సమాజం మొత్తం అభివృద్ధికి కృషి చేయాలి.మన అందరం కలిసికట్టుగా జ్ఞానం, కృషి, సేవ అనే త్రివేణి సంగమంగా మారి, రాబోయే తరాలకు వెలుగైన భవిష్యత్తు సృష్టిద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం యువ మిత్ర సేవా సమితి నాయకులు ఎలకంటి సుధీర్, ఉట్ల సురేష్ ,నాగేష్ లతోపాటు గ్రంధాలయ పాఠకులు పాల్గొన్నారు.

# సమాధులపైనే చెత్త పడేస్తున్నారు...

**అదిలాబాద్, ఆగస్టు 12:**శ్మశాన వాటికలు, డంపు యార్డులుగా మారిన దృష్టాంతం ఎక్కడా కనిపించదూ. స్మశాన వాటికలో ఎక్కడైనా సమాధులే ఉంటాయి. కానీ బెల్లంపల్లిలో మాత్రం శ్మశాన వాటికలో సమాధులతో పాటుగా చెత్త కుప్పలూ ఉండ డం రాష్ట్రంలో ఏ మున్సిపాలిటీలో ఎరుగం. ఈ విచిత్ర పరిస్థితి బెల్లంపల్లి బల్దియాలో మాత్రమే తాండవిస్తోంది.మంచిర్యాల జిల్లా రెండవశ్రేణి గ్రేడ్ బెల్లంపల్లి మున్సిపాలిటీకి డంపుయార్డు కష్టాలు వీడటం లేదు. డంపుయార్డు సౌక ర్యం లేక ఎక్కడబడితే అక్కడ చెత్తను పడేస్తున్నారు. ఈ పని చేసేది ప్రజలు కాదు... అధికారుల ఆదేశం మేరకు సాక్షాత్తు మున్సిపల్ పారిశుద్ధ సిబ్బంది చేయడం గమ నార్హం. ఇలా పారిశుధ్య సిబ్బంది వ్యవహరించడానికి ప్రధాన కారణం డంపు యార్డు లేకపోవడమే.కాగా మున్సిపల్ అధికారుల్లో చిత్తశుద్ధి లోపించడమే ఇందుకు ప్రధాన కారణం అన్న విమర్శలు వారిపై ఉన్నాయి. పారిశ్రామిక ప్రాంతమైన బెల్లంపల్లి మున్సిపాలిటీలో డంపు యార్డు లేకపోవడం మరీ విడ్డూరంగా ఉందని పలువురు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో 34 వార్డులు ఉన్నాయి. కాగా వార్డుల రీత్యా మున్సిపాలిటీ గరిష్ట స్థాయిని సూచిస్తోంది.డంప్ యార్డుపై పురపాలక మండలకి ఏమాత్రం పట్టింపు కనిపించడం లేదన్న విమర్శలు సర్వత్రావ్యక్తం మవుతున్నాయి. పట్టణంలోని 34 వార్డుల్లోనూ సేకరించిన చెత్తను ఎక్కడ డంపు చేయాలో అర్థం కాని పరిస్థితిలో పారిశుద్ధ సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. నిత్యం విధి నిర్వహణలో పారిశు ద్ధ్య కార్మికులు చెత్తను ఎక్కడ వేయాలో అర్థం కాని ఆగమ్యగోచారంలో పనిచేస్తున్నా రు.చేసేదేమీలేక ప్రతినిత్యం చెత్తను పట్టణ శివారులో డంపు చేసి కార్మికులు ఊపిరి పీల్చుకునే పరిస్థితిలో ఉన్నారు. సేకరించిన చెత్తను పడేయడానికి కార్మికులు అష్ట కష్టాలు పడుతున్నారు.డంపు యార్డు సౌలభ్యం కొరవడి చెత్తను శ్మశాన వాటికల్లో పడేస్తున్నారు. కుప్పలు తెప్పలుగా చెత్తకుప్పలతో శ్మశాన వాటికలు కనుమరుగవుతున్నాయి. సమాధుల మీదనే చెత్తను పడేస్తున్నారు. ఇంక్లైన్ బస్తీ, కన్నాలబస్తీ, మార్కెట్ యార్డ్ వెనుకాల శ్మశాన వాటికలను ఇప్పటికే చెత్తతో నింపేశారు.పట్టణంలో ఇప్పటి వరకు అన్ని స్మశాన వాటికలు చెత్త కుప్పలతో నిండిపోయాయి. ఇక మిగిలింది గోల్ బంగ్లా శ్మశాన వాటికను అధికారులు గుత్త పట్టారు. పట్టణంలో సేకరించిన యావత్తు చెత్తను ట్రాలీలతో ఈ శ్మశాన వాటికలోనే డంపింగ్ చేస్తున్నారు. చెత్త కుప్ప లు పేరుకొని వర్షానికి తడిసి తీవ్ర దుర్గంధాన్ని వెదజల్లుతున్నది. గురజాలకు వెళ్లే ప్రధాన రహదారి పక్కనే చెత్తను డంపు చేసిన చెత్త కుప్పలు పేరుకుపోయి ఉన్నాయి.రహదారి గుండా ప్రజలు దుర్వాసనను తట్టుకోలేక ముక్కు మూసుకొని వెళ్లే పరిస్థితి నెలకొంది. అధికారుల అనాలోచితం డంప్ యార్డుకు పరిష్కారం దొరకక ప్రజలకు శాపంగా మారింది. శాశ్వత పరిష్కారం వైపు అధికారులు దృష్టి పెట్టడం లేదన్న విమర్శలు ఉన్నాయి. 1987 మున్సిపల్ ఆవిర్భా వం తదనంతరం డంప్ యార్డును బెల్లంపల్లి పాలిటెక్నిక్ కళాశాల శివారులో ఏర్పాటు చేశారు.ఈ డంప్ యార్డులో చెత్తను కాల్చివేయడంతో తద్వారా వచ్చే పొగ సమీపం లో ఉన్న కన్నాల బస్తి, మధునన్న నగర్, ఇందిరమ్మ కాలనీ, కొత్త బస్టాండ్ ఏరియా ప్రజలను ఊపిరి సలపనివ్వలేదు. అనునిత్యం పొగ మేఘాలు కాలనీలను కమ్మేసి నరకాన్ని చూపించాయి. పిల్లలు, వృద్ధులకి ప్రాణ సంకటంగా మారింది. డంపు యార్డును ఎత్తివేయాలని ప్రజలు ఆందోళనకు దిగారు. కన్నా ల బస్తి, మధునన్ననగర్, కొత్త బస్టాండ్ ప్రజ లు దినమొక గండంగా కాలం వెళ్లి తీశారు. ప్రజలు అనారోగ్యానికి గురయ్యారు. ప్రజల ఒత్తిడి మేరకు డంపు యార్డును అధికారు లు ఎత్తివేయక తప్పలేదు. ఇక అప్పటినుంచి డంప్ యార్డ్ కు అనువైన స్థలం దొరకలేదనే వంకతో కాలయాపన అవుతూనే ఉంది.అధికారుల చిత్తశుద్ధిలేమి, నిర్లక్ష్యం వెరసి బెల్లంపల్లిలో డంపు యార్డుకి ముహూర్తం రావడం లేదు. డంపు యార్డు ఏర్పాటుపై చిత్తశుద్ధి కనపరచాలని ప్రజలు కోరుతున్నా రు. బెల్లంపల్లి శివారులో విశాలమైన ప్రభు త్వ స్థలాలు కోకోలుగా ఉన్నాయి. అధికారులకు డంపు యార్డుపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఇట్టే ఫలించక మానదు. ఇకనైనా అధికారులు జాప్యం చేయకుం డా ప్రజలకు ఇబ్బంది కలగకుండా అనువైన స్థలంలో డబ్బు యార్డు ను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. సమాధుల్లో చెత్త కుప్ప లు నింపివేసి చేతులు దులుపుకోవడం అటుంచితే తమ జ్ఞాపక చిహ్నాలను చెత్త కుప్పలతో నింపేసి అవమానించినట్టుగా స్థానిక ప్రజలు భావిస్తున్నారు.ఈ విషయా న్ని అధికారులు పరిగణంలోకి తీసుకోవాల్సింది ఉంది. ఇప్పటివరకు వారి మనో భా వాలను గాయపరచిన విషయాన్ని మున్సిపల్ అధికారులు తమను తాము పరిశీలిం చుకోవాలి. ప్రజల పట్ల వారి మనో భావాల ను గౌరవించడం అధికారుల ప్రధాన విధిలో ముఖ్యమైనదిగా పలువురు వారికి గుర్తు చేస్తున్నారు

# కొంప ముంచుతున్న డేటింగ్ యాప్స్...

**హైదరాబాద్, ఆగస్టు 12:**ప్రస్తుతం డేటింగ్ యాప్‌లు ఎక్కువగా ఉంటున్నాయి. ఇందులో తెలియని వ్యక్తులతో డేటింగ్ చేస్తుంటారు. చివరకు ఇదే కొంపముంచుతుంది. తాజాగా ఇలాంటి ఘటనే హైదరాబాద్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఎల్‌జీబీటీ డేటింగ్ యాప్ ద్వారా హైదరాబాద్‌కు చెందిన ఓ 65 ఏళ్ల వ్యక్తి ఓ యువకుడితో మాట్లాడాడు. మొదట్లో చాటింగ్ చేసుకునే వారు. ఆ తర్వాత ఓ హోటల్‌లో ఇద్దరు కలిశారు. వీరిద్దరూ కలిసి నగ్నంగా ఉన్న సమయంలో మరో ఇద్దరు వ్యక్తులు వీరి ఫోటోలు తీసి బెదిరించారు. 65 ఏళ్ల వ్యక్తి నుంచి డబ్బులు వసూలు చేశారు. ఎన్ని సార్లు ఇచ్చినా మళ్లీ అడగడంతో ఆ వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేశారుప్రస్తుతం హైదరాబాద్‌లో ఇలాంటి కేసులు పెరుగుతున్నాయి. ఇలాంటి డేటింగ్ యాప్‌లో కలిసి మోసం చేస్తున్నారు. ఎక్కువగా స్వలింగసంపర్కుల మధ్య ఇలాంటివి జరుగుతున్నాయి. సాధారణంగా ఈ ఎల్‌జీబీటీ యాప్స్‌లో లెస్బియన్, గే, బైసెక్సువల్, ట్రాన్స్‌జెండర్స్ ఉంటారు. ఇందులో ఎవరైతే ధనికులు ఉంటారో వారినే టార్గెట్ చేసి మోసం చేస్తున్నారు. వీరికి ఈ యాప్స్ ద్వారా దగ్గర అయ్యి ముగ్గులోకి దించుతున్నారు. ఆ తర్వాత వారిని హోటల్స్, ఫామ్ హౌస్‌లకు పిలిచి మత్తులోకి దించి నగ్న ఫోటోలు తీస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌కి చెందిన మరో డాక్టర్‌కు కూడా ఇలానే జరిగింది. ఒక యాప్‌లో పరిచయమైన వ్యక్తితో చాటింగ్ చేశాడు. ఆ తర్వాత ఆ వ్యక్తి పిలవగానే ఒక ఫామ్‌హౌస్‌కు వెళ్లాడు. అక్కడ ఇద్దరూ మద్యం తాగారు.మద్యం మత్తులో ఉన్నప్పుడు, ఆ వ్యక్తి డాక్టర్ నగ్న ఫోటోలు తీశాడు. ఈ విషయం తెలియని డాక్టర్ అక్కడి నుంచి తిరిగి వచ్చాడు. కానీ కొన్ని రోజుల తర్వాత గుర్తు తెలియని వ్యక్తులు డాక్టర్ నగ్న ఫోటోలను వాట్సాప్‌లో పంపి, బ్లాక్‌మెయిల్ చేయడం మొదలుపెట్టారు. భయపడిన డాక్టర్ మోసగాళ్లు అడిగిన డబ్బులు ఇచ్చారు. ఇలాంటి కేసులు ఎక్కువగా రావడంతో పోలీసులు వీరిపై నిఘా పెట్టారు. డేటింగ్స్, ట్రాన్స్ వారిని గుర్తిస్తున్నారు. మోసం చేసేవారు ముందుగా ఎల్‌జీబీటీ యాప్స్‌లో సభ్యత్వం తీసుకుంటారు. ఆ తర్వాత పలుకుబడి, డబ్బులు ఉన్న వారిని టార్గెట్ చేస్తారు. వారితో ప్రేమగా మాట్లాడి, స్నేహం చేసి మెల్లిగా తమ ఉచ్చులోకి లాగుతారు. ఇలాంటి మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలిపారు. ప్రస్తుతం సోషల్ మీడియా ఎక్కువ కావడంతో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. తెలియని వ్యక్తులను కలిసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. మత్తులోకి ఎక్కించి ఆ తర్వాత చీట్ చేస్తున్నారని తెలిపారు.

# దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్

**ఖనిలో ఘనంగా ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు.**

**విద్యార్థులకు అండ ఏఐఎస్ఎఫ్ జెండా.**

**ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం.**

**గోదావరిఖని :** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని స్థానిక మార్కండేయ కాలనీలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం ముఖ్యఅతిథిగా హాజరై



శ్వేత-అరుణ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ భారతదేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘమని,స్వాతంత్రం రాకపూర్వమే 1936 ఆగస్టు 12న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని, లక్నో నగరంలోని బెనారస్ యూనివర్సిటీలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య పురుడోసుకున్నదాని,కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం ఏదైనా ఉన్నదంటే అది ఒక్క ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘమే అని, నాటి నుంచి నేటి వరకు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ పాఠశాలలలో కళాశాలలలో మౌలిక సదుపాయాల కల్పించాలని, పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ,ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని, మెస్ ,కాస్మోటిక్ చార్జీలను ధరలకు అనుగుణంగా పెంచాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని, విద్యాశాఖ మంత్రిని వెంటనే కేటాయించాలని, గురుకుల విద్యార్థులకు సొంత భవనాలను కేటాయించాలని అనేక సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు, ఉద్యమాలు చేస్తున్న ఏకైక సంఘం ఏఐఎస్ఎఫ్ అని ఆయన అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఇచ్చే పిలుపులకు విద్యార్థి లోకం ఏఐఎస్ఎఫ్ ఇచ్చే పిలుపులను విజయవంతం చేయాలని, విద్యార్థులకు అండ, ఏఐఎస్ఎఫ్ జెండా ఎల్లప్పుడూ ఉంటదని ఆయన అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మొలుగూరి నితిలేష్, జిల్లా కోశాధికారి ఎల్కపల్లి సురేష్, రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు మాతంగి సాగర్, గొడిసెల ప్రణీత్, తడిగొప్పుల సాయి అనుప్, కట్ల అభినయ్ , రౌతు విదిష తదితరులు పాల్గొన్నారు.

# అంగారక చతుర్థి పూజలందుకున్న మంథని మహాగణపతి

**-అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు**

**మంథని:** అంగారక చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ మహాగణపతి దేవాలయం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. మంథని పట్టణంలోని తమ్మిచెరువు కట్ట వీధిలో గల శ్రీ మహాగణపతి దేవాలయం ఎంతో విశిష్టత సంతరించుకుంది. ప్రతి నెలలో పౌర్ణమి తర్వాత సంకటహర చతుర్థి వస్తుంది. ప్రతీ నెలలో బహుళపక్షంలో వచ్చే చతుర్దశి తిథి మంగళవారంతో కలిసి వస్తే దానిని అంగారక చతుర్థిగా పిలుస్తారు. అంగారక చతుర్థి ప్రత్యేకత ఏంటంటే సూర్యగ్రహణంతో సమానమైన శక్తి ఈ తిథికి ఉంటుందట. సూర్యగ్రహణం రోజు స్నానం, దానం, పితృ కార్యం చేస్తే ఎటువంటి ఫలితాలు కలుగుతాయో, అంగారక చతుర్దశి రోజు కూడా స్నానం, దానం చేస్తే అటువంటి ఫలితాలే కలుగుతాయట..దేవతలలో మొట్టమొదట పూజించబడే ఎంతో విశిష్టత కలిగిన శ్రీ విఘ్నేశ్వరున్ని పూజించడం వల్ల అన్ని కష్టాలు తొలగిపోయి అంతా శుభం జరుగుతుందనే విశ్వాసంతో సంకష్టహర చతుర్థి దీక్షను స్వీకరిస్తారు. ఈ రోజున భక్తులు గణేశుడిని పూజించి, ఉపవాసం ఉంటారు. కొత్తగా సంకష్టహర చతుర్థి ఉపవాసాలు ఉండాలనికునేవారు అంగారక చతుర్థి నుండి దీక్షను ప్రారంభిస్తారు. రాత్రి చంద్రుడిని చూసిన తర్వాత ఉపవాసం విరమిస్తారు. ఇది



అడ్డంకులను తొలగించి మరియు జ్ఞానం, శ్రేయస్సు,అదృష్టానికి దేవుడైన గణేశుడికి అంకితం చేయబడిన పవిత్రమైన రోజని హిందూమత పండితులు చెబుతున్నారు.గణపతికి ఇష్టమైన వారం మంగళవారం అలాగే నవగ్రహాల్లోని కుజ గ్రహ దోషం పోవాలన్న మంగళవారం వచ్చే అంగారక చతుర్థి రోజున "ఓం గం గణపతియై నమః " వంటి మంత్రాలను జపిస్తూ దుర్వా గడ్డి, తాజా పువ్వులు, నెయ్యి దీపాలు, ధూపంతో స్మరిస్తూ విఘ్నేశ్వరున్ని దర్శించుకుంటే అన్ని సంకటాలు తొలగిపోతాయి.. అంగారక చతుర్థి నాడు వ్రతం ఆచరించడం వల్ల జాతకంలో కుజ దోష సమస్యలు తొలగిపోతాయి. అంతేకాకుండా చేసే పనులలో సంకటాలు తొలగి విజయాలు చేకూరుతాయని శాస్త్రవచనం. ఈరోజు సంకష్టి ఉపవాసాలు ఉండేవారు మహా గణపతికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేస్తూ ఉంటారు. అలాగే ప్రతినిత్యం ఎందరో భక్తులు ఆలయంలో గణపతిని దర్శించుకొని వెళుతుంటారు. ఈ రోజున విఘ్నేశ్వరునికి ఇష్టమైన గరిక ( దూర్వాలు ) సమర్పించడం అలాగే 21 ఉండ్రాళ్ళు నైవేద్యంగా సమర్పిస్తే విఘ్నేశ్వరునికి ప్రీతిపాత్రలవుతారు అని శాస్త్రాల్లో పేర్కొనబడింది. ఈ రోజున చంద్రోదయం అనంతరం భోజనం చేయడం ఈ దీక్షలో ప్రధానంగా చెప్పుకోవచ్చు. ముఖ్యంగా అంగారక చతుర్థి రోజున మంథని పట్టణ ప్రజలే కాకుండాచుట్టుపక్కల గ్రామాల నుండి సైతం అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. అంగారక చతుర్థి ని పుష్కరించుకొని దేవాలయంలో గణపతి హోమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పల్లి రాము ఆలయానికి వచ్చిన భక్తులకు సంకల్పాలు, అర్చనలు, అభిషేకాలు చేయించారు. ఆలయం లోని స్వామి వారిని అలంకరిస్తూ భక్తుల సౌకర్యార్థం అర్చకులు పల్లి సంజీవ్, పల్లి రాము సోదరులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# ముంపు ప్రాంతాలను పరిశీలించిన జీహెచ్ంఎసి కమిషనర్, ఎమ్మెల్యే బలాల

**హైదరాబాద్:**నగరంలో తరచుగా వరద ముంపుకు గురవుతున్న మలక్పేట్ ప్రాంతంలో పరిస్థితిని జీహెచ్ంఎసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్, స్థానిక ఎమ్మెల్యే అహ్మద్ బాలాల పరిశీలించారు. మలక్ పేట్ రైల్వే బ్రిడ్జి, అజంపురా, నల్గొండ క్రాస్ రోడ్డు లో వరద నీళ్ళు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు సాఫీగా వెళ్లేందుకు జీహెచ్ంఎసి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి సందర్శించడం జరిగింది. వరద నీరు, పంపింగ్ మిషన్లు, అధికారులు పరిశీలించారు. తాజా వర్షాల కారణంగా మలక్పేట్ ప్రధాన రహదారిపై నిలిచిపోయిన వరదనీరు స్థానికులకు, వాహనదారుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో జీహెచ్ంఎసి కమిషనర్ కర్ణన్, స్థానిక ఎమ్మెల్యే అహ్మద్ బాలాల చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అధికారులు, సిబ్బందితో మాట్లాడి, నీటి తొలగింపు పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. "పంప్సెట్లను మరింతగా వినియోగించి, రాత్రి పగలు పనులు జరిపి, రహదారి మీద నిలిచిన నీటిని తొలగిస్తాం. వరద నీరు సాఫీగా వెళ్లేందుకు పక్కా ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు. భవిష్యత్తో ఇలాంటి సమస్యలు రాకుండా శాశ్వత పరిష్కార చర్యలు చేపడతామని జీహెచ్ంఎసి కమిషనర్ కర్ణన్ తెలిపారు.

## జాతీయస్థాయి కరాటే పోటీల్లో మంథని జపాన్ సిట్టోరియం షికోకై కరాటే విద్యార్థుల ప్రతిభ

-వెండి కాంస్య పథకాలు సాధించిన విద్యార్థులు




**మంథని:** దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో మంథని జపాన్ సిట్టోరియం షికోకై కరాటే విద్యార్థుల అత్యంత ప్రతిభ కనబరిచి వెండి కాంస్య పథకాలు సాధించారు. ఈనెల ఏడవ తేదీ నుండి న్యూ ఢిల్లీ లో తాల్కటోర ఇండోర్ స్టేడియంలో నాలుగు రోజులపాటు నిర్వహించిన 19వ ఆల్ ఇండియా ఇండిపెండెన్స్ కప్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో కరాటే శిక్షకులు కావేటి సమ్మయ్య ఆధ్వర్యంలో ఉచిత కరాటే శిక్షణ ద్వారా పెద్దపెల్లి జిల్లా మంథని కి చెందిన జపాన్ షెటోరియో షికొకై కరాటే విద్యార్థిని విద్యార్థులు అండర్ 17, అండర్ 14 కథ మరియు కుమితే విభాగాలలో అత్యంత ప్రతిభ కనబరిచారు..అండర్ 17 కుమితే విభాగంలో ఎండి తహసిన్ తైభ వెండి పతకం, కథ విభాగంలో కాంస్య పథకం.. అండర్ 14 కుమికే విభాగంలో పోగుల శివ సాకేత్ కాంస్య పథకం.. బండారి మణికంఠ కథ విభాగంలో కాంస్య పథకం.. మారేడు కొండ రిషి కథ విభాగంలో కాంస్య పథకం సాధించారు. ఈ సందర్భంగా శిక్షకులు కావేటి సమ్మయ్య మాట్లాడుతూ గత 25 సంవత్సరముల నుండి మంథనిలో ఉచిత కరాటే శిక్షణ ఇస్తూ అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలలో మంథని కి మలేషియాలో బంగారు వెండి పథకం హర్యానాలో బంగారు పతకం మధ్యప్రదేశ్లో బంగారు పతకం గోవాలో బంగారు పథకం ఇలా ఎన్నో అంతర్జాతీయ జాతీయ రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో మా విద్యార్థులు ఎన్నో పథకాలు సాధించి పెట్టడానికి ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థుల కు శిక్షణ ఇచ్చానన్నారు. ఈ పథకాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను షిటోరియు షికొకై ఇండియా అధ్యక్షులు మరియు కరాటే ఇండియా ఆర్గనైజేషన్ అధ్యక్షులు ఢిల్లీ భరత్ శర్మ, తెలంగాణ స్పోర్ట్స్ కరాటే అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ శిఖోకాయి రిప్రెజెంటివ్ పాలకుర్తి పాపయ్య, తెలంగాణ కార్య నిర్వహణ అధ్యక్షులు గుంటుపల్లి సమ్మయ్య, మల్యాల రామస్వామి,ఇన్స్ట్రక్టర్స్ నాగలి రాకేష్, జడగల శివాని, శివ గణేష్, మెట్టు హాసిని, కే శ్వేత నందన, టి హర్షిని, పి హర్షవర్ధన్ లు అభినందించారు. ఉచిత కరాటే శిక్షణ పొందడానికి ఆసక్తిగల విద్యార్థిని విద్యార్థులు 9848503412 నెంబర్లో సంప్రదించాలన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు స్కూల్లు

మండల విద్యాధికారికి ఫిర్యాదు చేసిన కొలకాని రాజు...




**జమ్మికుంట:** జమ్మికుంట పట్టణంలోని ఒక ప్రైవేట్ హైస్కూల్, లో టిసి కోసం రెండు వేల రూపాయలు డిమాండ్ చేయగా విద్యార్థి తండ్రి ఎడ్ల శ్రీనివాస్, నిరసన వ్యక్తం చేస్తూ విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేసింది కాకుండా టిసి కోసం విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అదనంగా రెండు వేల రూపాయలు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు, నేను నిరుపేద రైతును ఫీజు కట్టడానికి డబ్బులేక ప్రభుత్వ స్కూల్లో నా కుమారుడిని చేర్పించానని , రెండు నెలల నుంచి స్కూల్ యాజమాన్యం నన్ను ఇబ్బంది పెట్టగా బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, దృష్టికి తీసువెళ్ళానని, స్వయంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, స్కూల్ కి వచ్చి టిసి కి డబ్బులు ఎందుకు అనగా స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి, రెండు వేల రూపాయలు కడితేనే టిసి ఇవ్వడం జరుగుతుందని, మాకు జిల్లా, మండల విద్యాశాఖాధికారులకు ఖర్చులు ఉంటాయని తెలిపారు, టిసి కి డబ్బులు కడుతాం దానికి రసీదు ఇవ్వమని అడుగగా అలా ఇవ్వమని తెలుపగా, మండల విద్యాధికారి హేమలతకు ఫోన్లో కొలకాని రాజు, సంప్రదించగా టిసి కి ఎలాంటి డబ్బులు కట్టాల్సిన అవసరం లేదని, మీరు వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారని బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లగా సాయంత్రం వచ్చి టిసి తీసుకోవాలని బతిమాలడం ఏంటని ? ప్రశ్నించారు, ఈ సందర్భంగా కొలకాని రాజు, మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోని ఇట్టి స్కూల్ పై మండల, జిల్లా విద్యాశాఖాధికారులకు ఫిర్యాదు చేస్తామని, జమ్మికుంటలోని ఏ విద్యా సంస్థలైన టిసిల కోసం విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అక్రమంగా డబ్బులు డిమాండ్ చేస్తే విద్యా సంస్థలను ముట్టడి కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు, ఈకార్యక్రమంలో జిల్లా యువమోర్చ అధికార ప్రతినిధి కైలాసకొటి గణేష్, పట్టణ ఉపాధ్యక్షులు ఇటుకాల స్వరూప, రాకేష్ ఠాకూర్, మేడిపల్లి మహేష్, సిరియాల విజయ్, మ్యాదరి శంకర్, తదితరులు పాల్గొన్నారు

## అత్యవసర పరిస్థితులలో ప్రాణాలు నిలబెట్టాలనే లక్ష్యం నాది

కొరవడిన వసతుల కల్పన కోసం ఆరోగ్యశాఖమంత్రికి లేఖ వ్రాస్తా

క్రిటికల్ కేర్ సెంటర్(అత్యవసర వైద్య సేవలు)ను పరిశీలించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి




**వనపర్తి:**జిల్లా కేంద్రములో క్రిటికల్ కేర్ సెంటర్ (అత్యవసర వైద్య సేవల విభాగం)నిర్మాణం,ఆధునిక పరికరాలను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బి.ఆర్.ఎస్ శ్రేణులతో కలసి పరిశీలించారు.

**ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ..**

ఒక్క రూపాయి ఖర్చు లేకుండా సామాన్య పేద ప్రజలకు వైద్యం అందాలన్న సదుద్దేశ్యంతో ఆనాడు కె.సి.ఆర్ మండల స్థాయి,జిల్లా స్థాయి ఆసుపత్రులు అధునాతనమైన పరికరాలతో ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. అందులో భాగంగానే జిల్లా కేంద్రంలో నా హాయంలో 17కోట్లతో క్రిటికల్ కేర్ సెంటర్ (అత్యవసర వైద్య సేవల విభాగం)అధునాతన పరికరాలతో మంజూరు చేయించాము అని అన్నారు ఇట్టి నిర్మాణం,ఎక్విప్మెంట్లు గూర్చి ఏ.ఈ సాదిక్,కాంట్రాక్టర్ చంద్రమోహన్ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు .దాదాపు సమకురీనాయని వారు తెలిపారు. క్రిటికల్ కేర్ సెంటర్ లో 50బెడ్సులో ఒకేసారి 50మందికి అత్యవసర వైద్య సేవలు అందుతాయి అని అదేవిధంగా 25 ఇంటెన్సివ్ కేర్ యూనిట్(%×.జ.ఖ%) బెడ్స్ తో వైద్యం అందిస్తారని నిరంజన్ రెడ్డి తెలిపారు. టి దయాగ్నిటిక్ హబ్ ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించాలని 2కోట్ల 40లక్షలతో సి.టి స్కాన్ ఏర్పాటు చేశామని ఇందులో 135 పరీక్షలు నిర్వహించడానికి టి దయాగ్నటిక్ హబ్ సెంటర్ మంజూరు చేసి సేవలు అందిస్తున్నామని అన్నారు.ఇందులో 30,40పరీక్షలు నిర్వహించడం లేదని తెలిసిందని ఇట్టి విషయములో జిల్లా కలెక్టర్ తో మాట్లాడి మెరుగైన పరీక్షలు నిర్వహించాలని సూచించడం జరిగిందని అదేవిధంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కొరవడిన వసతుల,సేవల గూర్చి వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి లేఖ వ్రాస్తానని తెలిపారు..

**ప్రభుత్వ జనరల్ ఆసుపత్రినీ పరిశీలించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

జిల్లా కేంద్రములో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి(మాత శిశు సంరక్షణ కేంద్రం)ను వార్డుల వారిగా కలియ తిరుగుతూ రోగులను ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలు సావధానంగా విని వైద్యులకు పలు సూచనలు చేశారు.

## నెలాఖరులోపు ఫ్రీడం ఫైటర్స్

# పెన్షన్ కేసులను పరిష్కరించండి

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**

**శత్రు ఆస్తులపై తక్షణమే సర్వే చేయించండి**

**అధికారులకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆదేశం.**

**తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై కేంద్ర మంత్రి ప్రత్యేక దృష్టి.**

**పెండింగ్ ఫైళ్లను వేగంగా క్లియర్ చేసిన అధికారులను అభినందించిన కేంద్ర మంత్రి.**

**వచ్చే నెలలో సెపీ కార్యాలయాలను సందర్శించాలని కేంద్ర మంత్రి నిర్ణయం**

**దేశవ్యాప్తంగా 12800 శత్రు ఆస్తులున్నాయని వెల్లడించిన అధికారులు.**

**600లకుపైగా ఎనిమీ ప్రాపర్టీస్ వేలం దశలో ఉన్నాయని వివరణ**

**ఎనిమీ ప్రాపర్టీస్ వేలం ద్వారా సర్కార్ కు రూ.107 కోట్ల ఆదాయం.**

**న్యూఢిల్లీ:**స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ కేసులను ఈనెలాఖరు ఆగస్టు 31, లోపు పరిష్కరించాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. దీంతోపాటు దేశవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న శత్రు ఆస్తుల ఎనిమీ ప్రాపర్టీస్, సమస్యలను పరిష్కరించేందుకు సర్వేను వేగవంతం చేయాలని కోరారు. ఇప్పటి వరకు ఎనిమీ ప్రాపర్టీస్ విక్రయాల ద్వారా ప్రభుత్వానికి రూ.107 కోట్ల ఆదాయం సమకూరినట్లు తెలిపారు. న్యూఢిల్లీలోని నార్త్ బ్లాక్ లోని తన కార్యాలయంలో కేంద్ర బండి సంజయ్ స్వాతంత్ర్య సమరయోధులు మరియు పునరావాస విభాగం ఎఫ్ఎఫ్ ఆర్, సీనియర్ అధికారులు, ఇండియాలో శత్రు ఆస్తుల సంరక్షక సిఈ పి, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్లు, శత్రు ఆస్తుల ఆర్థీకీకరణ, శరణార్థుల పునరావాసంపై అధికారులు కేంద్ర మంత్రికి సమగ్ర నివేదిక అందజేశారు. స్వాతంత్ర్య సైనిక్ సత్కార యోజన ఎస్ ఎస్ ఎస్ వై, కింద పెండింగ్లో ఉన్న స్వాతంత్ర్య సమరయోధులు, వారిపై ఆధారపడ్డ జీవిత భాగస్వాములు, కుమార్తెల పెన్షన్ కేసుల పరిష్కారంలో సాధించిన పురోగతి వివరాలను సైతం వివరించారు.ఈ సందర్భంగా ఫ్రీడం ఫైటర్స్, ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పరిష్కారంలో అధికారులు తీసుకున్న చర్యలను కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రత్యేకంగా అభినందించారు. పెండింగ్ లో ఉన్న మిగిలిన పెన్షన్ దరఖాస్తులను సైతం వేగవంతం చేసి ఈనెలాఖరు ఆగస్టు 31, లోపు పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వాల నుండి అవసరమైన పత్రాలు అందకపోవడం వల్ల పలు కేసులు పెండింగ్లో ఉన్నాయని అధికారులు పేర్కొనడంతో వెంటనే ఈ విషయంపై రాష్ట్రాలకు లేఖలు పంపాలని స్వాతంత్ర సమరయోధులు, పునరావాస విభాగం జాయింట్ సెక్రటరీని మంత్రి ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వాల నుండి పత్రాలను సేకరించి, పెన్షన్ మంజూరును వేగవంతం చేయడానికి ప్రత్యేక బృందాలను రాష్ట్రాలకు పంపాలని కోరారు.శత్రు ఆస్తుల విషయంలో ఉన్న వివాదాలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత విభాగం అధికారులను కేంద్ర మంత్రి కోరారు. అందులో భాగంగా యుద్ధ ప్రాతిపదికన సర్వే, సరిహద్దు నిర్ధారణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై పూర్తి వివరాలు అందించాలని కేంద్ర మంత్రి ఆదేశించారు. మరోవైపు పెద్ద సంఖ్యలో శత్రు ఆస్తులు ఉన్న రాష్ట్రాలకు అత్యధిక ప్రాధాన్యమిస్తూ వెంటనే ఆయా రాష్ట్రాలకు లేఖలు పంపి, సమావేశాలు నిర్వహించాలని సూచించారు. అలాగే వచ్చే నెలలో సీఈపిఐ, శాఖ కార్యాలయాలను స్వయంగా సందర్శించి పురోగతిని సమీక్షించనున్నట్లు కేంద్ర మంత్రి ప్రకటించారు. ఈ సమావేశానికి జాయింట్ సెక్రటరీ ఎఫ్ఎఫ్ ఆర్, తోపాటు ఇండియాలో శత్రు ఆస్తుల సంరక్షకుడు ఆర్. ప్రసన్న, అలాగే ఎఫ్ ఎఫ్ ఆర్, విభాగం, సిఈ పి ఐ, కార్యాలయం సీనియర్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# మళ్లా పాలిటిక్స్ లోకి వెంకయ్య...?



**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు స్థితప్రజ్ఞుడు. బిజెపిలో ట్రబుల్ షూటర్ గా పేరు తెచ్చుకున్నారు. ఉపరాష్ట్రపతిగా పదవీ విరమణ చేసిన తర్వాత క్రియాశీలక రాజకీయాలు తగ్గించారు వెంకయ్య నాయుడు. అయితే ప్రస్తుతం ఉపరాష్ట్రపతి ఎన్నిక నోటిఫికేషన్ వచ్చిన తరుణంలో.. వెంకయ్య నాయుడు ఢిల్లీలో బిజీగా గడుపుతుండడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఒకవైపు ప్రధాని మోదీ తో ఏకాంత సమావేశాలు.. ఆర్ఎస్ఎస్ ముఖ్యులతో భేటీలు.. ఇప్పుడు హాట్ టాపిక్ గా మారుతున్నాయి. కేంద్రంలో మారుతున్న లెక్కలతోనే వెంకయ్య నాయుడు ఎంట్రీ ఇచ్చారన్న ప్రచారం సాగుతోంది. వెంకయ్య నాయుడు రాజకీయాల్లో తిరిగి యాక్టివ్ అవుతారా? ఉపరాష్ట్రపతి పదవిని మరోసారి అందుకుంటారా? లేకుంటే బిజెపి జాతీయ చీఫ్ గా బాధ్యతలు తీసుకుంటారా? అన్న టాక్ అయితే ప్రారంభం అయింది.వెంకయ్య నాయుడు బిజెపిలో సుదీర్ఘకాలం పనిచేశారు. బిజెపి జాతీయ అధ్యక్షుడిగా కూడా వ్యవహరించారు. ఆర్ఎస్ఎస్ నుంచి ప్రారంభమైన వెంకయ్య నాయుడు ప్రస్థానం ఉపరాష్ట్రపతిగా ముగిసింది. అయితే వెంకయ్య నాయుడును భారత రాష్ట్రపతి చేస్తారని అంతా భావించారు. కానీ బిజెపి పెద్దల ఆలోచన వేరేలా సాగింది. గిరిజన మహిళ ద్రౌపది ముర్మును తెరపైకి తెచ్చి రాష్ట్రపతి పీఠంపై కూర్చోబెట్టారు. తద్వారా గిరిజనులతో పాటు మహిళల మనసును గెలిచారు. ద్రౌపది ముర్ము ఎంపిక తో ఒడిస్సాలో బిజెపికి సానుకూలత కనిపించింది. ఆ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడానికి కారణం అయ్యింది. అయితే వెంకయ్య నాయుడు సేవలను బిజెపి ఎలా వాడుకుంటుందోనన్న చర్చ జరిగింది. కానీ గత కొద్ది రోజులుగా రాజకీయాలకు దూరంగా ఉన్నారు వెంకయ్య నాయుడు. అయితే కేంద్రంలో మారిన పరిస్థితుల నేపథ్యంలో వెంకయ్య నాయుడు అవసరం ఏర్పడినట్లు తెలుస్తోంది.బిజెపి జాతీయ అధ్యక్ష పదవి భర్తీకి ఆ పార్టీ ప్రయత్నిస్తోంది. అయితే అంతకంటే ముందే ఉపరాష్ట్రపతిగా ఉన్న వ్యక్తి రాజీనామా చేశారు. దీంతో ఉపరాష్ట్రపతి ఎంపిక అనివార్యంగా మారింది. అయితే దక్షిణాది రాష్ట్రాలకు చాన్స్ ఇవ్వాలని బిజెపి పెద్దలు భావిస్తున్నారు. కానీ ఈ విషయంలో ఒక నిర్ణయానికి రాలేకపోతున్నారు. ఇటీవల ఆర్ఎస్ఎస్, బిజెపి నాయకత్వం మధ్య అభిప్రాయ భేదాలు వచ్చాయని ప్రచారం జరుగుతోంది. అందుకే ట్రబుల్ షూటర్ గా పేరు పొందిన వెంకయ్య నాయుడును బిజెపి పెద్దలు పిలిచారని.. ఆ సమస్యకు ఒక పరిష్కార మార్గం చూపించాలని కోరారని.. అందుకే వెంకయ్య నాయుడు వరుసగా భేటీలు జరుపుతున్నారని తెలుస్తోంది. అయితే మరోసారి ఉపరాష్ట్రపతి పదవిని వెంకయ్య నాయుడు తీసుకునే అవకాశం లేదు. దక్షిణాది రాష్ట్రాలకు ఇవ్వాలనుకుంటే.. తమిళనాడుతో పాటు కర్ణాటక నేతల పేర్లను పరిగణలోకి తీసుకునే అవకాశం ఉంది. మొన్న మధ్యన బీహార్ ప్రధాని నితీష్ కు ఉపరాష్ట్రపతి పదవి ఆఫర్ చేసినట్లు ప్రచారం జరిగింది. అయితే ఇప్పుడు వెంకయ్య నాయుడును పిలిచి చర్చిస్తుండడంతో అసలు ఎంపిక ఎలా ఉంటుందా అన్న ఉత్కంఠ కొనసాగుతోంది.మరోవైపు బిజెపి జాతీయ అధ్యక్ష పదవిని భర్తీ చేయాలని భావిస్తోంది హై కమాండ్. ప్రస్తుత అధ్యక్షుడు జేపీ నడ్డా పదవీకాలం ముగిసింది. పైగా ఆయన కేంద్ర మంత్రి కూడా. బిజెపిలో జోడు పదవులు ఉండకూడదు అన్నది నిబంధన. అందుకే వెంకయ్య నాయుడుకు బిజెపి జాతీయ పగ్గాలు అప్పగిస్తారని ప్రచారం జరుగుతోంది. ప్రధానితో 40 నిమిషాలు భేటీ అయిన వెంకయ్య నాయుడు.. ఆర్ఎస్ఎస్ ముఖ్యులతో సైతం గంట పాటు కీలక చర్చలు జరిపారు. దీంతో వెంకయ్య నాయుడు సేవలను బిజెపి వినియోగించుకుంటుందన్న ప్రచారం పతాక స్థాయికి చేరుకుంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## న్యాయవాద దంపతుల హత్య కేసు

# సిబిఐకి బదిలీ చేసిన సుప్రీంకోర్టు

**-2021 ఫిబ్రవరి 17న మంథని పెద్దపల్లి రహదారిలో నడి రోడ్డుపై గట్టు వామన్ రావు,పివి నాగమణీల హత్య**

**-ఈ హత్య కేసు దర్యాప్తు పారదర్శకంగా జరగలేదని, సీబీఐకి అప్పగించాలని సుప్రీంకోర్టును గతంలో అభ్యర్థించిన గట్టు కిషన్ రావు**



**మంథని:**రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కల్గించిన హై కోర్టు న్యాయవాదులు గట్టు వామన్ రావు, పివి నాగమణి దంపతుల హత్య కేసు విచారణను సీబీఐకి బదిలీ చేస్తూ దేశ అత్యున్నత న్యాయ స్థానం ఆదేశాలు జారీ చేసింది.. 2021 ఫిబ్రవరి 17న మంథని పెద్దపల్లి రహదారిలోని రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో వామన్ రావు, నాగమణీలు హత్యకు గురైన సంగతి తెలిసిందే. మంథని కోర్టులో కేసు విచారణ కోసం వెల్లివస్తుండగా వీరిద్దరూ హత్యకు గురి కాగా ఈ కేసులో పలువురిని అప్పుడు పోలీసులు అరెస్ట్ చేశారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అడ్వకేట్ల మర్డర్ కేసు విషయంలో సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశాయి. దీంతో అప్పటి ప్రభుత్వం ఐజీ నాగిరెడ్డి పర్యవేక్షణలో దర్యాప్తు చేపట్టాలని ఆదేశించింది. రామగుండం కమిషనరేట్ పరిధిలో జరిగిన ఈ హత్య కేసులో కుట్ర కోణం దాగి ఉందని వామన్ రావు తండ్రి కిషన్ రావు పలు మార్లు ఆరోపించారు. అంతేకాకుండా వామన్ రావు, పివి నాగమణిల హత్య కేసు దర్యాప్తు పారదర్శకంగా జరగలేదని, సీబీఐకి కేసు విచారణ బాధ్యతలు అప్పగించాలని కోరుతూ సుప్రీంకోర్టును కూడా అభ్యర్థించారు. ఈ మేరకు విచారణ చేపట్టిన కోర్టు తెలంగాణ ప్రభుత్వం నుండి కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. వామన్ రావు, నాగమణిల హత్య కేసును సీబీఐకి అప్పగించడానికి తమకేమీ అభ్యంతరం లేదని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టుకు విన్నవించింది. మంగళవారం విచారించిన సుప్రీం కోర్టు ఈ కేసును సీబీఐకి బదిలీ చేయాలని ఆదేశించింది.

**మళ్లీ మొదటి నుండి...**

వామన్ రావు, పీవీ నాగమణీల హత్య కేసుపై సీబీఐ అధికారుల బృందం విచారణ చేపట్టే అవకాశాలు ఉన్నాయి. 2021 ఫిబ్రవరి 17న జరిగిన పరిణామాలు, కేసులో అరెస్ట్ అయిన వారి ద్వారా దర్యాప్తు అధికారులు సేకరించిన వాంగ్మూలాలను క్షుణ్ణంగా స్టడీ చేయనుందని సమాచారం. మొదట రామగుండం కమిషనరేట్ పోలీసులు చేపట్టిన దర్యాప్తుపై సమగ్రంగా అధ్యయనం చేసిన తరువాత సీబీఐ అధికారులు ఓ నిర్ణయానికి రానున్నట్టుగా సమాచారం. వామన్ రావు, నాగమణిల హత్యకు గల కారణాలు నిందితులు చెప్తున్న విషయాలను పరిశీలించడంతో పాటు కుట్ర కోణం ఏమైనా దాగి ఉందా అన్న కోణంలోనూ సీబీఐ ఆరా తీయనుంది. ఈ కేసుతో సంబంధం ఉందన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి కూడా నోటీసులు ఇచ్చి విచారణ చేయనున్నట్టుగా సమాచారం.

## తప్పుడు ఫిర్యాదులతో అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారు

-ఇష్టపూర్వకంగానే కూతురుకు భూమి అమ్మి, ప్రభుత్వ నిబంధనల ప్రకారమే రిజిస్ట్రేషన్ చేశారు

**మంథని:**మంథని మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన శనిగల శ్రీనివాస్ తప్పుడు ఫిర్యాదు చేస్తూ రెవెన్యూ అధికారులను పోలీసులను తప్పుదోవ పట్టిస్తున్నాడని ఆయన తల్లి శనిగల సుశీల సోదరి రామిడి పద్మ పేర్కొన్నారు. మంగళవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శనిగల సుశీల మాట్లాడుతూ తన భర్త శనిగల గంగయ్య ఇష్టపూర్వకంగానే కూతురుకు రూ. 42 లక్షలకు భూమి అమ్మడం జరిగిందని దానిని ప్రభుత్వ నిబంధనల ప్రకారమే రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని దానిలో తాసిల్దార్ బండి ప్రకాష్ పాత్ర ఏమి లేదని ఆమె తెలిపారు. ఇప్పటికే నా భర్త పైన ఉన్న రెండు ఎకరాల భూమిని నా కొడుకు కోడలు పేరు పైకి మార్చుకున్నాడని వెంకటాపూర్ లో కట్టుకున్న ఇల్లును సైతం తన పేరు పైకి మార్చుకొని అమ్ముకున్నాడని ఆరోపించారు. తల్లిదండ్రులమైన మాకు మా కొడుకు శ్రీనివాస్ అన్నం పెట్టకపోవడం బాగోగులు చూసుకోక పోవడంతో గోదావరిఖని లోని మా కూతురు రామిడి పద్మ వద్ద ఆశ్రయం పొందుతుండగా అక్కడికి వచ్చి నా యొక్క బంగారం తాళిబొట్టు తీసుకెళ్లాడని, ఈ విషయం పోలీసులకు ఫిర్యాదు చేస్తే కేసు నమోదు అయిందన్నారు. గత నాలుగు నెలలక్రితం నా భర్తను ఇక్కడ నుండి తీసుకొని వెళ్లి ఆయనకు మాయమాటలు చెప్పి తప్పుడు ఫిర్యాదు చేపిస్తున్నాడని వాపోయారు, మా కుమారుడు శ్రీనివాస్ వెంకటాపూర్ గ్రామానికి చెందిన పల్లాకుల నరసింహారెడ్డి, తోకల రమేష్, గుజ్జుల సత్యనారాయణ రెడ్డి ల సహకారంతో తప్పుడు ఫిర్యాదు చేస్తున్నాడని ఆరోపించారు.

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137